


# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం,
విజయనగరం

బుధవారం 16-7-2025 పేజీలు: 22


## 17, 18 తేదీల్లో రాజ్‌నాథ్‌సింగ్
# విశాఖ పర్యటన



**విశాఖపట్నం, జూలై 15, మేజర్ న్యూస్:** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈ నెల 17, 18 తేదీలలో విశాఖపట్నంలో పర్యటించనున్నారు. 17వ తేదీ సాయంత్రం వాయుమార్గం ద్వారా విశాఖపట్నం చేరుకొని రాత్రి బస చేస్తారు. 18వ తేదీ ఉదయం 10 గంటలకు నావల్ డాక్ యార్డ్ లో రక్షణ శాఖకు సంబంధించిన నిస్టార్ షిప్ ను ప్రారంభిస్తారు. అనంతరం డిల్లీ వెళతారు. రక్షణ శాఖ మంత్రి పర్యటనను పురస్కరించుకొని మంగళవారం ఎస్ పి జి,నేవల్ అధికారులు, స్థానిక పోలీసు, ఫైర్, రెవెన్యూ ,జీవీఎంసీ, ఫుడ్ సేఫ్టీ ,మెడికల్ అధికారులు ఎఎస్ఎల్ (అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్) ఏర్పాట్లను పరిశీలించారు.

## 16 నుంచి విశాఖలో వెంకయ్యనాయుడు పర్యటన



**విశాఖపట్నం, జూలై 15, మేజర్ న్యూస్:** మాజీ ఉప రాష్ట్రపతి యం.వెంకయ్య నాయుడు ఈ నెల 16 నుంచి 20 వ తేదీ వరకు విశాఖ నగరంలో పర్యటిస్తారు. ఆయన ఈ నెల 16వ తేదీ ఉదయం 8-40 గంటలకు వాయుమార్గం ద్వారా విశాఖపట్నం చేరుకుని కిర్లంపూడి లే అవుట్‌లో నివాసానికి చేరుకుంటారు. ఉదయం 11.20 గంటలకు అక్కడ నుండి వాల్తేరు క్లబ్ చేరుకొని దివంగత వేగేశ్న ఆనంద రాజుకు నివాళులు అర్పిస్తారు. అనంతరం కిర్లంపూడి లే అవుట్ లోని ఇంద్రప్రస్థ అపార్ట్మెంట్ లోని నివాశంలో ఈ నెల 20 వ తేది వరకు బస చేస్తారు. 20వ తేదీ ఉదయం విశాఖపట్నం నుండి హైదరాబాద్ కు వెళతారు.

## వైద్యారోగ్య రంగ బలోపేతానికి
# వినూత్న చర్యలు



- **ఉత్తరాంధ్ర ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చేలా నిమ్స్ స్థాయికి విమ్స్**
- **మానసిక వైద్యశాలలో రూ.29.70 కోట్లతో ఆధునిక భవనాలు, పెదవాల్తేర్‌లో రూ.1.38 కోట్లతో యూపీహెచ్‌సీలను ప్రారంభించిన మంత్రి సత్యకుమార్**

**విశాఖపట్నం, జూలై 15, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వైద్యారోగ్య రంగ బలోపేతానికి వినూత్న రీతిలో చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. నిమ్స్ స్థాయికి.. విమ్స్ ను తీసుకెళ్తామని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి తదుపరి చర్యలు చేపడతామని చెప్పారు. దీర్ఘకాలిక లక్ష్యాలు, అవసరాల దృష్ట్యా వచ్చే ఏడాది నుంచి సైకియాట్రీ విభాగంలో ఎమ్మెస్సీ లేదా డిప్లొమో, (తరువాయి 2వ పేజీలో)

## విశాఖ బీచ్ తీర ప్రాంతాన్ని
# మరింత మెరుగుపర్చండి
### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

విశాఖ నగరం సుందర బీచ్ తీర ప్రాంతానికి ప్రతీక అని, బ్లూ ఫ్లాగ్ హొదా కలిగిన విశాఖ నగర బీచ్ తీర ప్రాంతాన్ని మరింత మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని, వర్షాలు సంభవించినప్పుడు కాలువల ద్వారా బీచ్‌లో వ్యర్థాలు చేరకుండా నియంత్రణకై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జీవీఎంసీ ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. మంగళవారం ఆయన ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ. ఎన్ .వి. నరేష్ కుమార్,జోనల్ కమిషనర్ కె. శివ ప్రసాద్, పర్యవేక్షక ఇంజనీరు పి.వి.వి. సత్యనారాయణ రాజు తో కలిసి ఆర్ కె బీచ్ నుండి సబ్ మెరైన్ వరకు బీచ్ తీర ప్రాంతమంతా పరిశీలిస్తూ పర్యటించారు. ఈ పరిశీలనలో కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరం సుందర బీచ్ తీర ప్రాంతానికి ప్రతీక అని, బ్లూ ఫ్లాగ్ హోదా (తరువాయి 2వ పేజీలో)

# క్రూయిజ్ టూరిజంపై ప్రత్యేక దృష్టి
### ముగిసిన బిమ్‌స్టెక్ పోర్ట్స్ సదస్సు



**విశాఖపట్నం, జూలై 15, మేజర్ న్యూస్:** విశాఖపట్నంలోని హోటల్ నోవోటెల్ లో నిర్వహించిన బిమ్‌స్టెక్ పోర్ట్స్ కాన్‌క్లేవ్ రెండవ రోజు, బంగాళాఖాతం తీర ప్రాంతంలోని ప్రాంతీయ నౌకాశ్రయ సహకారం, పోర్ట్ సామర్థ్యం, క్రూయిజ్ పర్యటనల అభివృద్ధి మరియు మానవ వనరుల ప్రగతిపై ప్రధానంగా చర్చ సాగింది. వివిధ రంగాల నుంచి వచ్చిన నిపుణులు మోడరేటర్లుగా వ్యవహరించి కీలక అంశాలపై తమ అవగాహనను పంచుకోగా, ఆయా రంగాల నుండి వచ్చిన ప్రముఖ వక్తలు కూడా తమ అమూల్యమైన అభిప్రాయాలను వెల్లడించారు . రెండో రోజు ప్రారంభమైన తొలి ప్యానెల్ చర్చలో ప్రాంతీయ అంతర్ వాణిజ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారించారు. ప్రస్తుతం ఇది కేవలం 7% వద్దే ఉంది. కస్టమ్స్ విధానాలను సరళీకృతం చేయడం, నియంత్రణ సంబంధిత అవరోధాలను తొలగించడం, మరియు లాజిస్టిక్ మౌలిక సదుపాయాల్లో ఉన్న లోటులను అధిగమించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. తదుపరి సెషన్‌లో బిమ్‌స్టెక్ ప్రాంతంలో క్రూయిజ్ (తరువాయి 2వ పేజీలో)

## జీవీఎంసీ 'సారథి'
# పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం



- **స్మార్ట్ ట్రాఫిక్ నిర్వహణ కోసం ఏఐ-ఆధారిత ప్రాజెక్ట్ సారథి**
- **వివరాలను వెల్లడించిన కమిషనర్ కేతన్‌గార్గ్**

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పైలెట్ ప్రాజెక్టుగా "ప్రాజెక్ట్ సారథి" (Systematic Augmented Radial Traffic & Hoop Induction) అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సమగ్ర ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ (ఐటీఎంఎస్)ను నగరంలో ప్రవేశ పెట్టడం జరిగినదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ పైలట్ ప్రాజెక్ట్ "సారథి" ట్రాఫిక్ పోలీస్ విభాగం సమన్వయంతో విశాఖ నగరంలో అమలు చేయడం జరుగుచున్నదని ఆయన తెలిపారు. నగరంలోని 5 ప్రాంతాలలో 5 కంపెనీలతో కూడిన ఈ పైలట్ ప్రాజెక్టు (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

# వినూత్న చర్యలు

క్లినికల్ సైకాలజీలో 30 సీట్లతో కూడిన ఎం.ఫిల్ కోర్సులు ప్రవేశపెడతామని హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఆరోగ్య అవసరాలు తీరుస్తున్న విశాఖపట్టణంలోని మెంటల్ ఆసుపత్రి పేరు మార్పుపై ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. మెంటల్ కేర్ ఆసుపత్రి ప్రాంగణంలో రూ.29.70 కోట్లతో నిర్మించిన భవనాలను, పోలమాంబ గుడి సమీపంలో భానోజీనగర్ లో రూ.1.38 కోట్లతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్(యూపీహెచ్సీ)లను మంగళవారం ఆయన లాంఛనంగా ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు.

కార్యక్రమంలో భాగంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ పలు అంశాలపై మాట్లాడారు. “అభివృద్ధి చేయాలంటే నిధులు కాదు.. ఆశ, ఆశయం ఉండాలి. గత ఏడు సంవత్సారాల నుంచి విశాఖలోని ఈ భవనాలపై తాత్సారం జరిగింది. డబ్బులుండి కూడా పనులు పూర్తి చేయలేకపోయారు. ఇప్పుడు సంకల్పంతో అందుబాటులోకి తీసుకొస్తున్నాం. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా నిధులు సమకూర్చి ఆధునిక వసతులతో కూడిన భవనాలను నిర్మించగలిగాం. ఈ రోజు ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం.. సంతృప్తిగా ఉంది. ఇది చాలా ప్రతిష్టాత్మకమైన ఆసుపత్రి. మన రాష్ట్రం వాళ్లే కాకుండా ఒడిశా, ఛత్తీస్ ఘడ్ నుంచి కూడా వస్తున్నారు. ఈ రోజు దేశంలో 15 కోట్ల మంది మానసిక పరమైన వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. వారిలో 80 శాతం మందికి రోగమేంటో తెలియదు. రాష్ట్రంలో చాలా పరిమితి సంఖ్యలో మానసిక వైద్యులు అందుబాటులో ఉన్నారు. ఈ పరిస్థితి మారాల్సి ఉంది. దేశంలో 25,000 మంది సైకియాట్రిస్టులు మాత్రమే ఉన్నారు. 50వేల మందికి పెరగాల్సిన అవసరం ఉంది. లక్ష మందికి ముగ్గురు సైకియాట్రిస్టులు ఉండాల్సి ఉండగా.. 0.7 మంది మాత్రమే అందుబాటులో ఉన్నారు. దీన్ని అధిగమించేందుకు యువత మానసిక కోర్సులను ఎంపిక చేసుకోవాలి. మరింత మంది ఈ రంగంలోకి రావాల్సి ఉంది. మానసిక పరమైన వ్యాధిగ్రస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ కించపరకూడదు. శ్రీశ్రీ సమాజంలోని సమస్యలను, బాధలను తనవిగా భావించి రచనలు చేసేవారు. అలాగే మానసిక వైద్య నిపుణులు కూడా సేవలందిస్తున్నారు. వారంతా శ్రీశ్రీ వంటి వారు అని మంత్రి అభివర్ణించారు.” “మానసిక రుగ్మతలను పారద్రోలేందుకు గాను భవిత కేంద్రాల ద్వారా కౌన్సెలింగ్ ఇస్తున్నాం. పిల్లలపై అనవసర ఒత్తిడి తీసుకురాకూడదు. ఈ మధ్య కోస్టల్ తీరంలో జరిగిన కొన్ని సర్వేలను పరిశీలించినట్లయితే... 14.5 శాతం బాలింతలు మానసిక సమస్యలతో బాధపడుతున్నారు. ఆ సంఖ్య గ్రామీణ ప్రాంతాల్లో 19 శాతం, గిరిజన ప్రాంతాల్లో 21 శాతం ఉంది. 2020-21 గణంకాల ప్రకారం అనేక కారణాలతో 8,062 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. గత ఏడాది ఈ పరిస్థితి 48 శాతం పెరిగింది. వారిలో 34 శాతం మంది దీర్ఘకాలిక వ్యాధుల వల్ల చనిపోతే. 7 శాతం కేవలం మానసికమైన సమస్యల వల్లే ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అందులో ప్రధాన భాగం యువతే ఉండటం విచారకరం. రోగమంటే శారీరకమైనది మాత్రమే కాదు. మానసికమైనది కూడా. అలాంటి మానసిక రుగ్మతలను పారద్రోలేందుకు, సేవ చేసేందుకు వైద్యులు ముందుకు రావటం అభినందనీయం. ఆధునిక వైద్య సదుపాయాలు, నిపుణుల సాయంతో కూడిన కౌన్సెలింగ్ ప్రక్రియల ద్వారా ఈ పరిస్థితిని మార్చాల్సి ఉంది” అని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. మెంటల్ ఆసుపత్రి పేరు మార్చాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రతిపాదించగా పేరు మారిస్తే ఇబ్బందులు రావొచ్చని, ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఏఅనంతరం స్థానిక ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ మానసిక వైద్యంలో మరింత నాణ్యత పెరగాల్సి ఉందని, వాస్తవిక పరిస్థితులకు అనుగుణంగా సేవలు మెరుగుపడాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఫలితాలపై పునరాలోచించుకొని ముందుకెళ్లాలని హితవు పలికారు. సైకాలజీ, సైకయాట్రిస్టుల సంఖ్య పెరగాల్సి ఉందని, వారికి సరైన ప్రోత్సాహం అవసరమని పేర్కొన్నారు. డి. అడిక్షన్ సెంటర్ల సేవలను మరింత విస్తృతం చేయాల్సి ఉందని, ఇంకా ఏం చేయాలో ఆలోచించి సేవలను విస్తరించాల్సి ఉందని అన్నారు. ఏఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ మెంటల్ కేర్ ఆసుపత్రి పేరును మారిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. న్యూరో సైన్స్ అండ్ రీసెర్చ్ సెంటర్ అనే నామకరణంపై ఆలోచించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రసంగంలో భాగంగా సత్యకుమార్ చాలా శక్తిమంతుడని, ఎలాంటి పనైనా సులభంగా చేయగలరని, నిధులు తేగలరని మంత్రిని ఉద్దేశించి పేర్కొన్నారు. ఏదేశ సంపన్నత నాణ్యమైన మానవ వనరుల రూపంలోనే ఉంటుందని, ఆ ప్రక్రియలో మానసిక వైద్యులు కీలకపాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్సీ, విప్ వేపాడ చిరంజీవిరావు అన్నారు. వైద్య వృత్తి దైవ సమానమని, అందులోనూ మానసిక రుగ్మత కలిగిన రోగులకు సేవ చేయటం మరింత ఉన్నతమైనదని కొనియాడారు. ఈ రంగంలోని గురువులు విద్యార్థుల పట్ల కాస్త కఠినంగా ఉండాలని, అప్పుడే నాణ్యమైన భావితర వైద్యులు అందుబాటులోకి వస్తారని పేర్కొన్నారు.

ఏజిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఎవరికైనా, ఏమైనా మానసిక సమస్యలుంటే ఆత్మన్యూనతా భావానికి గురికాకుండా త్వరితగతిన స్పందించి చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఇలాంటి వారి కోసమే భవిత కేంద్రాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. పాఠశాల, జూనియర్ కళాశాల స్థాయిలోని విద్యార్థులు చిన్నపాటి మానసిక సమస్యలతో సతమతమవుతున్నారు.. వారంతా మానసిక వైద్యుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఉద్యోగులు కూడా మానసికమైన సమస్యలతో బాధతపడుతున్నారని, సమన్వయం చేసుకోవటంలో విఫలమవుతున్నారని గుర్తు చేశారు. జిల్లాలో వైద్య సేవలను విస్తృతం చేసేందుకు గాను ఆధునిక వసతులను సమకూరుస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయనతో పాటు స్థానిక ఎంపీ శ్రీభరత్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఉత్తర ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, డిప్యూటీ మేయర్ దల్లి గోవింద, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, మెడికల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ డా. వెంకటేశ్వరరావు, మెంటల్ కేర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె.వి. రామిరెడ్డి, ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ కె.వి.ఎస్.ఎమ్. సంధ్యాదేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ వాణి, డీఎం%డ%హెచ్వో పి. జగదీశ్వరరావు, స్థానిక కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యమయ్యారు.

## మరింత మెరుగుపర్చండి

కలిగిన విశాఖ నగర బీచ్ తీర ప్రాంతాన్ని, రోడ్లను పరిశుభ్రతతో మరింత అందంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆర్కే బీచ్, పాండురంగాపురం, వై ఎం సి ఏ బీచ్ సమీపంలో వర్షాలు సంభవించినప్పుడు రోడ్డుపైన ఉన్న రంధ్రాల ద్వారా, కాలువల ద్వారా బీచ్ లోనికి వ్యర్థాలు , మురుగునీరు చేరుతున్న తీరును గమనించి, బీచ్ కలుషితం కాకుండా వాటిని నియంత్రించేందుకు బీచ్ ఒడ్డు నందు ఒక ఛానల్ ను నిర్మించేందుకు ప్రణాళికతో కూడిన ప్రతిపాదనలను సమర్పించాలని, పాండురంగపురం బీచ్ సమీపంలో ఉన్న మురుగనీటి పంప్ హౌస్ కొన్ని రోజుల నుండి పనిచేయకపోవడాన్ని పరిశీలించి, పంప్ హౌస్ ద్వారా మురుగునీరు సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు చేరేలా మరమ్మత్తులకు అవసరమగు చర్యలకు సంబంధించి ప్రతిపాదనలను సమర్పించాలని, కాలువల ద్వారా వ్యర్థాలు బీచ్ లో చేరకుండా ప్రస్తుతం ఉన్న మెస్సులను మార్చివేసి పటిష్టమైన మెస్సులను అవసరమగు చోట వెంటనే ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ పి వి వి సత్యనారాయణ రాజుకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం బీచ్ రోడ్డుపై వర్షపు నీరు వెళ్లే రంధ్రాల వద్ద పారిశుధ్య కార్మికులు రోడ్లు శుభ్రపరచిన ఇసుకను, వ్యర్థాలను చేర్చుతున్నారని, అలా చేయడం వలన బీచ్ లో వ్యర్థాలు పేరుకు పోతాయని పారిశుధ్య కార్మికులకు అవగాహనపరిచి పనితీరును మెరుగుపరచాలని, బీచ్ లో ఎక్కువగా వున్న వ్యర్థాలను గమనించి ఇక పై బీచ్ లో వ్యర్థాలు లేకుండా నిత్య పరిశుభ్రతతో అందంగా తీర్చిదిద్దాలని శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావుకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం బీచ్ ఫుట్ పాత్ ను శుభ్రం చేస్తున్న మినీ స్వీపింగ్ మిషన్ పనితీరును గమనించి , ఎంత సమయం నుండి స్వీపింగ్ జరుగుతుందని డ్రైవర్ ను ఆరా తీస్తూ శుభ్రపరచిన వ్యర్థాలను, ఇసుకను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. మినీ స్వీపింగ్ మిషన్ శుభ్రత బాగులేదని, శుభ్రపరచిన అనంతరం కూడా వ్యర్థాలు, ఇసుక అక్కడే ఉంటున్నాయని, అన్ని స్వీపింగ్ మిషన్ల పనితీరును పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ శివ ప్రసాద్ కు ,ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ కు కమిషనర్ ఆదేశించారు. స్వీపింగ్ మిషన్ల పనితీరును నిత్యం గమనిస్తూ ఉండాలని, ఎమినిటీస్ కార్యదర్శులు బాధ్యతతో విధులు నిర్వహించాలని కమిషనర్ వారికి ఆదేశించారు. పాండురంగపురం బీచ్ సమీపంలో ఉన్న అరకు కాఫీ నిర్వాహకులతో మాట్లాడుతూ డస్ట్ బిన్ లో ఉన్నప్పటికీ కూడా వ్యర్థాలు ఎందుకు ఎక్కువగా ఉన్నాయని ఆరా తీసి , బీచ్ వద్ద ఉన్న షాపుల నిర్వాహకులు అందరూ కలిసి ప్రత్యేకంగా వ్యర్థాలను వెలికి తీసేందుకు ఒక వర్కర్ ను వారే ఏర్పాటు చేసుకునేలా వారికి అవగాహన పరచాలని అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ బి.ప్రసాద్ రావుకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ మధుసూదన రావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ అన్నమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## క్రూయిజ్ టూరిజంపై ప్రత్యేక దృష్టి

టూరిజం విస్తృతమైన అవకాశాలపై చర్చించారు. సముద్రతీరాల జీవవైవిధ్యం, సంపన్న సాంస్కృతిక వారసత్వం మరియు పర్యాటక ఆధ్యాత్మిక మార్గాలు వంటి అంశాల ఆధారంగా, క్రూయిజ్ మార్గాలు, ఈకోటూరిజం, హెరిటేజ్ ట్రైల్స్ అభివృద్ధిపై పలు దిశానిర్దేశకమైన ప్రతిపాదనలు వ్యక్తమయ్యాయి. బిమ్‌స్టెక్ నౌకాశ్రయాల మధ్య భవిష్యత్తులో పరస్పర సహకారం పై చర్చ సాగింది. గతంలో చర్చల మూలాంశాల ఆధారంగా సుదీర్ఘకాలికంగా ఆచరణలో పెట్టగల అభివృద్ధి లక్ష్యాలను, ఆవశ్యకమైన సరైన మార్గాలను అన్వేషించాలని నిర్ణయించారు. టెక్నికల్ సెషన్‌లో నౌకాశ్రయ రంగ కార్మికులకు నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి సారించారు. షిప్‌యార్డులు మరియు పోర్టు అభివృద్ధిలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాల పాత్రపై చర్చలు జరిగాయి. భవిష్యత్తులో పోర్ట్ రంగాన్ని ముందుకు నడిపించే యువశక్తిని తయారు చేయాలన్న ఉద్దేశంతో ఈ సెషన్ కొనసాగింది.

పోర్ట్ నౌక మరియు జలరావణ శాఖా మంత్రి శ్రీసర్బానంద సోనోవాల్ హిందుస్తాన్ షిప్‌యార్డును సందర్శించారు. తదనంతరం డ్రెడ్జింగ్ కార్పొరేషన్ సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పోర్టు చైర్‌పర్సన్ డా. ఎం. అంగముత్తు, కూడా పాల్గొన్నారు. మినిస్ట్రీస్ ఆఫ్ మారిటైమ్ సెక్యూరిటీ మరియు విదేశీ వ్యవహారాల అధికారుల సమక్షంలో ముగింపు ప్రసంగాలు సాగాయి. అనంతరం డిప్యూటీ ఛైర్మన్, దుర్గేశ్ కుమార్ దుబే ముగింపు ప్రసంగంతో రెండు రోజుల బీమ్స్ టెక్ సదస్సు విజయవంతంగా ముగిసింది.

## జీవీఎంసీ ‘సారథి’ పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం

“సారథి” ని ఎఎన్‌పీఆర్ & ఆర్‌ఎల్‌వీడీ వాహన నంబర్ ప్లేట్ గుర్తింపు రెడ్ లైట్ ఉల్లంఘన గుర్తింపు అలాగే ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్స్ (ఎఫ్‌ఆర్‌ఎస్) తో అమలు చేస్తున్నారన్నారు. ఈ పైలట్ ఒక నెలపాటు కొనసాగుతుందని,అత్యుత్తమ ఫలితాలను ఇచ్చే మోడల్‌ను ఎంపిక చేసి త్వరలో నగరమంతా విస్తరించి అమలు చేయడం జరుగునన్నారు. విశాఖ నగరంలో కృత్రిమ మేధ (ఎఐ) ఆధారిత సమగ్ర ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ పైలెట్ ప్రాజెక్టును 5 కంపెనీలకు అప్పగించారు. ఈ వ్యవస్థ సత్ఫలితాలు ఇస్తే నగరమంతా ఈ ప్రాజెక్టును అమలు చేసేందుకు అధికారులు ఆలోచన చేస్తున్నారు.

పైలట్ ప్రాజెక్టు చేపట్టే కంపెనీల వివరాలు, ప్రాంతాలు:

1 బిహస్పతి టెక్నాలజీస్, హైదరాబాద్ అక్కయ్యపాలెం జంక్షన్, సంపత్ వినాయక టెంపుల్, 2 మెటా ఫ్యూషన్ టెక్నాలజీస్, నోయిడా ఉర్వశి జంక్షన్, ద్వారకా బస్ కాంప్లెక్స్, 3 డాటా కార్ప్, బెంగళూరు ఆర్ అండ్ బి జంక్షన్, పాస్‌పోర్ట్ ఆఫీసు, 4 ఎన్.ఇ.సి., నోయిడా గోపాలపట్నం పెట్రోల్ బంక్ జంక్షన్, సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్స్ 5 సి.ఎం.ఎస్. కంప్యూటర్స్ లిమిటెడ్, ముంబై. ఎండాడ జంక్షన్ విమ్స్ హాస్పిటల్, ఓల్డ్ డైరీ ఫార్మ్.

ఈ ప్రాజెక్టు అమలు చేయడం ద్వారా విశాఖ నగరంలో నగర రహదారులపై వాహనాల రాకపోకలు సజావుగా సాగడం,రోడ్డుప్రమాదాల నివారణ,ట్రాఫిక్ ఉల్లంఘనల తగ్గింపు,స్మార్ట్ సిటి లక్ష్యాలకు అనుగుణంగా సాంకేతికత వినియోగం సాధించడం లక్ష్యం అని కమిషనర్ పేర్కొన్నారు.

# నేడు ఈమా లైమ్ లైట్ అవార్డుల వేడుక



**విశాఖపట్నం జూలై 15, మేజర్ న్యూస్:** విశాఖ నగర నడిబొడ్డున ఈమా లైమ్ లైట్ అవార్డుల వేడుక కన్నుల పండుగ గా నిర్వహిస్తున్నట్లు వైజాగ్ ఈవెంట్ మేనేజర్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు సందీప్ కుమార్, షరీఫ్ ఖాన్ లు సంయుక్తంగా తెలిపారు. మంగళవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ బీచ్ రోడ్ లో గల గాదిరాజు ప్యాలెస్ లో బుధవారం రాత్రి ఈమా అవార్డుల వేడుక అంగరంగ వైభవంగా చేపడుతున్నట్లు చెప్పారు. ఈ వేడుకలో భాగంగా ఈవెంట్ రంగంలో ప్రతిభ వంతులైన యాంకర్లు, సింగర్లు, డాన్సర్లు, సౌండ్, లైటింగ్, ఎల్ఈడి టెక్నీషియన్లు, ఈవెంట్ ఇండస్ట్రీలో భారీ ప్రొడక్షన్ లు గల దిగ్గజాలకు అవార్డులు ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ముంబై , కలకత్తా , బెంగళూరు, ఢిల్లీ తదితర నగరాల నుంచి సెలబ్రిటీ కళాకారులు ఈ ఈవెంట్ లో ప్రదర్శన ఇచ్చేందుకు విశాఖకు వస్తున్నారని చెప్పారు. అనంతరం ఈ అవార్డుల వేడుకకు ప్రధాన స్పాన్సర్ గా వ్యవహరిస్తున్న కామాక్షి క్రాఫ్ట్స్ అధినేతలు వెంకటేష్ ,సిరి దంపతులు మాట్లాడుతూ విశాఖలో ఎంతో ప్రతిష్టాత్మకంగా, భారీ హంగులతో జరుగుతున్న ఈ ఈవెంట్ రాష్ట్రంలోనే ఒక ఐకాన్ గా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ ఈవెంట్ కు స్పాన్సర్ గా వ్యవహరించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సినీ నటుడు సమీర్, గాదిరాజు పాలెస్ జిఎం మధు, ఈమా కార్యవర్గ సభ్యులు కామేష్ పాలూరి, సురేష్ కుమార్, జి ఎన్ రాజు, సంతోష్ కుమార్, , ఆనంద్ మోహన్, ఆశ పట్నాయక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.




## వాడివేడిగా మండల సర్వ సభ సమావేశం



**వి మాడుగుల, జూలై 15, మేజర్‌న్యూస్:** మాడుగుల మండల సర్వ సభ సమావేశం సమస్యలు పై సభ్యులు అధికారుల అడగగా సభ వాడి వేడిగా సాగింది స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఎంపీపీ తాళ్లపరెడ్డి వెంకట రాజారాం అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పలు సమస్యలు అధికారుల దృష్టికి తెలియజేశారు మాడుగుల గవర్నమెంట్ హాస్పిటల్ లో వైద్యుల కొరత ఉందని సూపర్డెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ని ఎంపిటిసి పెదబాబు కోరగా స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ కలుగజేసుకొని ఆస్పత్రి ప్రారంభమయ్యే లోపు వైద్యుల నియామకాలు పై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హామీ ఇచ్చారు వైస్ ఎంపీపీ విజయలక్ష్మి ఎనర్జీ ఎస్ ఏపీవో మురళీకృష్ణ కొన్ని గ్రూపులకు పని చెప్పి మిగతా గ్రూపులకు పని చెప్పలేదని ప్రశ్నించగా దీన్ని వెంటనే ఎమ్మెల్యే గారు కలుగ చేసుకుని అన్ని గ్రూపులకు ఈ పని కల్పించాలని అన్నారు మంచినీటి సమస్యలు అధికంగా ఉన్నాయని ఎంపీటీసీ కృష్ణం దొర అధికారులు దృష్టికి తీసుకురాగా వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. దేవుడు మధ్య మహిళా మార్ట్ పై వాదోపు వాదాలు జరిగాయి వెంటనే ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఏ పిఎం ను 15 రోజుల్లో ఏం జరిగిందో ఎక్కడ అవక తవకలు జరిగాయో నాకు పూర్తిగా నివేదిక ఇవ్వాలని ఆయన అన్నారు అదేవిధంగా అధికారులను పలువురు ఎంపీటీసీలు సర్పంచులు పలు సమస్యలపై అధికారులు దృష్టికి తీసుకువచ్చారు ఎమ్మెల్యే ప్రతి ఒక్క అధికారికి మండలంలో ఏ సమస్య వచ్చిన అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కిమిడి రమణమ్మ ఎంపీపీ ఎంపీడీవో కే అప్పారావు ఎస్సై జి నారాయణరావు డిప్యూటీ తహసిల్దార్ రాజా మండలంలో గల అన్ని డిపార్ట్మెంట్ అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు కోపరేటివ్ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు

### మొదటి సంవత్సరం విద్యార్థులకు

## “భారత రాజ్యాంగం యొక్క ముఖ్య లక్షణాలు” పై అవగాహన సదస్సు

**సబ్బవరం, జూలై 15, మేజర్‌న్యూస్:** సబ్బవరం లో గల దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం (డి ఎస్ ఎన్ ఎల్ యు) మంగళవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు “భారత రాజ్యాంగం యొక్క ముఖ్య లక్షణాలు” అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసాన్ని నిర్వహించారు. డి ఎస్ ఎన్ ఎల్ యు వ్యవస్థాపక వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. సత్యనారాయణ ఈ ప్రత్యేక ఉపన్యాసం అందించారు. ప్రొఫెసర్ సత్యనారాయణ భారత రాజ్యాంగం యొక్క ప్రాథమిక సూత్రాలు మరియు ప్రత్యేక లక్షణాల యొక్క సమగ్ర అవలోకనాన్ని అందించారు. భారత రాజ్యాంగం చాలా సమగ్రమైందని భారత దేశంలో ఉన్న అనేక జాతులకు అనేక కులాలకు అనేక వర్గాలకు సంబంధించిన హక్కులను, స్వచ్ఛను పరిరక్షించేందుకు ఇది రూపొందించబడిందని అందుకే ఏ దేశం అయినా ఏ దేశం రాజ్యాంగంతో పోల్చి చూసినా మన దేశ రాజ్యాంగం చాలా విభిన్నమైందని అందువల్లే దీన్ని ప్రపంచంలో నే చాలా ప్రత్యేకమైన రాజ్యాంగా పిలుస్తారని అందుకోసం బాబాసాహెబ్ అంబేద్కర్ అదే విధంగా బి. ఎన్ రావు అలాగే రాజ్యాంగ సమితి లో పనిచేసిన అనేకమంది న్యాయ కోవిదులు ఒక సమగ్ర మైన రాజ్యాంగం రూపొందించి భారతదేశంలో తర్వాత వచ్చే అనేక చట్టాలకు ఇది ఒక మార్గదర్శక ప్రతి ఒక్క పౌరుడు యొక్క హక్కులను వారి స్వేచ్ఛను వారి సమానత్వాన్ని కాపాడేందుకు ఇది ఒక ముఖ్యమైన గ్రంథంగా ఉంచబడిందని తెలియజేశారు. అమెరికన్ రాజ్యాంగం తో పోల్చుతూ యొక్క అమెరికా రాజ్యాంగం చాలా సంక్షిప్తత మైనదని భారతదేశం చాలా విస్తృతమైన ,వివరణాత్మక, మరియు విస్తృత రాజ్యాంగాన్ని ఎందుకు స్వీకరించాల్సిన అవసరం ఉందో ఆయన విద్యార్థులకువివరించారు.



## మట్టి మాఫియాపై మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలి



**అచ్చుతాపురం, జూలై 15, మేజర్‌న్యూస్:** ఎలమంచి నియోజకవర్గం లో మట్టి మాఫియా కొండలు, చెరువులు, ఏపీఐఐసీ, ప్రభుత్వ స్థలాల్లో విచ్చలవిడిగా మట్టిని తరలించిపోయి సొమ్ము చేసుకుంటున్నారు ప్రకృతి వనరులను కాపాడవలసిన మైనింగ్, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో మట్టి మాఫియాకు అడ్డు, అదుపు లేకుండా పోయింది పేద, మధ్యతరగతి ప్రజలు ఇల్లు కట్టుకోవడానికి ట్రాక్టర్ మట్టి పట్టికెళ్తే నిబంధన ఉల్లంగించారని చర్యలు తీసుకుంటున్న అధికారులు యదేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతున్న పట్టించుకోకపోవడం అన్యాయం, వెంటనే మట్టి మాఫియా పై తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్. రాము , కమిటీ సభ్యులు కె. సోమునాయుడు డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి

# చెక్కు పంపిణీ



**పరవాడ, జూలై 15, మేజర్‌న్యూస్:** పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు చేతులు మీదగా 2,00,000 సిఎం రిలీఫ్ ఫండ్ ను డొక్కరి అరుణ భర్త ప్రసాద్ కి అందజేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న. జనసేన పార్టీ నాయకులు పిల్లా శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రావెల్ మాఫియా పగటిపూట మౌనం

## - రాత్రి దోపిడీ!







**అచ్చుతాపురం, జూలై 15: మేజర్‌న్యూస్:** రాంబిల్లి మండలం పూడి సమీపంలోని ఏపీఐఐసీ భూముల్లో అక్రమ గ్రావెల్ తవ్వకాలు కొనసాగుతున్నాయి. జూలై 13వ తేదీ ఆదివారం రాత్రి సుమారు 100 లోడ్ల గ్రావెల్‌ను పక్కనే నిర్మాణంలో ఉన్న ప్రైవేట్ కంపెనీకి తరలించినట్టు సమాచారం.ఈ తవ్వకాలను ఏపీఐఐసీ నియమించిన సెక్యూరిటీ సిబ్బంది, సంబంధిత అధికారులు గుర్తించినప్పటికీ పట్టించుకోకపోవడం స్థానికుల్లో ఆగ్రహం కలిగించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇలాంటి అక్రమాలు కొనసాగుతుండటం ఆందోళనకు గురిచేస్తోంది. ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకొని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ఒన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కార్యక్రమంలో

# ఏటికొప్పాక లక్కబొమ్మలకు అవార్డు

## హర్షం వ్యక్తం చేసిన ఎంపీ సి.ఎం రమేష్

**అనకాపల్లి ప్రతినిధి, జూలై 15, మేజర్‌న్యూస్:** అంతరించిపోతున్న లక్కబొమ్మల తయారీని బతికించడానికి విశేషంగా కృషి చేస్తూ, ప్రకృతిసిద్ధ మైన రంగులను ప్రపంచానికి పరిచయం చేస్తున్న కళాకారులకు మరో తీపి కబురు అని అందానికి,కళాకారుల నైపుణ్యానికి జాతీయ వ్యాప్తంగా పేరొందిన లక్కబొమ్మలకు మరో గౌరవ గుర్తింపు దక్కిడం అదృష్టం అని అన్నారు. మన ప్రియతమా ప్రధాని మోదీని సైతం మెప్పించి ఇక్కడి బొమ్మలు దేశవ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందాయి అని ఈ సందర్బంగా గుర్తు చేశారు. ఈ కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింపజేస్తూ ఏటికొప్పాక లక్కబొమ్మ లకు జాతీయ స్థాయి పురస్కారం అవార్డు దక్కింది.ఒన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ 2025 కార్యక్రమంలో ఏటికొప్పాక లక్కబొమ్మలకు అవార్డు లభించింది. ఢిల్లీలోని ప్రగతి మైదా నంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి పియూష్ గోయల్, దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా చేతుల మీదుగా కలెక్టర్ విజయకృష్ణన్ ఈ అవార్డు అందుకోవడం పట్ల అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ జాతీయ గుర్తింపు మన ప్రాంత కళాకారులకు మరియు జిల్లా యంత్రాంగం చేసిన కృషికి, నిబద్ధతకు అద్దం పడుతుంది అని పేర్కొన్నారు.ఈ పురస్కారం మన అనకాపల్లి జిల్లా ప్రజలు అందరికి గర్వకారణం మరియు స్ఫూర్తిదాయకం అని తెలియజేశారు.



## ఉత్సాహంగా యూత్ స్కిల్స్ డే



**బాడంగి, జూలై 15, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం బాడంగి పిఎంశ్రీ జెడ్పీ పాఠశాలలో ఒకేషనల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "యూత్ ఎంపవర్మెంట్ త్రూ ఏఐ అండ్ డిజిటల్ స్కిల్స్" పేరుతో అంతర్జాతీయ యూత్ స్కిల్స్ డే సందర్భంగా కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ మాట్లాడుతూ, 2015 నుండి కేంద్ర ప్రభుత్వం "స్కిల్ ఇండియా" కార్యక్రమంలోభాగంగా యూత్ స్కిల్స్ డే నిర్వహిస్తూ యువతను గౌరవనీయ ఉపాధి, స్వయం ఉపాధి, వ్యాపారాభివృద్ధి వంటి రంగాలలో నైపుణ్యాలు కలిగినవారిగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తోందని తెలిపారు. ఈక్రమంలో విద్యార్థులు విద్యతో పాటు ఒకేషనల్ శిక్షణను కూడా తీసుకోవాలని, ఇది తాము ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు దోహదపడుతుందని వివరించారు. బాడంగి పాఠశాలలో ప్రస్తుతం రిటైల్, ఎలక్ట్రానిక్స్, ఐటీ అనే మూడు ఒకేషనల్ ట్రేడ్స్ అందుబాటులో ఉన్నాయని, ప్రతి విద్యార్థి వీటిలో ఏదైనా ఎంపిక చేసుకుని ఉపాధి అవకాశాలను పెంచుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఒకేషనల్ విద్యపై గెస్ట్ లెక్చర్ క్లాస్ నిర్వహించగా, విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఆర్ట్, డ్రాయింగ్, క్విజ్, వన్ యాక్ట్ ప్లే, స్కిల్స్ ప్రెజెంటేషన్ వంటి పోటీలను నిర్వహించగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయన తో పాటు ఒకేషనల్ ఉపాధ్యాయులు వెంకటరమణ, దినేష్, షేక్ హసీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'సుపరిపాలనలో తొలి అడుగు'కు విశేష స్పందన



**గుర్ల, జూలై 15, మేజర్ న్యూస్:**టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సుపరిపాలనలో-తొలి అడుగు' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని ఆ పార్టీ సీనియర్ నేత, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి పేర్కొన్నారు. గుర్ల మండలం పాలవలసలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఇంటింటికీ వెళ్లి ఏపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్ని వివరిస్తూ కరపత్రాల్ని అందజేశారు. ఇచ్చిన హామీల్ని ఒకొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధే ప్రధాన అజెండాగా ముందుకు వెళ్తున్న సీఎం చంద్రబాబు ప్రభుత్వానికి రమణమూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు వల్లూరు బంగారు నాయుడు, సీనియర్ నాయకులు గేదెల అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ సుంకరి పైడినాయుడు, వల్లూరి పైడితల్లి నాయుడు, పొట్నూరు అప్పల నాయుడు, సుంకరి రమణ, బంగారు నాయుడు, కోట లక్ష్మీనాయుడు, తాడి భాస్కరరావు, సంజన అప్పలనాయుడు, తాడి గౌరీ నాయుడు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## శుద్ధజల ప్లాంట్ ప్రారంభం



**విజయనగరం టౌన్, జూలై 15, మేజర్ న్యూస్:** పూల్ బాగ్ శ్రీ లక్ష్మి గణపతి కాలనీ లో వేంచేసి యున్న శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం వద్ద భక్తుల దాహార్తిని తీర్చేందుకు శుద్ధజల ప్లాంట్ ను ప్రారంభించారు. మంగళవారం దేవాలయం ప్రాంగణంలో శుద్ధజల ప్లాంట్ ను వ్యవస్థాపక అధ్యక్షులు, సుబ్రహ్మణ్య ఉపాసకులు కర్రి వెంకటరమణ సిద్ధాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాలనుండి వస్తున్న భక్తుల దాహార్తిని దృష్టిలో పెట్టుకుని కి.శే. ఇసరపు రామనారాయణ, లక్ష్మి దంపతులు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సౌజన్యంతో శుద్ధజల ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శుద్ధజలం అందరికి ఉచితంగా అంఫదజేయడంతో, కాలనీ వాసులుకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షులు బేతా కృష్ణారావు, కార్యదర్శి ఇసరపు శ్రీనివాస గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు అచ్చిరెడ్డి, దువ్వ శ్రీనివాస్, బెహరా కూర్మారావు, దానయ్య, ఆర్చకులు శరవణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే బేబీనాయనని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపిఎస్ఐడిసి ఈఈ



**బొబ్బిలి, జూలై 15, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)ని మంగళవారం బొబ్బిలి కోటలో ఏపిఎస్ఐడిసి ఇఇ త్రిమూర్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా నీటిపారుదల శాఖకు సంబంధించి సుమారు 1050 స్కీములకు గాను మరియు దాదపు 10 సంవత్సరాలకు నిధులు కేటాయించేందుకు రూ5,600 కోట్లకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ యొక్క నిధుల ద్వారా 1050 స్కీములను పునఃప్రారంభించడం ద్వారా రైతులకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. త్వరలోనే ఈ ప్రతిపాదనలకు సంబంధించిన నిధులు మంజూరు అవుతాయని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల గౌరవ మంత్రులకు, ఎంపీ లకు, ఎమ్మెల్యే లకు తెలియపరచాలని తమకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన బొబ్బిలి నియోజకవర్గానికి సంబంధించి లోచర్ల మరియు రాముడువలస ఎత్తిపోతల పథకాలు గురించి గతంలో అసెంబ్లీ లో ప్రస్తావించినట్లు గుర్తుచేస్తూ వాటికి ఇప్పుడు ప్రభుత్వ సహకారంతో నిధులు మంజూరు చేసేవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

## ఏసీబీ వలలో అవినీతి తిమింగలం

### లంచం తీసుకుంటూ పట్టుబడిన నెల్లిమర్ల కమిషనర్



**నెల్లిమర్ల, జులై 15, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్ ఎ తారక్ నాథ్ లంచం తీసుకుంటూ మంగళవారం ఏసీబీకి పట్టుబడ్డారు. నెల్లిమర్ల పట్టణంలోని పద్మశాలి వీధిలో నివసిస్తున్న ఓ వ్యక్తి వద్ద నుంచి ఇంటి నిర్మాణం చేపట్టడానికి ప్లాన్ అప్రూవల్ కోసం మున్సిపల్ కార్యాలయంలోని తన గదిలో రూ 15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఏసీబీ డీఎస్పీ రమ్య అందించిన వివరాలు ప్రకారం... నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని పద్మశాలి వీధిలో నివసిస్తున్న బురిడి మహేష్ ఇంటికి ప్లాన్ అప్రూవల్ నిమిత్తం ఇటీవల దరఖాస్తు చేసుకున్నారు. అయితే ప్లాన్ అప్రూవల్ కోసం నగర పంచాయతీ కమిషనర్ తారక్ నాథ్ మహేష్ నుంచి రూ 20 వేలు లంచం డిమాండ్ చేశారు. రూ 15 వేలు నగదు రూపంలో, మిగిలిన రూ 5 వేలకు దివాన్ కాట్ బెడ్ ఇవ్వాలని కోరారు. ప్లాన్ కోసం అవసరమైన ఫీజు చెల్లించానని, లంచం ఇవ్వలేనని మహేష్ ప్రాధేయపడ్డారు. అయినా సరే కమిషనర్ అంగీకరించలేదు. దీంతో మహేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచన మేరకు మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో నగర పంచాయతీ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ కు వెళ్లిన మహేష్ రూ 15 వేలు అందజేశారు. లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ రమ్య ఆధ్వర్యంలో సిబ్బంది కమిషనర్ తారక్ నాథ్ ను పట్టుకున్నారు. కేసు నమోదు చేశామని, బుధవారం కోర్టులో హాజరుపరుస్తామని డీఎస్పీ తెలిపారు. నగర పంచాయతీ కమిషనర్ తారక్ నాథ్ పై ఉద్యోగంలో జాయిన్ అయినప్పటి నుంచీ అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలో నిర్మాణంలో ఉన్న ప్రతి భవనం వద్దకు వెళ్లి, లంచాలు డిమాండ్ చేసినట్లు తెలిసింది. ప్రతి చిన్న పనికి లంచం డిమాండ్ చేసేవారని ఆరోపణలు ఉన్నాయి. ఇదే విషయాన్ని గత మూడు దఫాలుగా జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో సభ్యులు ప్రస్తావించారు. ఒకానొక సందర్భంలో బాధితులతోనే నేరుగా సమావేశాల్లో చెప్పించారు. అయినా సరే కమిషనర్ తీరులో ఏమాత్రం మార్పు రాలేదు. అంతా సవ్యంగా జరిగితే ఈ నెలాఖరుకు ఆయన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఇంతలోనే ఏసీబీ అధికారులకు పట్టుబడటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

## కేంద్ర నిధులతో చేపట్టిన పనులను పరిశీలించిన కేంద్ర బృందం



**బొబ్బిలి, జూలై 15, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపట్టిన వివిధ పనులను కేంద్ర బృందం మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు బొబ్బిలి మండలం గోపాలరాయుడుపేట, బట్టి వలస, అక్కేన వలస, నారసింహునిపేట, రాజుపేట తదితర గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనులు మరియు కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అన్ని రకాల పనులను కేంద్ర బృందం పరిశీలించడం జరిగింది. ఉపాధి హామీ వేతనదారుల తో కేంద్ర బృందం సభ్యులు సునీల్ బంట, నాతూ సింగ్ మాట్లాడటం జరిగింది. అనంతరం సచివాలయం సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పి రవికుమార్, పంచాయతీ రాజ్ ఏమి రాజశేఖర్, ఉపాధి హామీ పథకం ఏపిఓ లక్ష్మీపతి రాజ్ స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మెగా ఉచిత కంటి వైద్య శిబిరం



**విజయనగరం టౌన్, జూలై 15, మేజర్ న్యూస్:** విజయనగరం మున్సిపల్ మాజీ చైర్మన్ స్వర్గీయ అవనాపు సూరి బాబు 75వ జయంతి సందర్భంగా నిర్వహించిన కంటి వైద్య శిబిరం 476 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. వీరిలో 142 మందికి ఆపరేషన్లు చేయించేందుకు ఏర్పాట్లు చేశారు. అవనాపు సూరిబాబు 75వ జయంతి సందర్భంగా విజయనగరం నాగవంశ సంక్షేమ సంఘం మరియు స్వామి కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన ఈ మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నాగవంశ సంక్షేమ సంఘం అధ్యక్షులు అవునాపు విక్రమ్ ప్రారంభించారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ మంచు రవళి నేతృత్వంలో స్వామి కంటి ఆసుపత్రి సిబ్బంది రోగులకు సేవలు అందించారు. సమాజ సంక్షేమానికి అవసరమైన కార్యక్రమాలు నిర్వహించడం తన తండ్రి గారైన స్వర్గీయ అవనాపు సూరిబాబు నుండి ఆనవాయితీగా వస్తుందని, ఆయన చూపిన మార్గంలో తాము కూడా పయనిస్తూ ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా విక్రమ్ అన్నారు. స్వర్గీయ సూరిబాబు అందించిన సేవలు చిరస్మరణీయమని ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తూ సమాజ సేవకు వెనుకాడబోమని స్పష్టం చేశారు . కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ కాళ్ళ గౌరీ శంకర్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ మంచు రవళి, నాగవంశ సంక్షేమ సంఘ ప్రతినిధులు, అవనాపు సూరిబాబు అభిమానులు, స్థానిక పెద్దలు, యువత భారీ సంఖ్యలో పాల్గొని సూరిబాబుకి నివాళులు అర్పించారు. అవనాపు సూరిబాబు జయంతి ని పురస్కరించుకొని ప్రేమ సమాజంలో వృద్ధులకు మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా అందించారు మరియు ఆయన అభిమానులు మున్సిపల్ ఆఫీసు వద్దనున్న అన్నా క్యాంటీన్ లో పేదలకు మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా అందించారు అలాగే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.




## వ్యాపారిపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే..



**నరసన్నపేట, జూలై 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో సోమవారం రాత్రి ఒక వ్యాపారిపై దాడి జరిగిన సంఘటనపై ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మంగళవారం స్పందించారు. గంజాయి బ్యాచ్ ముఠా పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు. నరసన్నపేటలోని స్థానిక వెంకటేశ్వర థియేటర్ ఎదురుగా సోమవారం రాత్రి కోరాడ రాకేష్ పై దాడి చేసిన గంజాయి బ్యాచ్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లాఎస్పీకు, నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. ప్రశాంత నరసన్నపేటలో ఇటువంటి ఘటన జరగడం శోచనీయమని అన్నారు. నరసన్నపేట పట్టణంలో శాంతి భద్రత పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని, ఇటువంటి సంఘవిద్రోహక శక్తులను కఠిన చర్యలతో ఆట కట్టిస్తామన్నారు. నరసన్నపేట ప్రజాకానికీ ,వర్తక సంఘాలకు, అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

## ట్రాక్టర్ ప్రమాదంలో అక్క, తమ్ముడు మృతి



**నరసన్నపేట, జూలై 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని కామేశ్వరి పేట సమీపంలో మంగళవారం ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో అక్క, తమ్ముడు మృతిచెందారు. లుకలాం నుంచి ఇటుక బట్టికి వెళుతున్న క్రమంలో ట్రాక్టర్ల ముందు టైరు పంచర్ కావడంతో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో అక్క, చోడి లక్ష్మి (38), తమ్ముడు గొడ్డు ఆదినారాయణ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్నికల కమిషన్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రవికుమార్




**ఆమదాలవలస, జూలై 15, మేజర్‌న్యూస్:** ఢిల్లీలో ఎన్నికల కమిషన్ మంగళవారం నిర్వహించిన అన్ని పార్టీల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ పాల్గొన్నారు. బిహార్‌లో ఓటరు జాబితాల పరిశుద్ధీకరణలో పారదర్శకత పాటించి, సున్నిత వర్గాల ఓటు హక్కులు కోల్పోకుండా చూడాలంటూ పలు అంశాలపై ఈసీకి టీడీపీ స్పష్టమైన సూచనలు చేసింది. ఓటర్ జాబితాల అంశాల గురించి చర్చించారు. ఈ టీడీపీ బృందంలో లావు శ్రీకృష్ణదేవరాయలు, దగ్గుమళ్ల ప్రసాదరావు, శబరి, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే లబ్ధిదారులకు టిడ్కో ఇల్లు

### రంగులు వేసి కాలయాపన చేసిన వైసీపీ

### టిడ్కో చైర్మన్ అజయ్,పలాస ఎమ్మెల్యే శిరీష



**పలాస, జూలై 15, మేజర్‌న్యూస్:** టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు త్వరలోనే అందజేయడం జరుగుతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ,టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం వీరిరువురు పలాస మండలం రామక్రిష్ణాపురం సమీపంలో నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్ల కోసం డి.డీలు చెల్లించిన లబ్దిదారులందరికీ ఖచ్చితంగా ఇళ్లు అందజేయడం జరుగుతుందని అన్నారు.అయితే గత వైసీపీ ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లకు రంగులు వేసి కాలయాపన చేయడం జరిగిందే తప్ప లబ్దిదారులకు ఇళ్ల ను అందజేయలేదని అసహనం వ్యక్తం చేశారు.తమ అసమర్ధతను కప్పిపుచ్చుకునేందుకు కొంతమందికి జగనన్న కాలనీలో సెంటు స్థలాన్ని కేటాయించి చేతులు దులుపుకున్నారు అని అన్నారు. వారికి మళ్లీ టిడ్కో ఇళ్లను అందజేసేందుకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు.మిగిలిన లబ్దిదారులందరికీ ఇళ్లను తొందరలోనే అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఏపిటిపిసీ చైర్మన్ వజ్జ బాబూరావు,ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు,టీడీపీ నాయకులు పీరికట్ల విఠల్ రావు,గాలి క్రిష్ణారావు,అంబటి క్రిష్ణమూర్తి,సప్ప నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేట గంజాయి బ్యాచ్‌లకు అడ్డగా మారింది..

**- వ్యాపారులపై దాడులు తగదు**

**- కోరాడ రాకేష్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా**

**- నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య**




**నరసన్నపేట, జూలై 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం గంజాయి బ్యాచ్ కి అడ్డగా మారిందని, ఇటీవల కాలంలో పెట్రేగిపోయి హత్యలు, దాడులకు పాల్పడు తున్నారని నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య దుయ్యబట్టారు. నరసన్నపేట పట్టణంలో సోమవారం రాత్రి కోరాడ రాకేష్ పై గంజాయి బ్యాచ్ చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. నరసన్నపేట లో వ్యాపారులపై వరుస గా దాడులు జరగడం మంచి పద్ధతి కాదన్నారు. గంజాయి బ్యాచ్ అరాచక శక్తులుగా మారి ఇలాంటి సంఘటనలకు పాల్పడడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. వ్యాపారులపై దాడులకు పాల్పడిన వారిపై పోలీసు శాఖ వారు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నాజీవితం “ప్రజాసేవకే అంకితం”

### - శాసనసభ్యులు గొండు. శంకర్



**శ్రీకాకుళం, జూలై 15, మేజర్‌న్యూస్:** నాజీవితం ప్రజాసేవకే అంకితమని, నియోజకవర్గ శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగముగా రూరల్ మండలం కుందువానిపేట గ్రామంలో ప్రతీ ఇంటికీ వెళ్లి, సమస్యలను తెలుసుకుంటూ, సత్వరమే కొన్ని సమస్యలకు పరిస్కారం చూపిస్తున్న ఎమ్యెల్యే గొండు. శంకర్ తన మార్క్ ను చూపిస్తున్నారు.

లఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను నేరుగా తెలుసుకొనేందుకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, వినే సమస్య కన్నా, కళ్ళతో చూస్తే సమస్య పూర్తి వివరాలు, పరిస్కార మార్గాలు సుగమనం అవుతున్నాయన్నారు. కూటమిప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం రూరల్ మండలం కుందువానిపేట గ్రామ పరిధిలోని వార్డులలో పార్టీ శ్రేణులతో కలసి పర్యటించారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, తొలి ఏడాది సాధించిన అభివృద్ధి, విజయాలను వివరించారు. అధికారం చేపట్టిన ఏడాదిలోనే, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నవ్యంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకువెళ్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు ముకాళ్ళ శ్రీనివాసరావు, సూరాడ అప్పన్న గ్రామ పెద్దలు వార్డు ఇన్చార్జిలు నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జిలు. క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# మయోపియా దృష్టిలోపం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

## - ఎల్.వి.ప్రసాద్ వైద్య నిపుణురాలు కౌసల్య



**ఆరిలోవ, జూలై 15, మేజర్న్యూస్:** పిల్లల్లో వేగంగా పెరుగుతున్న మయోపియా కంటి వ్యాధి పట్ల తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించు కార్యక్రమం ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల, జి ఎం ఆర్ వరలక్ష్మి క్యాంపస్, విశాఖపట్నం వారి నేత్ర వైద్యబృందం చేపట్టారు. ప్రస్తుత మయోపియా పెరగడం గమనిస్తే ఇది 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం మందికి అంటే ప్రతి ఇద్దరిలో ఒకరు ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉంది అన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్యశాల, జి.ఎం.ఆర్ వరలక్ష్మి క్యాంపస్, కన్సల్టెంట్ ఆప్టోమెట్రిస్ట్, మయోపియా స్పెషలిస్ట్ కౌసల్య అక్కిన అన్నారు. ఈ వ్యాధికి జన్యుపరమైన జీవనశైలి రెండూ కారణమని అన్నారు. పిల్లలు చదవడం లేదా స్మార్ట్ ఫోన్లు చూస్తూ గంటల తరబడి గడపకుండా కొంచం సేపు అయిన బహిరంగ ప్రదేశాలలో ఆడుకునే విధంగా చూడాలి. తగినంత సమయం బయట గడపక పోవటం కూడ మయోపియా పెరుగుదలకు కారణమవుతున్నాది. ఈ కేంద్రం ప్రత్యేకమైన కళ్ళజోళ్ళు, కాంటాక్ట్ లెన్సులు అందిస్తుందని పేర్కొన్నారు.

# గడప కార్యక్రమంలో పాల్గొన్న గంటా శ్రీనివాసరావు



**మధురవాడ, జూలై 15, మేజర్న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజలు మధ్యలో ఉండాలని హితవు పలికిన రీతిన ఈరోజు ఆరోవార్డు లో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం లో భాగంగా భీమిలి నియోజకవర్గం మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు ఆర్ హెచ్ కొల నీలో నూకలమ్మ తల్లి దర్శనం చేసుకున్నా అనంతరం గడప గడపకు ఆర్ హెచ్ కాలనీ పర్యటించారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచి నేటి వరుకూ ఎలక్షన్ కి ముందు ఏవేవైతే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పారో అవి తూచి తప్పకుండా అమలు చేయడం జరగటంతో అమలు చేసిన సంక్షేమ పథకాలు ను ప్రజలకు వివరించడంతో పాటు చేనడుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తరువాత ప్రజలతో మమేకమైన గంటా శ్రీనివాసరావు మీ వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని నా దృష్టికి తీసుకురావాలని కూటమి నాయకులు కు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు పరిష్కారానికి తగిన చర్యలు చేపడతానని గంటా హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో పాల్గొన్న జోన్ టు కమిషనర్ కనకమాలక్ష్మి విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు గరే గురునాథ్ విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు లోడగల జానకిరామ్. ఆరోవార్డు బిసిసెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ ఆరో వార్డు కార్యదర్శి పోలిశెట్టి నాగేశ్వరరావు మన్నెల సొంబాబు ఆరో వార్డు మహిళా అధ్యక్షురాలు పెంటకోట బబ్బేలు పొతిన రఘు కొప్పాక రామకృష్ణ కొల్లి బాబ్జి కొరగంజి సూరిబాబు ఆరో వార్డు యువత అధ్యక్షులు నక్కరవణ సేవా నగర్ భరత్ నాగోతి వెంకట్రావు పోతిన రాము తెర్లి నాగేశ్వరావు ప్రసాదరావు పొతిన నాయుడు పొతిన హనుమంతు పాపా రెడ్డి మామిడి రమణ పిల్లా రమేష్ కొండ్రపు రమేష్ ముచ్చు రమణ నంబాడ సంతోషి పతివాడ లక్ష్మి తాడేల లక్ష్మి గండి బోయిన లక్ష్మి ఏపీ డిఓ సిఓపాపారావు వార్డు ఆర్పిలు నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయడం జరిగింది.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌కు ప్రైవేటు ఆసుపత్రుల సహకారం

### గీతంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్



**విశాఖపట్నం, జూలై 15, మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడంలో ప్రైవేట్ ఆసుపత్రుల సహకారం కూడా అవసరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఆసుపత్రిలోని అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటైన 40 పడకల ఎమర్జెన్సీ విభాగాన్ని, ఆపరేషన్ థియేటర్ల్ సమూహన్ని మంగళవారం తేది: 15 -07-2025న విశాఖ పార్లమెంట్ మరియు గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకరబ్రాత బగిచి సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందించడానికి మానవతా ధృక్పదంతో గీతం ఆసుపత్రి విభాగాలను అభివృద్ధి చేయడం అభినందనీయం అన్నారు. ఇప్పటి వరకు తాను చూసిన వైద్య కళాశాలలో గీతం వైద్య కళాశాల, ఆసుపత్రి విభాగాలు అత్యున్నతంగా ఉన్నాయన్నారు. బయోమెడికల్ వ్యర్థాలను శుద్ధి చేయడంలో సహితం గీతం ఆసుపత్రి ఆదర్శనీయంగా ఉందన్నారు. మానసిక ఆరోగ్య విభాగంలో బ్రెయిన్ మ్యాపింగ్ ద్వారా రోగికి స్వాంతన చేకూర్చే పద్ధతులను ఆయన అభినందించారు. స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి ఉన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసిన గీతం ఆసుపత్రిని సమున్నతంగా తీర్చిదిద్దడంలో శ్రీభరత్ ప్రణాళికలు ఉపయోగపడగలవన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ ప్రాధమిక బాధ్యతగా భావించి ఎన్‌టిఆర్ వైద్య సేవల క్రింద రూ. 25 లక్షల వరకు వైద్య సహాయం అందిస్తున్నామని, దీనికి గాను కోటి 60 లక్షల కుటుంబాలకు వర్తించేలా భీమా సంస్థలకు ముందే ప్రీమియం చెల్లించడం ద్వారా నెట్‌వర్క్ ఆసుపత్రులపై బారం పడకుండా చూస్తున్నామన్నారు. విశాఖలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో ఏర్పాటైన ఏపి మెడ్‌టెక్ జోన్ సాధిస్తున్న విజయాలు స్ఫూర్తిదాయకమన్నారు.

# సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ భవనాల ప్రారంభోత్సవం




**విశాఖపట్నం, జూలై 15, మేజర్న్యూస్:** పెదవాల్తేర్ పరిధిలోని మెంటల్ కేర్ ఆసుపత్రి ప్రాంగణంలో ఆధునిక వసతులతో కూడిన రూ.30 కోట్లతో నిర్మించిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ భవనాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యక్రమంలో భాగస్వామ్యమైన తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు, స్థానిక ఎంపీ శ్రీ భరత్, ఉత్తర ఎమ్మెల్యే విషుకుమార్ రాజు, జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన కుందన సోమశ్రీ



**ఆరిలోవ, జులై 15, మేజర్న్యూస్:** రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీల్లో ఎస్ ఎం బి సి బాక్సింగ్ అకాడమీకు చెందిన పైలా కుందన సోమశ్రీ (33 - 35) కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించి సత్తా చాటింది. అదేవిధంగా కృష్ణాపురం ప్రాంతానికి చెందిన హరిని(46-49) కేటగిరీలో సిల్వర్ మెడల్, ఆరిలోవ కు చెందిన వెంకట్ లోకేష్ (37 - 40) వెయిట్ కేటగిరిలో బ్రాంజ్ మెడల్ సాధించి వచ్చే నెలలో జరగబోయే నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా తెదేపా 12వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు మంగళవారం చిన్నారులను అభినందిస్తూ ఇలాంటి మరెన్నో మెడల్స్ సాధించి మన రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కోచ్ లు ఎన్. బంగారు రాజు, పైలా రామారావుకు అభినందనలు తెలియజేశారు.

# ప్రజా ఆరోగ్య విభాగంపై జీవీఎంసీ కమిషనర్ సమీక్ష




**విశాఖపట్నం జూలై 15, మేజర్ న్యూస్:** పారిశుద్ధ్య కార్మికుల పనితీరును నిశితంగా పరిశీలించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి, ప్రధాన వైద్యాధికారి ఈ ఎన్ వి నరేష్ కుమార్, ఏ ఎమ్ ఓ హెచ్ లు, ఇతర ప్రజా ఆరోగ్యపు అధికారులు, జీవీఎంసీ మెకానికల్, తాగునీటి విభాగం ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యపు అధికారులు ప్రతిరోజు ఉదయం క్షేత్రస్థాయిలో పారిశుద్ధ కార్మికుల పనితీరును నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయాన్నే పారిశుద్ధ్య పనుల పరిశీలన చేస్తే రాత్రి పారిశుద్ధ్య కార్మికుల పనితీరు మనకు తెలుస్తుంది అన్నారు. నిత్యం క్లాప్ వాహనం ద్వారా ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ జరగాలని, అధికారుల పర్యవేక్షణలో ప్రతి క్లాప్ వాహనం రూట్ మ్యాప్ ప్రకారం మూడు ట్రిప్పులు తప్పనిసరిగా వేయడం ద్వారా చెత్త సేకరణ శత శాతం జరుగుతుందన్నారు. క్లాప్ వాహనం ద్వారా ఇంటింటా చెత్త సేకరించేటప్పుడు ప్రజల అవగాహన కొరకు మైక్ అనౌన్స్మెంట్ ఉండాలన్నారు. వార్డ్ శానిటరీ కార్యదర్శులు, శానిటరీ ఇన్స్పెక్టర్లు చెత్త పడే ప్రదేశాలను గుర్తించి వ్యర్థాలు పడకుండా పర్యవేక్షించాలని, కంపాక్టర్ బిన్ లు ఒకే చోట ఉంచకుండా అప్పుడప్పుడు ప్రదేశాలు మార్చుతూ ఉండాలన్నారు. ప్రజారోగ్యపు అధికారులు వారంలో ఒక్కరోజు పారిశుద్ధ్య కార్మికులతో చర్చించడం ద్వారా పారిశుద్ధ్య పనితీరు యొక్క లోపాలను సరిదిద్దువచ్చని తెలిపారు. చాలాచోట్ల పారిశుధ్య కార్మికులు రోడ్లను తుడిచి కాలువలోకి నెట్టి వేస్తున్నారని అలా చేయకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పారిశుధ్య కార్మికులను పిన్ పాయింట్ వారిగా సర్దుబాటు చేసి పారిశుధ్య పనులు నిర్వహించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కాలువులపై ఆక్రమణలు ఉంటే గుర్తించి వెంటనే ఒక నివేదిక తయారు చేసి సమర్పించాలన్నారు. వాణిజ్య సముదాయాల ముందు వ్యర్థాలు ఉంటే ఆ దుకాణదారుడు నుండి అపరాధరుసం వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో దోమలు వృద్ధి చెందకుండా అవగాహన కార్యక్రమాలు సరిగా నిర్వహించడం లేదని జీవీఎంసీ బయాలజిస్ట్ సాంబమూర్తి పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, దోమలు వృద్ధి చెందకుండ ఫాగింగ్, స్ప్రేయింగ్ తో పాటు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆదేశించారు. మురుగు కాలువల క్రాసింగ్ వద్ద తాగునీటి పైపులు కలుషితం కాకుండా ఎమినిటిస్ కార్యదర్శులు, జీవీఎంసీ తాగునీటి విభాగం సహాయక ఇంజనీర్లు పరిశీలించి వెంటనే సరి చేయాలని,ప్రజలకు అందించే తాగునీటి పైపులైన్లు లీకులు లేకుండా అరికట్టాలని, ప్రతిరోజు నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించిన అనంతరం తాగునీరు ప్రజలకు అందించాలన్నారు. స్వీపింగ్ యంత్రాలు పనితీరు బాగోలేదని వాటి నిర్వహణ బాధ్యత సక్రమంగా జరిగేలా చూడాలని జీవీఎంసీ మెకానికల్ ఇంజనీర్ విభాగం అధికారులను ఆదేశించారు. ప్రజా ఆరోగ్య విభాగం ఇంజనీరింగ్ విభాగం సమన్వయంతో విధులు నిర్వహించడం ద్వారా పారిశుధ్య పనులు మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. జీవీఎంసీలో మెరుగైన సేవలు అందించే వారికి త్వరలో ప్రభుత్వం అందించే. ర్యాంకులు, అవార్డులను వార్డు, జోనల్ స్థాయిలో ప్రకటించి అందిస్తామని అందుకు ప్రతి ఒక్కరు మంచి పని తీరును కనబరిచేందుకు కృషి చేయాలన్నారు. అదనపు కమిషనర్, ప్రధాన వైద్యాధికారి ప్రజారోగ్య విభాగం పనితీరుపై సూక్ష్మ పరిశీలన చేపట్టి ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని కమిషనర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సహాయ వైద్యాధికారులు, శానిటరీ సూపర్వైజర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలకు

# సీఎస్ఆర్ నిధులు

### వాటి స్థితిగతులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని డి.ఇ.ఓ.ను ఆదేశించిన గంటా



**విశాఖపట్నం జూలై 15, మేజర్ న్యూస్:**భీమిలి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాటి స్థితిగతులపై వారం, పది రోజుల్లో సమగ్ర నివేదిక అందించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి పత్రికల్లో వస్తున్న కథనాలకు స్పందిస్తూ ఎం.వి.పి. కాలనీ నివాసంలో మంగళవారం విద్యా శాఖ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. కొన్ని పాఠశాలల్లో తరగతి గదులు లేక.. మరికొన్ని పాఠశాలల్లో ఫర్నీచర్ కొరత కారణంగా విద్యార్థులు నేలపైనే కూర్చుని విద్యాభ్యాసం చేస్తున్నారని, ఇది వాంఛనీయం కాదని గంటా పేర్కొన్నారు. జిల్లాలోని 309 పాఠశాలలకు 2019 - 2024 మధ్యలో నాడు- నేడు పథకం కింద రూ. 105 కోట్లు మంజూరు చేసినప్పటికీ, రూ. 48 కోట్లు మాత్రమే విడుదల చేశారని అధికారులు వివరణ ఇచ్చారు. ఈ కారణంగా అనేక పాఠశాలల్లో పనులు అసంపూర్తిగా మిగిలాయని చెప్పారు. నియోజకవర్గంలో ఏయే పాఠశాలల్లో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయో క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని.. ఆ పనులను పరిశ్రమల సీఎస్ఆర్ నిధుల ద్వారా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహారావు పాల్గొన్నారు.

## భీమిలి డైట్ అభివృద్ధికి రూ.13.65 కోట్లు

### సీఎం, లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్న గంటా

**విశాఖపట్నం జూలై 15, మేజర్ న్యూస్:** భీమిలిలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) ను రోల్ మోడల్ అభివృద్ధి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విద్యా శాఖ అధికారులకు సూచించారు. ఎం.వి.పి. కాలనీ నివాసంలో మంగళవారం వారితో సమావేశమైన ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని భీమిలి డైట్ కు రూ.13.65 కోట్ల నిధులు తీసుకువచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిధుల్లో ఆడిటోరియం, రూం లు వంటి మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.4.80 కోట్లు, ఒకొక్కటి రూ.1.80 కోట్లతో రెండు హాస్టల్ భవనాలకు రూ.3.60 కోట్లు ఖర్చు చేస్తారని.. స్మార్ట్ క్లాస్ రూం లు, డిజిటలైజేషన్ కోసం రూ.1.16 కోట్లు, స్టాఫ్ క్వార్టర్స్ కు రూ.1.03 కోట్లు, ప్రహరీగోడ నిర్మాణం, సీసీ కెమెరాలు ఇతర రక్షణ సౌకర్యాలకు రూ.91 లక్షలు.. క్యాంటీన్, ఫర్నీచర్, స్పోర్ట్స్ అండ్ రిక్రియేషన్ వంటి సదుపాయాలు కల్పించడానికి రూ.1.68 కోట్లు వెచ్చించారని అధికారులు గంటాకు వివరించారు. ఈ పనులన్నీ 18 నుంచి 24 నెలల్లోపు పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. కేంద్ర విద్యా శాఖ అనుబంధమైన డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ 2025- 26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని విశాఖపట్నం, గుంటూరు, నెల్లూరు జిల్లా విద్యా శిక్షణ సంస్థల అభివృద్ధికి మొత్తం రూ.43.22 కోట్లు మంజూరు చేయడం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి ఎంతో ఉందని గంటా పేర్కొన్నారు. నిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన చెప్పారు. సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి ప్రేమ్ కుమార్, సమగ్ర శిక్ష ఏపీడీ చంద్రశేఖర్, ఈఈ నరసింహారావు పాల్గొన్నారు.

## రూ.4,700 కోట్లతో భీమిలిని అభివృద్ధి చేశాం: గంటా



**విశాఖపట్నం జూలై 15, మేజర్ న్యూస్:** రూ.4,700 కోట్లు ఖర్చు చేసి 2014 - 19 లో అభివృద్ధి అంటే ఏంటో భీమిలి నియోజకవర్గ ప్రజానీకానికి చూపించామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ 6 వ వార్డులో రూ.1.77 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడారు. వార్డులో ఏడాది కాలంలో రూ.5 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులను చేపట్టామని చెప్పారు. 2019 లో అధికారంలోకి వచ్చిన వైసీపీ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, 2014-19 మధ్యలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను కూటమి ప్రభుత్వమే పూర్తి చేస్తుందన్నారు. రూ.200 పెన్షన్ ను రూ. వెయ్యి.. రూ.వెయ్యి పెన్షన్ ను రూ.2 వేలకు పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచారని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇవ్వడం లేదన్నారు. ప్రతి బిడ్డ చదువుకోవాలనే ఉద్దేశంతో ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం పథకం అందిస్తున్నామని పేర్కొన్నారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ.. ఉచిత గ్యాస్ సిలిండర్లు.. వంటి హామీలను అమలు చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు.. రైతులకు అన్నదాత సుఖీభవ.. పథకాలను వచ్చే నెల నుంచి అందిస్తున్నామని వెల్లడించారు. నిరుద్యోగ భృతి వంటి హామీలను తొందర్లోనే అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆర్.హెచ్. కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన సంక్షేమం.. అభివృద్ధి గురించి వివరించారు. అర్హులైన వారికి పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, 6 వార్డు నాయకులు గరే గుర్నాథ్, లొడగల జానకిరామ్, మాన్యాల సోంబాబు, నాగోతి శివాజీ, మొల్లి లక్ష్మణరావు, బోయి వెంకటరమణ, పోలిశెట్టి నాగేశ్వరరావు, పోతిన ప్రసాద్, నాగోతి సూర్యప్రకాష్, నారాయణరావు, కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు. రూ.44 లక్షలతో ఉత్కర్ష అపార్ట్మెంట్ నుంచి నవోదయ డబుల్ రోడ్డు వరకు బీటీ రోడ్డు.. రూ.34 లక్షలతో బక్కన్నపాలెం బ్రైట్ బడ్డీస్ స్కూల్ నుంచి ప్రభుత్వ దివ్యాంగుల ఐటీఐ కాలేజీ వరకు డ్రెయిన్లు, కల్వర్టులు నిర్మించనున్నారు. మిగిలిన రూ.99.78 లక్షలతో డి.ఆర్.కె. రాజు లే అవుట్ సమీపంలో కల్వర్టు, కొమ్మాది వాటర్ పాండ్ దగ్గర వాకింగ్ ట్రాక్.. రైలింగ్.. పచ్చదనం పెంచడానికి అవసరమైన వసతులు.. చిల్డ్రన్ ప్లే ఏరియా.. జిమ్ పరికరాలు.. అలాగే ఏపీ హెచ్.బి. కాలనీలో కేకే ఫంక్షన్ హాల్ నుంచి సిల్వర్ స్క్వేర్ అపార్ట్మెంట్ వరకు సీసీ రోడ్డు నిర్మిస్తారు.

## 25న జోన్-5లో బహిరంగ వేలం

**విశాఖపట్నం జూలై 15, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 5వ జోన్ పరిధిలోని పలు దుకాణాలు, కళ్యాణ మండపాలు, రోడ్ సైడ్ మార్కెట్లకు జూలై 25, శుక్రవారం ఉదయం 11 గంటలకు 5వ జోన్ (జ్ఞానాపురం) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని జోనల్ కమిషనర్ బి.రాము మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలోని వార్డు నెం.40 నుండి 63 వరకు ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు తేది 25.07.2025, (శుక్రవారం) ఉదయం 11.00 లకు 5వ జోనల్ కార్యాలయము, జ్ఞానాపురం నందు దిగువ తెలిపిన వివరాలు ప్రకారం బహిరంగ వేలము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్డు నెం.60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 8,22,23,24,47,48,52,55, 56, 57, 58, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణం నెంబర్ 1 , 2 , 3, మరియు ములగాడ షాపింగ్ కాంప్లెక్సు లో దుకాణము నెం.03 షాప్ లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు వార్డు నెం 51 లోని మాధవ స్వామి కళ్యాణ మండపం నకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు మార్కెట్స్ లలో గుల్లలపాలెం దుకాణము, రోడ్ పక్కన మార్కెట్స్ (హాకర్ మండలం), లకు ఒక సంవత్సరం కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని 5వ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు. కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలంపాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురావాలన్నారు.

## ఎరువుల పంపిణీని తనిఖీ చేసిన కలెక్టర్



**సీతానగరం, జూలై 15 మేజర్ న్యూస్:** జిల్లాలో ఎరువుల పంపిణీ పరిస్థితిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మంగళవారం నాడు సీతానగరం మండలం ఖాసాపేట రైతు సేవా కేంద్రం కి కలెక్టర్ వెళ్లి ఎరువుల లభ్యత, పంపిణీ జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. “పొలం పిలుస్తోంది” కార్యక్రమాన్ని, వరి నర్సరీని కూడా ఆయన సందర్శించారు. కౌలు రైతులకు పంట సాగుదారుల హక్కుల కార్డులను ఎరువులను పంపిణీ చేశారు. 11 వేల సిసిఆర్ సి కార్డులను జారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకు 5,985 కార్డులను జారీ చేశామని ఆయన అన్నారు. సిసిఆర్ సి కార్డులు ఉన్న కౌలు రైతులకు భూములపై ఎటువంటి హక్కులు బదిలీ కావని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్డులు పంట రుణం లేదా ప్రభుత్వం పంటపై ఇచ్చే ఇతర ప్రయోజనాలను పొందేందుకు మాత్రమే దోహదపడతాయని ఆయన అన్నారు. రైతులు యూరియాను అధిక మొత్తంలో వాడరాదని ఆయన కోరారు, ఇది పంటకు హాని కలిగిస్తుందని ఆయన చెప్పారు. ఎరువులను సముచితంగా ఉపయోగించుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. జిల్లాలో అవసరమైన పరిమాణంలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల కోసం అనవసరపు ఆందోళన అవసరం లేదని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. జూలై చివరి నాటికి జిల్లాలో దాదాపు 11,327 టన్నుల యూరియా అవసరమవుతుందని అంచనా వేయగా, ఇప్పటివరకు 10,084 టన్నులు అందాయని ఆయన చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 6,972 టన్నుల యూరియా వినియోగించగా, మిగిలినది ఆర్ ఎస్ కె లు, సొసైటీలలో అందుబాటులో ఉందని, కొద్ది రోజుల్లో 2 వేల టన్నులు అందుతుందని ఆయన తెలిపారు. మిగతా ఎరువులు – డీఏపీ, పోటాష్, సూపర్ ఫాస్ఫేట్, కాంప్లెక్స్ ఎరువులు సమృద్ధిగా జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఇప్పటి వరకు 180 రైతు సేవ కేంద్రాల ద్వారా 5,165 టన్నులు, 22 సొసైటీల ద్వారా 850 టన్నుల యూరియా, డీఏపీ ఎరువులను అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. జిల్లాకు ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీకి చెందిన 800 టన్నుల యూరియా వచ్చిందని, పంటల సాగు నమోదైన మండలాలకు ప్రాధ్యాన్యతా క్రమంలో యూరియాను కేటాయించా మని, ప్రైవేట్ డీలర్ల వద్ద 1,215 టన్నులు, సొసైటీలు, రైతు సేవ కేంద్రాల వద్ద 1,350 టన్నులు యూరియా, మార్కెఫెడ్ వద్ద 450 టన్నుల బఫర్ యూరియా నిలువలు ప్రస్తుతం రైతులకు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. రాబోయే వారం రోజుల్లో కోరమాండల్ కంపెనీ, ఐపీఎల్ కంపెనీల యూరియా – దాదాపు 2000 టన్నులు కూడా జిల్లాకు సరఫరా కానుందని ఆయన చెప్పారు. ఎరువులకు సంబంధించి ఏవైనా సూచనలు, మార్గదర్శకాలు, సమాచారం అవసరమైతే జిల్లా వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు (7989434766) కాల్ చేయవచ్చని ఆయన తెలిపారు. అనంతరం పార్వతీపురం మండలం పెదమరికి వద్ద పరిస్థితిని జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సవరపు అవినాష్, ఎంపీడీవో ఎంఎల్ ఎన్ ప్రసాద్. మండల తహసిల్దార్ ప్రసన్నకుమార్. గ్రామ పెద్దలు తేల్లు శేఖర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బోదయ్యను పరామర్శించిన జోగారావు



**పార్వతీపురం, జులై 15, మేజర్ న్యూస్ :** పార్వతిపురం పురపాలక సంఘం 19వ వార్డు వైసిపి కౌన్సిలర్ సభ్యు లు తెలుగు బోదయ్య ఇటీవల ప్రమాదవశాత్తు జారీ పడి ఎడమ చేతికి గాయం అయిన కారణంగా బాధపడుతూ వైద్యం చేయించుకున్న విశయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు మంగళవారం పురపాలక సంఘం ప్రజా ప్రతినిదులు, నాయకులతో కలిసి కౌన్సిలర్ బోదయ్య నివాసానికి వెళ్లి ఆయన్ను పరామర్శించడం జరిగినది. చేతికి తగిలిన గాయం నయం అయ్యేంత వరకు జాగ్రత్తగా ఉండాలని చెప్పి వారికి ధైర్యం చెప్పడం జరిగినది. ఈ పరామర్శ లో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి వైస్ చైర్మన్ యిండుపూరు గున్నేశ్వర రావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు వెంట పాల్గొన్నారు.




## పారిశుధ్య కార్యక్రమం పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకం : ఎంపీడీవో



**గరుగుబిల్లి, జులై 15, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీల్లో నిర్వహించనున్న పారిశుధ్య పక్షోత్చవాలు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించారు. ఈమేరకు పారిశుధ్య పక్షోత్సవాలు పర్యవేక్షణకు సంబంధించి రెండు మూడు గ్రామ పంచాయతీలకు మండల స్థాయి అధికారులను నియమించడ జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి పేర్కొ న్నారు. రావివలస, లఖనాపురం, నాగూరు గ్రామ పంచాయతీలకు సంబంధించి ప్రత్యేక అధికారిగా మండల ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్ ను నియమించడం జరిగిందని ఎంపీడీవో పైడితల్లి తెలిపారు. అదే విధంగా తోటపల్లి, గిజబ, చిలకాం, గ్రామ పంచాయతీలకు ఉపాధి హామీ పథకం ఈ సి ద్వారపురెడ్డి తేజేశ్వరరావు, సంతోషపురం, సుంకి మరుపెంట గ్రామ పంచాయతీలకు మండల విద్యాశాఖ అధికారి(2) బి కొండలరావు, ఉల్లిభద్ర, కొంకడి వరం, దళాయివలస, ఉద్దవో లు, గ్రామ పంచాయతీలకు మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావును పారి శుధ్యపక్షోత్సవాలు పరిరక్షణ నిమిత్తం ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందన్నారు. పెద్దూరు రావుపల్లి కొత్తపల్లి గ్రామపంచాయతీలకు మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ వంగపండు అఖిల్ నాయుడు, గొట్టివలస, కొత్తూరు, శివ్వాం, గరుగుబిల్లి, గ్రామ పంచాయతీలకు మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, పెదగుడబ, రాయి%శీ%దొరవలస, చినగుడబ, గ్రామ పంచాయతీలకు మండల వ్యవసాయ శాఖ అధికారి టి జ్యోత్స్న, బురద వెంకటాపురం ,వల్లరిగుడబ గ్రామ పంచాయతీలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మిలను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని ఎంపీడీవో పైడితల్లి తెలిపారు. ఈమేరకు ఆయా గ్రామపంచాయతీలకు నియమించిన ప్రత్యేక అధికారులు పారిశుద్ధ్య పక్షోత్సవాలు విజయవంతమయ్యేలా తగు చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు.

## అశోక్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జగదీశ్వరి




**గుమ్మలక్ష్మీపురం, జూలై 15, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రివర్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్ గా నియమితులైన సందర్భంగా మంగళవారం విజయనగరంలోని అశోక్ బంగ్లా వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయనగరం శాసనసభ్యులు అదితి గజపతి రాజుతో కొంతసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీనియర్ నాయకులకు, నిజాయితీ గల నాయకులకు పార్టీలో గుర్తింపు ఉంటుందని, దానికి నిదర్శనం అశోక్ గజపతి రాజు అని అన్నారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర బి.సి సెల్ నాయకులు మరడాన తవిటి నాయుడు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామక్రిష్ణ, జియ్యమ్మవలస ఎంపీపీ బొంగు సురేష్, మండల కన్వీనర్ జోగి భుజంగరావు, కొమరాడ మండల రైతు అధ్యక్షులు బత్తిలి శ్రీను, తదితరులు ఉన్నారు.

## జియ్యమ్మవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన పద్మావతి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 15 (మేజర్ న్యూస్):** జియ్యమ్మవలస మండలకేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల సిఖబడి మరియు జీ.టీ వాడ ప్రాథమిక ఉప ఆరోగ్యం కేంద్రాలను జిల్లా ఒకవైపున ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కేవీఎస్ పద్మావతి మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. అలాగే బొమ్మిక గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ (104 ప్రోగ్రామ్) ఆకస్మికంగా తనిఖీ చేసారు. అన్ని రకముల అవుట్ పేషెంట్లు రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్రమంగా చేయాలని, అబా ఐడిలను క్రియేట్ చేయాలని సూచించారు. అదేవిదంగా మలేరియా జ్వరాల వ్యాప్తి గురించి అడిగి తెలుసుకున్నారు. సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు అన్ని స్కూలు పిల్లలకు నిర్వహించాలని సూచించారు. అనీమియ యాక్షన్ కమిటీ లో భాగంగా రక్తం తక్కువగా ఉన్న గర్భిణీలకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో సూచనలు చేశారు. మరియు గర్భిణీలలో ఎనీమియా కేసులు తగ్గుటకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలో సిబ్బందికి తగు సూచనలు సలాహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ జగదీష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అశోక్‌కు ఎమ్మెల్యే విజయ్ చంద్ర శుభాకాంక్షలు



**పార్వతీపురం, జులై 15, మేజర్ న్యూస్ :** గోవా గవర్నర్ గా నియమితులైన మాజీ కేంద్రమంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూసపాటి అశోక్ గజపతి రాజుకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం ఉదయం విజయనగరంలోని అశోక్ బంగళాలో అశోక్ గజపతిరాజును కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర గారుమాట్లాడుతూ ఉత్తరాంధ్ర రాజకీయ దురంధరుడు, అజాతశత్రువు, ఎలాంటి ఆరోపణలు లేని అశోక్ గజపతి రాజుకు గోవా గవర్నర్ గా నియమితులవ్వడం ఉత్తరాంధ్ర ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. నిజాయితీకి నిలువుటద్దం, అభివృద్ధికి మారుపేరుగా నిలిచే అశోక్ గజపతిరాజుకి స్థాయికి తగ్గ పదవి లభించిందని ఈ పదవిలో ఆయన గొప్పగా రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడించారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## ప్రధాన కార్యాలయాలకే పరిమితమౌతున్న గిరిజన సంక్షేమ అధికారులు: చంద్రశేఖర్



**గుమ్మలక్ష్మీపురం, జులై 15, మేజర్ న్యూస్ :** పాఠశాలలు ప్రారంభమై సుమారు రెండు నెలలు గడుస్తున్నా నేటికీ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఏ పాఠశాలలు సందర్శించే దాఖలాలు కనిపించడం లేదని ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘ అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఇప్పటికే వివిధ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న నలుగురు విద్యార్థులు మృత్యువాత పడ్డారని,అయితే దీనికి ప్రధాన కారణం అధికారుల పర్యవేక్షణ లోపమే నని అన్నారు. ప్రమోషన్లు, డేప్యూటేషన్లు పై పెట్టిన శ్రద్ధ గిరిజన విద్యార్థుల బాగోగులు పై పెట్టకపోవడమే! సీజనల్ వ్యాధులు ప్రబలిస్తున్నా నేపథ్యంలో ప్రతి పాఠశాలల్లో రోజుకు పదులు సంఖ్యలో జ్వరాలు బారిన పడి సిక్ రూములకు పరిమితం అవుతున్నారన్నారు. ఇప్పటికైనా భజన సంక్షేమ శాఖ అధికారులు ఆశ్రమ పాఠశాలలను పర్యవేక్షణ చేయకపోతే మరెన్నో మరణాలు సంభవించే అవకాశాలు ఉన్నాయన్నారు. వీటిపై జిల్లా కలెక్టర్ మరియు ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ వారు దృష్టి సారించాలనీ కోరుచున్నామన్నారు.

## నేడు జరగబోయే గెస్ట్ లెక్చరర్స్ ఇంటర్వ్యూలు వాయిదా.

**గుమ్మలక్ష్మీపురం, జూలై 15 (మేజర్ న్యూస్):** గుమ్మ లక్ష్మీపురం ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో నేడు జరుగబోయే గెస్ట్ లెక్చరర్ ల ఇంటర్వ్యూలను కొన్ని సాంకేతిక కారణాల దృష్ట్యా తాత్కాలికముగా వాయిదా వేస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా. టి.శ్రీవరం తెలిపారు. ఈ ఇంటర్వ్యూ లను తదుపరి ఎప్పుడు నిర్వహిస్తామన్నది పత్రికా ముఖంగా తెలియజేస్తామని చెప్పారు.

## సేవలు అందించే వారికి గుర్తింపు ఉంటుంది: ఏడి




**సీతానగరం జులై 15 మేజర్ న్యూస్:** సేవలు అందించే వారికి గుర్తింపు ఉంటుందని పశు సంవర్ధక శాఖ ఏడి బి.శ్రీనివాసరావు అన్నారు స్థానిక పశు వైద్యశాలలో బదిలీపై వెళ్లిన సిహెచ్ దేని కుమారికి అలాగే మండలంలో వివిధ సచివాలయ పరిధిలో పనిచేసిన బదిలీపై వెళ్తున్న వెటర్నరీ అసిస్టెంట్లకు ఆత్మీయ వీడ్కోలు సభ బలిజిపేట. సీతానగరం రెండు మండలాల పరిధిలో పశు సంవర్ధక శాఖ సిబ్బంది పశువైద్యాధికారి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలు చేసే ప్రతి ఉద్యోగి ప్రజలు మనలను పొందుతారని వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుంది అన్నారు . ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ గణేష్ . చక్రధర్. సంతోష్ కుమార్ తో పాటు సీతానగరం బలిజిపేట మండలకు సంబంధించి పలువురు పశువైద్యాధికారులు. సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టు కు దరఖాస్తులు స్వీకరణ



**మెరక ముడిదాం, జూలై 15 మేజర్ న్యూస్ం** మెరకముడిదాం మం డలంలో గల సోమలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళా శాలలో జూనియర్ లెక్చరర్ గా కెమిస్ట్రీ సబ్జెక్టుకి సంబంధించి అతిథి అధ్యాపకులు గా పనిచేయుటకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 50 శాతం మార్కులు ఉత్తీర్ణత గల వారి నుండి దరఖాస్తులు స్వీకరించబడునని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తులను జూనియర్ కళాశాల సోమలింగాపురం నందు 17-7 -2025 సాయంత్రం 5:00 లోపు అందజేయవలసిందిగా కోరియున్నారు. 18- 7 - 2025 ఉదయం 11 గంటలకు విజయనగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల టౌన్ యందు ఇంటర్వ్యూలు నిర్వహించబడనని తెలిపారు. పదవీ విరమణ పొందిన అధ్యాపకులకు ప్రాధాన్యత ఇవ్వబడునని ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలియజేశారు.

## కౌలు రైతు ఋణ అర్హత పత్రాన్ని రైతుకి అందజేసిన జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్



**సీతానగరం, జూలై 15, మేజర్ న్యూస్:** మండలంలో ఖాశాపేట రైతు సేవా కేంద్రం నందు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్, ఎ. శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎరువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా ఎరువుల కొరత లేదని ప్రతి ఎకరాకు ఎరువు అందించడం జరుగుతుంది. తెలియచేసారు. అక్కడ ఉన్న రైతులకు డి బి టి విధానం ద్వారా డి ఎ పి రైతులకు అందచేశారు. కౌలు రైతు ఋణ అర్హత పత్రాన్ని తేలు తిరుపతి నాయుడు ఖాసాపేట రైతుకు కౌలు కార్డును అందచేశారు. అలాగే కౌలు రైతుకు డి ఏ పి ఎరువును అంద చేసారు. కాలు రైతులు అలానే యజమానులు ఎవ్వరు భయపడవలసిన అవసరం లేదని, ఈ కౌలు కార్డు కేవలం పంట కాలానికి ( 11 నెలలు) సంబంధించినది అని, భూమి హక్కుకు సంబంధం లేదని భూమి యజమానులకు వివరించి ఒక కౌలు కార్డును అందజేశారు. వెంటనే అక్కడ నుండి ప్రతి మంగళ, బుధ వారాల్లో వ్యవసాయ శాఖ నిర్వహించే పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని రైతు తేలు తిరుపతి నాయుడు పొలం కి వెళ్ళి నవధాన్య పచ్చిరొట్ట పంట సాగును పరిశీలించారు. పరిశీలించి ఆ రైతు తేలు తిరుపతి నాయుడు తో మాట్లాడి దాని వల్ల కలిగే ఉపయోగాలు అయిన భూమి సారం పెరగడం, ప్రధాన పొలంలో కలుపు సమస్య తగ్గడం, పశువుల మేతగా ఉపయోగించుకోవచ్చు, కూరగాయలు ఇంటికి ఉపయోగపడుతున్నాయి అని తెలుసుకొని రైతుని అభినంచిందించారు. అలానే పక్కనే ఉన్న నారుమడి నీ కుడా సందర్శించి , రైతులతో మాట్లాడి సాగు నీరు కాలువల ద్వారా సకాలంలో అందించడం జరుగుతుంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె రాబర్ట్ పాల్ గారు మాట్లాడుతూ రైతులకు కావలసిన యూరియా వెంటనే సరఫరా జరుగుతుంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఎం సింగుపురంలో సుపరిపాలనకు తొలి అడుగు



**పాలకొండ, జూలై 15, మేజర్ న్యూస్:** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం 30 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గం బాద్యులు పడాల భూదేవి అన్నారు. మండలం లో ఎం.సింగుపురం పంచాయతీ గ్రామంలో మండల కన్వీనర్ గండి రామినాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జ్ పడాల.భూదేవి పాల్గొని ఇంటింటికి వెళ్లి టీడీపీ ఈ ఏడాదిలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసారు. గ్రామంలో పండుగ వాతావరణంలో సుపరిపాలనకు తొలిఅడుగు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు. ఎఎంసీ వైస్ చైర్మన్ ఎమ్. త్రినాథరావు,అరకు పార్లమెంట్ తెలుగు యువత వి.సుమంత్ నాయుడు, మాజీ సర్పంచ్ అల్లు బుల్లిబాబు, తాడేలా బాలనందం, శ్రీరాములు నాయుడు,తాడేలా శ్రీనివాసరావు, కిమిడి సంగం నాయుడు, గౌరినాయుడు,ఎస్ పొలినాయుదు, మంకు రమేష్ నాయుడు, మంకు శ్రీనివాసరావు, వారాడా,కీర్తి, శంకరరావు జనసేన, సామురోతు. సత్యం నాయుడు, లావేటీ చంద్రం,నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## మంచి నాయకత్వంతో పాఠశాలను నడపాలి



**సీతానగరం, జులై 15 మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు మంచి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని పాఠశాలను ఆదర్శవంతంగా నడపాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. మండలంలో మరిపివలస పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న స్కూల్ లీడర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ శిక్షణా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులకు శిక్షణ వలన కలిగిన ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత పాఠశాలలో ఉపాధ్యాయులు మంచి నాయకులుగా పాఠశాలను నడుపుతూ తల్లిదండ్రులను భాగస్వామ్యం చేసుకుంటూ పాఠశాలలను అభివృద్ధి చేయాలని అన్నారు. బడి ఈడు పిల్లలను అందరినీ బడిలో చేర్పించి, ఎన్రోల్మెంట్ పెంచుతూ విద్యార్థులలో సమగ్ర అభివృద్ధి జరిగే విధంగా చూడాలని ఆయన సూచించారు. విద్య ద్వారా విద్యార్థులు తమ కెరీర్ ను ఉన్నత శ్రేణికి తీసుకు వెళ్ళుటకు అనుగుణంగా కార్యక్రమాలు జరగాలని కలెక్టర్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ చెప్పిన విధంగా ఆల్రౌండ్ డెవలప్మెంట్ ఉండాలన్నారు. మంచి నాయకత్వం వలన విద్యార్థులకు తగు మార్గదర్శకత్వం వహించి సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉందని ఆయన అన్నారు. ఉపాధ్యాయుడు సమాజానికి ఒక మంచి మార్గదర్శి అని, భవిష్యతరాలు తీర్చిదిద్దుటకు గొప్ప యోధుడు ఉపాధ్యాయుడని కలెక్టర్ అభివర్ణించారు. భావి భారత సమాజానికి మంచి నాయకత్వం గల పౌరులు వచ్చుటకు అంకితభావంతో పనిచేయాలని తద్వారా జిల్లా, రాష్ట్రం కీర్తి ప్రతిష్టలు ఇనుప చేయవచ్చని అన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాల్సిన బాధ్యతను కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ టీ తేజేశ్వరరావు, నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి డి దినేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర గొల్లలు ఎస్టీ కులానికి చెందినవారు కాదు

### ఏపీ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలపర్తి శ్రీనివాసరావు

**గుమ్మలక్ష్మీపురం, జూలై 15, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న ఎర్ర గొల్లలు, పూజ గొల్లలు, పెద్దింటి గొల్లలు ఎంత మాత్రమూ ఎస్టీ కులానికి చెందినవారు కాదని, వీరంతా కేవలం బీసీ కులానికి చెందినవారు మాత్రమేనని ఏపీ ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలపర్తి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన విజయవాడ నుంచి ఫోన్లో మాట్లాడుతూ... వీరంతా ఎస్టి గెజిట్ లో లేకుండా ఎస్టి కుల ధ్రువీకరణ పత్రం ఎలా రెవెన్యూ అధికారులు ఇస్తారని అన్నారు. కొంతమంది తెలిసో తెలియకో కొన్ని పార్టీల వారు రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ, కలెక్టరేట్ చుట్టూ తిరుగుతూ ఎర్ర గొల్లలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని అడగడం సమంజసం కాదని అన్నారు. ఇలా చేయడం పట్ల ఏపీ ఎరుకల సేవా సంఘం రాష్ట్ర కార్యవర్గం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. సిపిఎం పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం పార్టీ వారు బాధ్యతతో వ్యవహరించాలి గాని ఈ విషయంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోకూడదని మనవి చేశారు. సోమవారం కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తకు స్పందిస్తూ తాము ఈ ఖండన ఇస్తున్నామని అన్నారు. ఎరుకుల జాతికి ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు, ఒక భాష ఉన్నాయని, ఇవి కుల గోత్రాలపై ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ మేరకు ఇలాంటి బీసీ కులస్తులకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయడంతో నిజమైన ఎరుకల కులస్తులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి గంగు నాయుడు ఎర్రగొల్లల జాతి గురించి పూర్తి వివరాలు తెలుసుకోకుండా ఎస్టీ కుల దృవీకరణ పత్రాలను మంజూరు చేయాలనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎర్ర గొల్లలకు ఇంతకుముందు ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసిన ఎడల అలాంటి ధ్రువపత్రాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో స్థానిక ఎమ్మార్వో పైన ఎస్టీ కమిషన్ ఫిర్యాదు చేస్తామని అన్నారు. అంతేకాకుండా తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త%శీ%గా ఉద్యమిస్తామని ఆయన అన్నారు.

## నేటి నుంచి పారిశుధ్య పక్షోత్సవాలు

### పారిశుధ్యంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, జూలై 15, మేజర్ న్యూస్ :** పారిశుధ్య కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించి, తద్వారా వ్యాధులకు కారణమైతే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ హెచ్చరించారు. నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య పక్షోత్సవ కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా నిర్వహించాలన్నారు. మలేరియా, ఇతర జ్వరాలు ఉండే ప్రాంతాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. అలాగే నీటి నమూణాలను సేకరించి స్వచ్ఛ మైన తాగునీటిని సరఫరా చేయాలని అన్నారు. ప్రతీ రోజు, పక్షం రోజులకు, మూడు మాసాలకు ఒకసారి చేపట్టవలసిన పనులు ఉంటాయని, వాటిని సంబంధిత యాప్ ల నందు నమోదు చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిధులతో కార్యక్రమ పోస్టరును విడుదల చేయించాలని, వీలైతే వారిని భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పక్షోత్సవ సమయంలో తడి, పొడి చెత్తను వేరుచేసి ప్రతీ ఇంటి నుంచి చెత్తను సేకరించి తొలగించాలన్నారు. ఇందుకు అవసరమైన డస్ట్ బిన్లను పంపిణీ చేయాలని సూచించారు. మురుగునీటి కాలువల్లోని పూడికను తీయించి శుభ్రపరచడం, బ్లీచింగ్ వేయడం, తొలగించిన చెత్తను చెత్త సేకరణ కేంద్రాలకు తరలించడం లేదా గ్రామానికి దూరంగా పారవేయడం వంటివి చేపట్టాలని అన్నారు. ఇందుకు అవసరమైన సామాగ్రి, లేబర్, బ్లీచింగ్ తదితర ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అలాగే గ్రామాల్లోని వాటర్ ట్యాంకులను శుభ్ర పరచడం, క్లోరినేషన్ చేయడం, నీటి పరీక్షలు నిర్వహణ, మరమ్మతులకు గురైన పైపులను మార్చడం వంటివి చేపట్టాలని చెప్పారు. గ్రామంలో చేపట్టవలసిన పారిశుధ్యం, తాగునీరు, ఇతర కార్యక్రమాలకు అవసరమైన పనులను గ్రామ కమిటీ తీర్మానంతో సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ వివరించారు. ప్రతీ ఒక్కరూ మరుగు దొడ్లను వినియోగించుకొని బహిరంగ మల విసర్జనకు స్వస్తి పలికేలా గ్రామ ప్రజలను చైతన్యపరచాలని అన్నారు. పారిశుధ్య సిబ్బంది తప్పనిసరిగా యాప్రాన్, గ్లౌజులు, మాస్క ఖచ్చితంగా ధరించాలని అన్నారు. నేలను చదును చేయడం వంటి పనుల్లో డ్వామా క్షేత్ర సహాయక సిబ్బందిని వినియోగించు కోవాలని, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఈ పారిశుధ్య డ్రైవ్ నందు చేపట్టాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, స్వచ్ఛమైన తాగునీరు, అనిమియా కమిటీల నిర్వహణ వంటివి చేపట్టాలని సూచించారు. అపారిశుధ్యం, కలుషిత నీటి వలన మలేరియా, అతిసారం, కలరా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నీటి నిల్వలు లేకుండా సూచించాలని, యాంటీ లార్వా ఆపరేషన్ తప్పనిసరిగా జరగాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో మలాథియన్ స్ప్రే చేయించాలని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడిఓలు, మండల వైద్యాధికారులు తప్పనిసరిగా తమ ప్రాంతంలోని పీహెచ్సీలను సందర్శించి, ఎటువంటి మలేరియా కేసులు లేకుండా చూడాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వెక్టర్ హైజీన్ యాప్ ఖచ్చితంగా వినియోగించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కర రావు, ప్రోగ్రాం అధికారి డా. టి. జగన్మోహనరావు, డ్వామా పథక సంచాలకులు కె.రామచంద్రరావు, ఎంపీడీఓలు,ఈఓ పీఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలు, హౌసింగ్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ తనూజా రాణి దృష్టికి ప్రజా సమస్యలు



**సీతానగరం, జులై 15, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో వైసిపి సీనియర్ నాయకులు ఆర్వీ నివాసం వద్ద మంగళవారం మండల ప్రజా ప్రతినిదులు, నాయకులతో కలిసి మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సారధ్యంలో ఆరుకు పార్లమెంట్ సభ్యులు గుమ్మా తనూజా రాణి సమావేశమైనారు. ఈ సందర్భంగా తమ ప్రాంతానికి వచ్చిన ఎంపీ నీ పూల మాలలు, శాలువాతో సత్కరించడం జరిగినది. అనంతరం ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జోగారావు గ్రామాల వారీ సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులను పరిచయం చేసి వారి గ్రామాలలో ఉన్న సమస్యలు ఎంపీ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆమె దృష్టికి వచ్చిన సమస్యలలో ప్రధానంగా ఆయా గ్రామాల పరిధిలో ప్రజల శ్రేయస్సు దృష్ట్యా, ప్రజల సౌకర్యార్థమై ఇప్పటికే పలు అభివృద్ధి పనులు సిసీ రోడ్లు కాలువలు, అభివృద్ధి భావణాల నిర్మాణం, త్రాగు నీరు, సాగు నీరు సరఫరా వంటి పలు అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగినది అని, అలానే ఇంకొన్ని మధ్యస్థంగా ఉన్నాయని ఐతే వాటికి ఇంతవరకు ప్రభుత్వం నుంచి బిల్లులు మంజూరు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం అని కావున ఎంపీ చొరవ తీసుకుని క్షేత్ర స్థాయిలో గల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం జరిగేలా చూడాలని, అలానే ఎంపీ ల్యాడ్ కింద పనులు మంజూరు చేసి పరిష్కరించాలని కోరుతూ ఆమె దృష్టికి తీసుకు రావడం జరిగింది. నాయకులందరి సమస్యలను సావధానంగా విన్న ఎంపీ తప్పక ఆయా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుంది అని, అలానే పెండింగ్ బిల్లులు అంశంపై ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చొరవతీసుకోవడం జరుగుతుంది అని, అలానే తన ఎంపీ ల్యాడ్ నిధులు నుంచి సర్దుబాటు చేయడం జరుగుతుంది అని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బొంగు చిట్టి రాజు. ముకుంద. గోపాలు. సూర్యనారాయణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ చేయూత నందించాలి




**రామభద్రపురం, జూలై 15( మేజర్. న్యూస్):** దివ్యాంగుల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ చేయూత నందివ్వాలని కమ్యూనిటీ డవలప్మెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ శతపతి అన్నపూర్ణ కోరారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో రెహస్విన్- సీడీసీ ఆధ్వర్యంలో దివ్యాంగుల సంఘ సభ్యులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో తోడ్పాటును అందిస్తుందని, వాటిని వినియోగించుకొని దివ్యాంగులు మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే గతంలో దివ్యాంగ ఎలకు టీడీసీ ఎంతో తోడ్పాటును అందించిందని గుర్తు చేశారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాల్లో ప్రస్తుతం పోటీపడుతున్నారని, వారిని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రతీ ఒక్కరూ కృ షి చేయాలన్నారు. అలాగే దివ్యాంగులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి సభ్యుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగపండు గోపాలనాయుడు, సామాజిక కార్యకర్తలు బొంతలకోటి శంకరరావు, డోకల రవికుమార్, త్రినాథ, దివ్యాంగ సంఘాల ప్రతినిదులు పాల్గొన్నారు.

## వరినారుకు తెగుళ్లు ఆశించకుండా ఉండేలా తగు చర్యలు చేపట్టాలి

### మండల వ్యవసాయ శాఖ అధికారి జోత్స్న



**గరుగుబిల్లి , జూలై 15, మేజర్ న్యూస్:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరినారు మళ్ళుకు తెగుళ్ళు ఆశించకుండా ఉండేలా వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు మేరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాల్సి ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి టి జోత్స్న అన్నారం. మండల పరిధిలోని శివ్వాము గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంను మండల వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించారు.ఈసంద ర్భంగా జరిగిన సమావేశంలో ఏవో జోత్స్న మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో యూరియా, డి ఏ పి, ఎరువులు సిద్ధం చేశామన్నారు.అదే విధంగా అరటి మరియు పత్తి పంటలు పండిస్తున్న రైతులు విధిగా పంటల బీమాను చేయించు కోవాల్సి ఉందని తెలిపారు.వరి పంటకు సంబం ధించి ఆగస్టు 15వ తేదీలోగా పంటల బీమాను చేయించుకోవలసి ఉందని పేర్కొన్నారు.అదే విధంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులు పొలం గట్లపై కంది పంటను వేసుకోవలసి ఉందని తెలిపారు.వరి నారుమల్లుకు సంబంధించి తీసుకో వలసిన సస్యరక్షణ చర్యలపై రైతు లకు తెలియజేశారు.కౌలు రైతులు కౌలు కార్డులను తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు.డి ఆర్ సి అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులు పంటల బీమాను చేయించుకోవలసి ఉందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో నాగావళి కుడికాలువ పరిధిలోని కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపినాయుడు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త స్రవంతి అగ్రికల్చర్ అసిస్టెంట్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి గ్రంథాలయ సమస్యల పరిష్కారానికి కృషి



**బొబ్బిలి, జూలై 15: మేజర్ న్యూస్:** బొబ్బిలి లో ఉన్న గ్రంథాలయం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు ఆయన బొబ్బిలి పట్టణంలో ఉన్న గ్రంథాలయానికి సంబంధించి కొన్ని సమస్యలు ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) దృష్టికి మంగళవారం తీసుకొచ్చారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్ తో కలిసి గ్రంథాలయాన్ని సందర్శించారు. ప్రధానంగా విద్యార్థినులకు వాష్ రూమ్స్ ఏర్పాటు మరియు బోరు బావి నీటి సమస్యను వారు ఎమ్మెల్యే కి వివరించగా, ఆ సమస్యలను గురించి మున్సిపల్ చైర్మన్ తో మాట్లాడి వెంటనే పరిష్కరించేలా చూడాలని కోరారు. అలాగే అధిక ఉష్ణోగ్రత సమయంలో గ్రంథాలయంలో చదువుకునే వారికి సమస్యగా ఉందని తెలుపగా, లిఎమ్మెల్యే తన సొంత నిధులతో ఫాల్ సీలింగ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ అల్లాడ భాస్కరరావు, 5వ వార్డు టీడీపీ నాయకులు శ్రీ వెలగాడ వాసు తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరం గా ఉండాలి: ఎస్పీ మాధవరెడ్డి



**పాలకొండ, జూలై 15, మేజర్ న్యూస్:** మాదకద్రవ్యాల దుష్ప్రభావలు, సైబర్ నేరాలు వల్ల కలిగే అనర్దాలు, మహిళల రక్షణ కొరకు తీసుకొనే చర్యలు పట్ల విద్యార్ధిని,విద్యార్ధులుకు అవగాహన తప్పనిసరి అని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి తెలిపారు. మంగళవారం లిజిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన సంకల్పం కార్యక్రమానికి ముఖ్యాతిదిగా హాజరై అక్కడ చదువుతున్న విద్యార్ధిని,విద్యార్ధులతో జిల్లా ఎస్పీ గారు మమేకమై వారిని సమావేశపరిచి మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను సైబర్ నేరాలు వల్ల జరిగే అనర్ధాలను, మహిళల రక్షణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే శక్తి యాప్ గురించి తెలియజేసి వాటినుంచి ఎలా రక్షణ పొందాలో వివరించి వారిని చైతన్యపరిచాలనే ఉద్దేశంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన "సంకల్పం" కార్యక్రమం ద్వార వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి మాట్లాడుతూ. పోలీస్ పరంగా మత్తుపదర్దాలు, సైబర్ క్రైమ్, మహిళల రక్షణ కొరకు ఏర్పాటు చేసిన శక్తి యాప్ ఈ మూడు అంశాల మీద అవగాహన కల్పిస్తున్నామన్నారు. మత్తుపదార్దల వినియోగం ప్రపంచానికి పెనుసవాలుగా మారిందని, ప్రస్తుత సమాజంలో నేరాలుపరంగా ఈ మధ్యకాలంలో ఎక్కువగా నమోదవుతున్న కేసుల్లో మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు కేసులు ఘననీయంగా పెరిగిపోయినాయి. ముఖ్యంగా యువత సరైనటువంటి మార్గంలో పడకుండా ఎక్కడైనా తప్పు త్రోవ పట్టినట్లయితే అది మీ యొక్క వ్యక్తిగత నష్టమే కాకుండా సమాజానికి కూడా చెడు జరుగుతుంది అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం విద్యార్థులను ఉద్దేశించి నిర్వహించడం జరుగుతుందని. యువత దేశ భవిష్యత్తుకు పునాదిలాంటి వారని, కొన్ని పాశ్చాత్య దేశాలు మత్తు పదార్ధాలు వినియోగానికి అలవాటు పడి దేశ వినాశనానికి పాల్పడ్డారని తెలియజేస్తూ, ఈ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలను మీ యువత ద్వారానే ప్రజలకు, వివరించి వారిలో చైతన్యం తీసుకొని వచ్చి, వారిలో మార్పు తెచ్చి, విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడకుండా మాదక ద్రవ్యాల నిర్మూలనకు వారిలో అవగాహన ముఖ్యమని భావనతో "సంకల్పం", "మాదక ద్రవ్యాలుకు వ్యతిరేకంగా పోరాడుదాం" అనే కార్యక్రమం ద్వార అవగాహనా కల్పిస్తున్నాం అన్నారు. మత్తుపదార్దల వాడకం సరదాగా చేసే పని జీవితాన్ని నాశనం చేస్తుందని గంజాయి సేవించడం వల్ల మెదడు చురుకుగా పని చేస్తుందని తెలియని శక్తి లభిస్తుందని చెప్పి మిమ్మల్ని వాటికి దగ్గర చేస్తుంటారని తెలియజేశారు. డ్రగ్స్ వాడటం వల్ల మన మెదడు మన ఆధీనంలో ఉండదని సమాజంలో పేరు ప్రతిష్టలు కూడా దెబ్బతింటాయని చదువు మీద ఆసక్తి ఉండదని మత్తుపదార్థాలు ఇంకా ఇంకా కావాలని దానివల్ల ఆర్థికంగా ఇబ్బంది పడి డబ్బులు కోసం మనకు తెలుసో తెలియకో నేరాలకు పాల్పడుతుంటామని వాటి వల్ల జీవితం సర్వనాశనం చేసుకుంటూ జైలు పాలు అవ్వాల్సి వస్తుందని తెలియజేశారు. గంజాయి కేసుల్లో కఠిన శిక్షలు ఉంటాయని కూడా తెలియజేశారు. ఈ మధ్యకాలంలో సమాజంలో గంజాయిని చాక్లెట్ల రూపంలో కూడా తయారు చేసి వాటిని అమ్ముతున్నారని, ఈ మధ్యకాలంలో తనికీలలో పట్టుబడ్డాయని తెలియజేసారు. మట్టుపదర్ధాలుకు అలవాటు పడితే తేరుకోవడం కష్టమని వాటి జోలికి వెళ్ళకుండా మీరు, మీ చుట్టుపక్కల వారికీ అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం అందరం డిజిటల్ రంగంలో జీవనం సాగిస్తున్నామని, . సైబర్ క్రైం, సోషల్మీడియా నేరాలు, మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని, , ఉద్యోగాలు ఇప్పిస్తాం అని అత్యాశ చూపడం, బ్యాంకు వాళ్ళమని మరే ఇతర పేరుతో వచ్చే ఫోను కాల్స్ ను నమ్మవద్దని ఒటిపి ,వ్యక్తిగత వివరాలు ఎవ్వరికి తెలియజేయరాదని తెలియజేసారు. ఈ తరహా కాల్స్ వచ్చినపుడు, ఎవరైనా సైబర్ నేరాల వల్ల నగదు పోగొట్టుకున్నప్పుడు భయభ్రాంతులకి లోనవకుండా తక్కువసమయంలో"గోల్డెన్ అవర్" విషయాన్నీ వెంటనే 1930కు లేదా సైబర్ క్రైం పోర్టల్ లో ఫిర్యాదు చేయాలన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల రక్షణ కొరకు అనేక విధాలుగా పాటుపడుతుందని, వారికొరకు ప్రత్యేకంగా శక్తి యాప్ రూపుదిద్దారని, ఈ యాప్ ఉపయోగించి ఎలా రక్షణ పొందాలో అవగాహన కల్పించామని, వారి రక్షనార్థం శక్తి టీమ్స్, కళాశాలలో/స్కూల్స్ లో శక్తి వారియర్ గ్రూప్స్ ఏర్పాటు చేసామని, బాలికలకు చదువుతో పాటు భద్రత ముఖ్యం, శక్తి యాప్ మహిళల రక్షణకు వజ్రాయుధం పేర్కొన్నారు. మీకు తెలిసిన విషయాలను క్షేత్ర స్థాయిలో మీ బంధువులు, స్నేహితులకు, చుట్టుపక్కల వారికీ అవగాహన కల్పించి, డ్రగ్స్ కు అలవాటు పడకుండా, సైబరు మోసాలకు,మహిళల పై అఘాయిత్యాలు జరగకుండా చూడాలని కార్యక్రమానికి హాజరైన విద్యార్ధులకి జిల్లా ఎస్పీ కోరారు. అటువంటివి ఏమైనా మీ దృష్టిలో ఉంటే మాకు సమాచారం అందించాలని ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయితే 1930 కి కాల్ చేయాలని మత్తు పదార్థాలకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిస్తే 1972 కి సమాచారం, మహిళల రక్షణ కొరకు శక్తి యాప్ లేదా 112 సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలకొండ సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ రాంబాబు, పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, పాలకొండ ఎస్సై ప్రయోగమూర్తి, వీరఘట్టం ఎస్సై కళాధర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మమత, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే జగదీశ్వరి



**గరుగుబిల్లి, జూలై 15, మేజర్ న్యూస్:** అభివృద్ధి సంక్షేమమును సమపాలల్లో అందజేసినప్పుడే ఆశించిన ప్రగతి సాధ్యపడుతుందని కురుపాం నియోజకవర్గ శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు.కూటమి ప్రభుత్వ ఏడాది పాలన వి జ య్ా ల ాఎ్ సుపరిపాలనలో తొలిఅడుగు కార్య క్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో మంగళవారం ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే విధంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాలపై సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ పథకాలపై ప్రభుత్వ విప్ జగదీశ్వరి,తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు ఇం టింటి ప్రచారంలో అడిగి తెలుసుకు న్నారు.సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసి న పథకాల గురించి వివరించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమం అనంత రం ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుతోనే అభి వృద్ధి సాధ్యమన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంవత్సర పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని,అదే విధంగా రాబోయే రోజుల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఈరాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సంవత్సరంలో ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకోవడం జరుగుతుం దన్నారు.ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు, రాష్ట్ర ట్రైకార్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య ,తెలుగు దేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తమునాయుడు, మరడాన తవిటినాయుడు,అంబటి తవిటి నాయుడు (రాంబాబు), మరడాన సింహాచలంనాయుడు, ఎడ్ల శ్రీనువాసరావు, బొత్స జగదీష్, వేమల శ్రీనివాసరావు, రావుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు, నగిరెడ్డి సింహాచలంనాయుడు, గుంట్రెడ్డి శ్రీరాములునాయుడు, బోను సత్యన్నారాయణమాస్టారు, బొబ్బిలి శంకరరావు, తదితర నాయ కులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## డాక్టర్ జగన్మోహన్‌కు డిఐఓగా అదనపు బాధ్యతలు



**పార్వతీపురం, జూలై 15, మేజర్ న్యూస్ :** డాక్టర్ టి. జగన్మోహనరావు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు మంగళవారం ఆయనకు అందజేశారు. ప్రస్తుతం డాక్టర్ జగన్మోహనరావు ఆర్బిఎస్కే ఎన్సీడీ జిల్లా ప్రోగ్రాం అధికారిగా కొనసాగుతున్నారు. గత నెల డిఐఓ ఉద్యోగ విరమణ పొందిన తర్వాత ఆ పోస్ట్ ఖాళీగా ఉన్నందున గతంలో డిఐఓ ఇంచార్జిగా జిల్లాలో టీకా కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించిన అనుభవం ఉన్న డాక్టర్ జగన్మోహన్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇదివరకు ఆయన జిల్లా మలేరియా అధికారి, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఇంచార్జిగా కూడా జిల్లాలో చేసియున్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ ఆయనకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సూపరిండెంటెంట్ కామేశ్వరరావు ఉన్నారు.

# నాయకుల రాజకీయాలకు కాలనీవాసులకు తిప్పలు



**చీపురుపల్లి జూలై 15 మేజర్ న్యూస్:** అత్తమీద కోపం... ఎక్కడో చూపించిన చందంగా చీపురుపల్లి పట్టణ రాజకీయాలు మారుతున్నాయి. చీపురుపల్లి పట్టణ శివారులో గత ప్రభుత్వం నిర్మించిన జగనన్న కాలనీకి వేసిన రహదారిని రాజకీయాల కారణంతో రాత్రికిరాత్రి తవ్వేశారు. గత కొన్నేళ్లుగా వాడుకలో ఉన్న రహదారిని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వి శ్రీనివాసరావు తవ్వేసి కాలనీ వాసులకు రాకపోకలు సాగినవ్వకుండా కాలనీలో నిర్బంధించడం పట్ల కాలనీవాసులంతా మంగళవారం సంఘటన స్థలంలో ఆందోళనకు సిద్ధమయ్యారు. ఈ వివాదంలో వైసీపీ నాయకులు జోక్యం చేసుకోవడంతో రాజకీయ రంగు పులుముకుంది. ఈ సంఘటనకు సంబంధించి కాలనీవాసులు కథనం మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా జగనన్న కాలనీ పేరుతో 1400 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించగా సుమారు సగానికి పైగా ఇళ్లు నిర్మించుకొని ప్రస్తుతం కుటుంబాలతో జీవిస్తున్నట్టు వివరించారు. రాజకీయంగా నాయకులు మధ్య ఏవైనా విభేదాలు ఉంటే వారు వారు సరి చేసుకోవాలి గాని కాలనీలో నివాసం ఉంటున్న వారి రహదారిని తవ్వేసి కాలనీవాసులను నిర్బంధించడం ఎంతవరకు సమంజసమని పలువురు ఆరోపించారు. రహదారిని తవ్వి వదిలేయడం వలన రోజూ పాఠశాలకు వెళ్లే పిల్లలు ఇంటికే పరిమితమయ్యారని తెలిపారు. సోమవారం అర్ధరాత్రి సమయంలో రహదారికి ప్రక్లైనర్ తో తవ్వేశారని మహిళలు ఆరోపించారు. ఈ సంఘటనను తెలుసుకున్న స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు, మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీ తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని కాలనీవాసులకు తో చర్చించి అక్కడనుండి సంబంధిత రెవెన్యూ, పోలీస్ అధికారులకు కాలనీవాసులు తరపున జరిగిన ఘోరాన్ని వివరించారు. రహదారి తవ్వించిన సంబంధిత వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రహదారిని తవ్వి వదిలేసిన అదే ప్రోక్లైనర్ తో రహదారికి ఏర్పడిన గుండ్లను పూడ్చించారు. తనకు జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు రహదారికి గండ్లు పెట్టమని చెప్పినట్టు ఈ సందర్భంగా ప్రక్లైన ఓనర్ స్థానికులకు తెలిపారు. అనంతరం రెవెన్యూ పోలీస్ అధికారులకు ఫిర్యాదులు అందజేస్తామని ఈ సందర్భంగా కాలనీవాసులు తెలిపారు. కాగా వి శ్రీనివాసరావు చెందిన కొంత స్థలంలో కాలనీ నిర్మాణం జరిగిందని, దానికి సంబంధించిన భూసేకరణ సొమ్ము తనకు ముట్టలేదన్న కారణంతోనే ఈ విధంగా రహదారిని తవ్వేసి ఉంటారని స్థానికులు చెబుతున్నారు. ఏదేమైనా రహదారి తవ్వడంలో రాజకీయ కారణాలు కూడా లేకపోలేదని స్థానికులు పేర్కొంటున్నారు.

## ఆంధ్రప్రదేశ్.గ్రామీణ బ్యాంకు ద్వారా బీమా పథకాలకు అవకాశం




**రామభద్రపురం, జూలై 15 మేజర్ న్యూస్:** ఏపీ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు ప్రధానమంత్రి జన సురక్ష బీమా ప్రయోజనాలు కల్పించడానికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఆరికతోట బ్రాంచి మేనేజర్ శ్రీనుబాబు తెలిపారు. మంగళవారం పాతరేగ గ్రామంలో దీనిపై క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సమావేశంలో మేనేజర్ మాట్లాడుతూ అతి తక్కువ వార్షిక ప్రీమియంతో సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోకుండా కుటుంబానికి ఆర్థిక భరోసా కలిగించేందుకు ఈ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలలో ప్రతి ఖాతాదారుడు చేరాలన్నారు. 18 నుంచి 50ఏళ్లవారు సీఎం జీవన జ్యోతికి, 70 సంవత్సరాల వరకు పీఎం సురక్ష పథకాల్లో చేరవచ్చునన్నారు. అలాగే అన్ని రకాల వ్యవసాయ రుణాలు, మహిళా సంఘాలకు చెందిన రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నావ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ ప్రతినిధి గొట్టాపు .పైడుపునాయుడు సి యస్.పి ఈదిబిల్లి  సుజాత గ్రామ పెద్దలు, డోక్రా.మహిళాలు ప్రజలు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలి



**చీపురుపల్లి జూలై 15 మేజర్ న్యూస్:** మండలంలోని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని జడ్పీ సీఈఓ బీవీ సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మండలంలోని అలజంగి, ఆర్థివలస, విశ్వనాథపురం, ఎలకలపేట గ్రామాల్లో మండల అధికారులు తో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. నాలుగు గ్రామాల్లో తాగునీటి ట్యాంకులు శుభ్రపరచిన తేదీలు, తడి పొడి చెత్త సేకరణ, కాలువలు నిర్వహణ పనులు పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వాస్తవాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త సంపద తయారీ కేంద్రం నిర్వహణ తీరును పరిశీలించారు. గ్రామాల్లో ఎటువంటి అంటువ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈయన తో పాటు చీపురుపల్లి డి ఎల్ డి ఓ హేమ సుందర్, ఎంపిడివో సురేష్, సచివాలయ సిబ్బంది  ఉన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం లక్ష్యం



**చీపురుపల్లి జూలై 15 మేజర్ న్యూస్:** అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, కూటమి ప్రభుత్వం హయంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు అన్నారు. పట్టణంలోని హడ్కో కాలనీ, లావేరు రోడ్, బూత్ నెంబర్ 137లో మాజీ వార్డ్ సభ్యులు పట్నాన ఈశ్వరరావ్ ఆధ్వర్యంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో  కాలనీ మహిళలు, టీడీపీ నాయకులు వివేక్, శనపతి శంకర్, చిలుకూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ వాలిడేషన్ ఎమెండ్ మెంట్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి




**విజయనగరం టౌన్,జూలై 15, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పింఛన్ దారులకు నష్టం కలిగించే పెన్షన్ వాలిడేషన్ ఎమెండ్ మెంట్  ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దింటి అప్పారావు డిమాండ్ చేశారు.. అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ పింఛన్ దార్ల సంఘం పిలుపు మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ పింఛన్ దార్లు నినాదాలు చేశారు. ఈ బిల్లు వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు కే కాకుండా ప్రభుత్వ పింఛన్ దార్ల కు నష్టం జరుగుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర వెంటనే ఎనిమిదవ పే కమిషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగులు, పింఛన్ దార్ల కు ఐదేళ్ల కు ఒక సారి రివిజన్ అందించి బకాయి పడిన డి ఎ డి ఆర్ లను చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో సమగ్ర ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని, ఎన్ పి ఎస్, యుపిసి విధానాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కు రాష్ట్ర ప్రభుత్వ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శొంఠి కామేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నారాయణ, కోశాధికారి సూర్య నారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ వి ఎస్ ఆర్ నాయుడు, సలహా దారులు భోగారావు పరుశురాం , దామరాజు శంకరం, లక్ష్మణరావు, నరసింహ రావు, కమల కుమారి, తదితరులు, పింఛన్ దార్లు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సంధ్యారాణి





**మెంటాడ, జూలై 15, మేజర్ న్యూస్:** మెంటాడమండలం కొండలిగలవలస  జయతిగ్రామంలో  మంగళవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో గిరిజన మరియు శిశుసంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు.  సుపరిపాలనలో తొలి అడుగు  కార్యక్రమంలో పాల్గొని  ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు.. ఎన్నికల సమయంలో తమ పార్టీ ఇచ్చిన హామీలను కొన్ని అమలు చేశామని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పది రోజులు లోఅన్నదాతలి సుఖీభవలి కూడా అందిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండలం పార్టీ అధ్యక్షులు చాలుమూరి వెంకట రావు, సీనియర్ నాయకులు గెద్ద అన్న వరం, జనసేన నాయకులు రాజ శేఖర్,గుమ్మండి సిహంచలం మాజీ ఎంపిటిసి మన్నిపూరి రామచంద్ర, సతివాడ నారయణ రావు మండల నాయకులు  తదితరులు పాల్గొన్నారు

## సేవలకు గుర్తింపు..... కోట గౌరికి పిఏసిఎస్ పదవిని కట్టబెట్టిన అధిష్టానం



**గరుగుబిల్లి, జులై 15, మేజర్ న్యూస్:** సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన,ఆది నుంచి పార్టీనే నమ్ము కుంటూ వస్తున్న...అదే విధంగా పార్టీకి చేసిన సేవలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం" కోట" కుటుంబానికి రావివలస ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్ష పదవిని కట్టబెట్టింది.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి స్వర్గీయ కోట జోగినాయుడు (రవి)కుటుంబం తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో తమవంతు చురుగ్గా పాల్గొనడంతో అధిష్టానం మన్ననలు పొందడంతోపాటు పార్టీలో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు.ఈ నేపద్యంలోనే రావివలస ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్య క్షులు కోట గౌరిని నియమించాలని పేర్కొంటూ కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అధిష్టానంకు సిఫార్సు చేశారు.కురుపాం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి సిఫార్సు మేరకు కోట గౌరిని రావివలస ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్య క్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులతో పాటు సభ్యులు త్వరలోనే ప్రమాణ స్వీకా రం చేయనున్నారు.

## రావివలసలో ఘనంగా వారాల పండుగ



**గరుగుబిల్లి, జూలై15, మేజర్ న్యూస్:** మండల  పరిధిలోని రావి వలస గ్రామంలో మంగళవారం దేశతల్లి, చింతలపోలమ్మ అమ్మ వారు వారాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారి ఘటాలను మేళ తాళాలతో  గ్రామంలోని ఆయా వీధులలో భారీగా ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి ఘటాలు ఊరేగింపు  సమయంలో భక్తులు పెద్ద సంఖ్యలో  పాల్గొని  ప్రత్యేక పూజలు జరిపారు. మంగళవారాలు సందర్భముగా  అమ్మవారి ఘటాలు ఊరేగింపు  నిర్వహించిన సమ యంలో అరకు పార్లమెంట్ తెలుగు యువత ఉపా ధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్), భక్తులు, బంధు వులు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా ప్రతి  సంవత్సరం వరి పంట దమ్ములు  ప్రారంభమయ్యే ముందు  మంగళ వారాలు  పండుగను నిర్వహించు కోవడం ఆనవాయితీగా  వస్తుందని  పలువురు తెలిపారు.గ్రామంలోని  ఆయా  వీధులలో అమ్మవారి  ఘటాలు ఊరేగింపు అనంతరం  గ్రామం సమీపంలోని అమ్మవారి గుడి  వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించుకు న్నారు.

## పాఠశాలలు విడిచి పెడితే చాలు ప్రయాణీకుల గుండే గుభేల్



**బొబ్బిలి, జూలై 15: మేజర్ న్యూస్:** పాఠశాలలు విడిచి పెడితే చాలు ప్రయాణీకుల గుండే గుబేల్. పట్టణం లోని శ్వేతా చలపతి పాఠశాల, అభ్యుదయ పాఠశాల ప్రక్క ప్రక్కనే ఉన్నాయి. ఉదయం స్కూలు పిల్లలు పాఠశాలకు వెళ్ళేటప్పుడు ట్రాఫిక్ జామ్ అవుతుంది. అలాగే సాయింత్రం విడిచి పెట్టేటప్పుడు ట్రాఫిక్ జామ్ అవుతుంది. దీంతో వాహనాలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కనీసం పాఠశాలు విడిచి పెట్టేటప్పుడు అరగంట సేపు సమయం పాటిస్తే మంచిది అని ప్రజలు కోరుతున్నారు. దీనిపై పట్టణ సిఐ గారు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఏపీ కానిస్టేబుల్ ఎగ్జామ్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు

## - గండి నానాజీకి సన్మానించిన వైసిపి నాయకులు



**అచ్యుతాపురం, జూలై 15, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం దొప్పెర్ల గ్రామం నుంచి ఒక వెలుగు వ్యక్తి వెలిసాడు. ఆ కుటుంబం కలలు కన్నా కష్టాలే ఎక్కువ. తండ్రి అయ్యబాబు, తల్లి జయమ్మ - ఇద్దరూ వ్యవసాయ కూలీగా పని చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొచ్చారు. పొద్దున్నే కూలికి వెళ్లి, సాయంత్రం అలసిన కాళ్లతో ఇంటికి తిరిగొచ్చే తల్లిదండ్రులు... తాము చదవలేకపోయినా, తమ కొడుకు చదివి ఎదగాలన్న ఆశతోనే బ్రతికారు. ఆ ఆశకి ఇప్పుడు వెలుగులు వచ్చాయి.

తమ కుమారుడు గండి నానాజీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కానిస్టేబుల్ ఎగ్జామ్‌లో 200కి 168 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించాడు. ఇది కేవలం ఒక వ్యక్తిగత విజయం కాదు %-% ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన అసాధారణ గౌరవం. కరెంట్ కోతల మధ్య, నిద్ర త్యాగం చేస్తూ, రాత్రిళ్లు వెలిగిన దీపం కింద పుస్తకాలు తెరిచి చదివిన ప్రయత్నానికి ఇది ఫలితం. తల్లిదండ్రుల చెమటను విజయమయమైన ఫలితంగా మార్చిన ఘనత నానాజీదే. ఈ సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. వైఎస్ఆర్సీపీ గ్రామ అధ్యక్షుడు బండారి రమణ, మండల నాయకులు నడిపిండి శేఖర్, యువత అధ్యక్షుడు గంగోలి శీను కలిసి నానాజీని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు."అమ్మ నాన్న కన్నీళ్లకే ఓ నిజమైన విలువ దక్కింది. ఇది మా కుటుంబానిదే కాదు, మా ఊరి గర్వం!" అంటూ నానాజీ భావోద్వేగానికి లోనయ్యాడు.

# నైపుణ్యమే భవిష్యత్‌ను నడిపే దీపం

## - దేవరాపల్లి కేజీబీవీ పాఠశాలలో ప్రపంచ నైపుణ్య దినోత్సవ వేడుకలు




**దేవరపల్లి, జూలై 15, మేజర్‌న్యూస్:** గ్రామీణ యువతకు నైపుణ్యం అలంకారంగా కాక, ఆధారంగా మారాలన్న సంకల్పంతో ప్రపంచ నైపుణ్య దినోత్సవం సందర్భంగా దేవరాపల్లి మండలంలోని బేతపూడి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం బహుళ కార్యాచరణలతో నిండిన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సౌందర్య శిక్షణ నైపుణ్యంలో అభ్యసిస్తున్న బాలికలు తమ కలల ప్రపంచాన్ని చిత్రాలుగా మార్చగా, నైపుణ్యం వలన జీవనోపాధి పొందవచ్చని స్పష్టంగా వెల్లడించారు. భవిష్యత్తుకు వృత్తివిద్యా కోర్సులు బాసటగా నిలుస్తాయనే సందేశంతో విద్యార్థినులు ప్రదర్శించిన ప్లకార్డులు ఆకట్టుకున్నాయి.క్విజ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, విజేతలకు పాఠశాల ప్రత్యేక అధికారిణి సి.హెచ్. భువనమాధురి చేతులుమీదగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నైపుణ్యం పొందిన బాలిక ఎవరి పైన ఆధారపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న వృత్తి విద్యా శిక్షణ విద్యార్థులకు జీవిత మార్గాన్ని ఏర్పరుస్తోందని అభిప్రాయపడ్డారు. తెలుగు ఉపాధ్యాయిని దేవి వృత్తి విద్యా శిక్షణ ప్రాముఖ్యతను వివరించారు.

# రెగ్యులర్ ఎంఈఓ లేక ఉపాధ్యాయుల వేతనాలు ఆలస్యం



**రావికమతం, జూలై 15, మేజర్‌న్యూస్:** రెగ్యులర్ ఎంఈఓ లేక ఉపాధ్యాయుల వేతనాలు మంజూరులోజాప్యం అవుతుందని యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు గెంజి నాగేశ్వరరావు పి అప్పారావు, లు మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఎంఈఓ నర్సీపట్నం హైస్కూల్లో ఉపాధ్యాయుడుగా, నర్సీపట్నం ఎంఈఓ గా, రావికమతం మండలం ఎంఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని చెప్పారు. సింగిల్ టీచర్ల పాఠశాల ల ఉపాధ్యాయుల సెలవులు, ఎంఈఓ సిఫార్సులతో ముడిపడి ఉన్న ఇతర సమస్యలకు ఇక్కడ నుంచి నర్సీపట్నం వెళ్లాల్సి ఉందన్నారు.జూన్ నెలకి సంబంధించి మండలానికి చెందిన 36 మంది ఉపాధ్యాయులకు వేతనాలు మంజూరు ఆలస్యమైందని వివరించారు ఈ కారణంగా మండలానికి రెగ్యులర్ ఎంఈఓ ను నియమించాలని వీరు డిమాండ్ చేశారు.

# సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



**అచ్యుతాపురం, జులై 15, మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం భోగాపురం ,చోడపల్లి గ్రామంలో పాల్గొన్న లిరాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ మండల అధ్యక్షులు పీలా తులసిరాం,మండల ఉపాధ్యక్షులు దేశంశెట్టి వెంకటరమణ,మండల కార్యదర్శిలు పుర్రె శ్రీను,బండి సూరిబాబు, లాలం రాము, ఐటిడిపి ఇంచార్జ్ పతివాడ చిన్నయ్య నాయుడు,గ్రామ శాఖ అధ్యక్షులు ధర్మిరెడ్డి నాయుడు బాబు, చోడపల్లి టిడిపి గ్రామ అధ్యక్షులు కర్రి రమణ, లాలం రమణ,లాలం నాగేశ్వరావు,రాజాన రాము నాయుడు,కాళ్ళ రాజబాబు, లాలం ప్రసాద్,కాకి శ్రీను,అల్లు దేముడు,పిల్లి సూరి అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

# ఆదాని స్మార్ట్ మీటర్ ఇంటికి పెట్టొద్దు

## విద్యుత్ చార్జీలు తగ్గించాలి సిపిఎం డిమాండ్



**అచ్యుతాపురం, జులై 15, మేజర్‌న్యూస్:** స్మార్ట్ మీటర్ వద్దు, విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని కోరుతూ పూడిమడక గ్రామంలో స్మార్ట్ మీటర్లు తో ప్రజలు ఏ విధంగా నష్టపోతారని వీధుల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్. రాము పూడిమడక శాఖ కార్యదర్శి చేపల. తాతియ్యలు మాట్లాడుతూ విద్యుత్ బారాలు తగ్గిస్తామని ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది కానీ ఈ సంవత్సరంలో 15,485కోట్ల రూపాయలు సద్దుబాటు చార్జీలను అదనంగా మోపారు మొత్తం నాలుగు రకాల సర్దుబాటు చార్జీలను వసూలు చేస్తున్నారు దీంతో బిల్లులు అధికంగా వస్తున్నాయి స్మార్ట్ మీటర్ బిగించిన అనంతరం షాపులు లకు పదిరెట్లు చార్జీలు పెరిగాయి స్మార్ట్ మీటర్లకు అయ్యే ఖర్చు 17000 రూపాయలు ప్రజల నుండి వసూలు చేస్తారు అధిక విద్యుత్ వినియోగించే సమయాల్లో పగలు ఒక రేటు రాత్రి ఒక రేటు వసూలు చేసి మరింత దోపిడీకి గురవుతారు ఇటువంటి విద్యుత్ బారాలకి వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే బిగించకుండా తిరగబడాలని పాత మీటర్లనే కొనసాగించాలని గృహాలకు స్మార్ట్ మీటర్ పెట్టొద్దని పెట్టిన మీటర్ల ను తొలగించాలని సర్దుబాటు చార్జీలు పూర్తిగా రద్దుచేసి కరెంటు బిల్లు తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కుంద్రపు. సోమనాయుడు, చోడిపల్లి. అప్పారావు, చింతకాయల. శివాజీ మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

**రావికమతం, జూలై 15, మేజర్‌న్యూస్:** మండలంలో గర్నికం తిరుమల ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న దుర్గా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో మంగళవారం అగ్నిప్రమాదం తోటి చేస్తుంది. సకాలంలో సిబ్బంది కలుగు చేసుకొని మంటలు అదుపు చేయడంతో భారీ ప్రమాదం తప్పింది. గ్యాస్ స్టవ్ నుంచి సిలిండర్ కలుపుతున్న పైపు లో గ్యాస్ లీక్ అయి మంటలు చెలరేగాయి . ఫుడ్ సెంటర్కు సమీపంలో ఉన్న అగ్నిమాపక కేంద్ర సిబ్బంది సమాచారం తెలిసి మంటలు ఆర్పే యంత్రం తో సంఘటన స్థలం చేరుకొని మంటలు అదుపు చేశారు. దీంతో సెంటర్లో ఉన్న పాత్రలు మాత్రమే కాలిపోయాయి.

# పలు గ్రామాల్లో పశువులకు వ్యాక్సినేషన్



**దేవరాపల్లి, జులై 15, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎం.అలమండ, దేవరాపల్లి గ్రామాల్లో పశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని గురువారం థైలీరియా వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. గోమరులు కుట్టడం వల్ల వచ్చే థైలీరియా వ్యాధి పశువులకు తీవ్రమైన జ్వరం, నీరసంతో పాల దిగుబడి గణనీయంగా తగ్గుతుందని పశు వైద్యాధికారిణి గాయత్రీ దేవి తెలిపారు. ముఖ్యంగా సంకరజాతి ఆవుల్లో ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తున్న నేపథ్యంలో వాటికి ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేశామన్నారు.

# కొప్పాకలో ఘనంగా పైడిమాంబ పండగ



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 15, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ 84 వ వార్డు కొండ కొప్పాక గ్రామంలో ఉన్న పైడితల్లి అమ్మవారుని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ గౌరవ అధ్యక్షులు బత్తిన శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ బోయిన మురళిలు ఎమ్మెల్యే రామకృష్ణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేబోలు దుర్గాప్రసాద్ ,ఈత గోపి ,పొలిమేర బాలాజీ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అవాస్తవాలను, వాస్తవాలుగా నిరూపించటం వైసిపికే సాధ్యం

## - నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో టీడీపీ నగర నాయకులు




**శ్రీకాకుళం, జూలై 15, మేజర్‌న్యూస్:** అవాస్తవాలను, వాస్తవాలుగా చిత్రీకరించటం, నిరూపించటం ఒక్క వైసిపికె సాధ్యమని, అది వెన్నతో పెట్టిన విద్యని, శ్రీకాకుళం నియోజకవర్గ టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో టీడీపీ నగర నాయకులు తెలిపారు. స్థానిక ఎనభై అడుగుల కూడలి దారిలోగల టీడీపీ పార్టీ కార్యాలయంలో నగర, రూరల్ మండల స్థాయి, గార టీడీపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ పై చేసిన ఆరోపణలు అవాస్తవమని, ఆయన విజన్, అభివృద్ధిని, ప్రజాభిమానంను చూసి, తట్టుకోలేక ఆరోపణలు చేయటం సరికాదన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని చూడలేక శంకర్ పై బురదజల్లి, రెచ్చగొడుతున్నారని, బెదరని, పట్టించుకోని శంకర్ వాటన్నిటికి దూరంగా ఉంటూ ప్రజాసేవలో నిమగ్నమౌతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలతోనే ఎమ్మెల్యే శంకర్ ప్రజాభిమానాలు పొందారని, మొన్న జరిగిన వైసిపి సమావేశంలో నగర నాయకులు ఇది కూటమి ప్రభుత్వం కాదని అనటం హాస్యాస్పదమని, అదే కూటమిపై నమ్మకంతో ప్రజలు ఓట్లు వేసి గెలిపించారన్న విషయం వైసిపి శ్రీకాకుళం నాయకులు మరిచిపోయారన్నారు. అందులోనూ ఏభై వేల మెజారిటీతో గెలుపొంది ప్రజాభిమానం పొందారని మాజీ కౌన్సెలర్ పాండ్రంకి. శంకర్ అన్నారు. వాస్తవాలేంటో, అవాస్తవాలేంటో ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలకోసం పరితపించే వ్యక్తి శంకర్ అని, రెండు సంవత్సరాల పాటు అన్న క్యాంటీన్ నడిపిన చరిత్ర ఎమ్మెల్యే శంకరన్నదని రూరల్ మండలాధ్యక్షులు మూకళ్ళ.శ్రీనివాస్ అన్నారు. ప్రజా దర్బార్ పేరుతో ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించి, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడని, గడిచినఏడాదిలో నిద్రలేని రాత్రులు ఎన్నో గడిపారని, ఎప్పుడు చూసినా ప్రజలవద్దకు వెళ్ళి, సమస్యలను తెలుసుకునేవారని నగర అధ్యక్షులు మాదారపు. వెంకటేష్ అన్నారు. టిడిపి సీనియర్ నాయకులు గొండు.మూర్తి మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ విలువలు కలిగిన వ్యక్తని, కూటమి ప్రభుత్వం ఎప్పుడు కూడా ప్రజా సంక్షేయమే ధ్యేయంగా పనిచేస్తుందని, అటువంటి కూటమి ప్రభుత్వంలో మన నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపిస్తున్న నాయకుడు పై విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. టీడీపీలో కొంత మంది వ్యతిరేక వర్గం ఎమ్మెల్యే శంకర్ పై బురద జల్లుతున్నారని అటువంటి వారిపై పార్టీ క్రమ శిక్షణా చర్యలు తప్పవని, కూటమి ప్రభుత్వం, ప్రజాప్రభుత్వమని, టీడీపీ శింతు. సుధాకర్ అన్నారు. బిఆర్ఆర్. వంశధార ప్రాజెక్ట్ గత టీడీపీ హయాంలో ప్రభుత్వం చేసిన ఖర్చు ఒక వెయ్యి, రెండు వందల పదమూడు కోట్లని, వైసిపి హయాంలో కేవలం రెండు వందల ముప్పైమూడు కోట్లు పెట్టి, ఈ రోజు వైసిపి, వంశధార ప్రాజెక్ట్ కోసం మాట్లాడటం విడ్డూరమన్నారు.

ఈ సమావేశంలో రూరల్ మండల టీడీపీ నాయకులు, నగర నాయకులు, బిసి సెల్ అధ్యక్షులు ఉంగటి . రమణ మూర్తి, రమణ మాదిగ, చిట్టి. నాగభూషణ్, పెద్దబాబు, కావాలి సుశీల, మైలపల్లి. నరసింహ మూర్తి, అంబటి లక్ష్మి రాజ్యం, అంధవరపు. సంతోష్, కళ్యాణ్, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ లెక్చరర్స్ ఎంపిక పరీక్షలు ప్రారంభం..

## - పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన డీఆర్ఓ వెంకటేశ్వరరావు



**నరసన్నపేట, జూలై 15, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నిర్వహిస్తున్న లెక్చరర్ పోస్టుల రాత పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా మూడు నోటిఫికేషన్ల ద్వారా వివిధ లెక్చరర్ పోస్టుల భర్తీకి ఈ పరీక్షలు జరుగుతున్నాయి. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోని కోర్ టెక్నాలజీస్ పరీక్షా కేంద్రంలో ఉదయం 8 గంటలకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష ప్రారంభమైంది. పరీక్షా కేంద్రాన్ని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు పరిశీలించగా, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరపున అసిస్టెంట్ సెక్రటరీ ఏ. కృష్ణవేణి, సెక్షన్ అధికారి ఎం. అమ్మాజీ కూడా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు కేంద్రంలో ఏర్పాటు చేసిన సాంకేతిక సదుపాయాలు, సీసీ కెమెరా పర్యవేక్షణ, అభ్యర్థుల బయోమెట్రిక్ ధ్రువీకరణ వంటి అంశాలను పరిశీలించారు. మంగళవారం నిర్వహించిన పరీక్షకు మొత్తం 148 మంది అభ్యర్థులు హాజరవ్వాల్సి ఉండగా, అందులో 95 మంది హాజరయ్యారు, 53 మంది గైర్హాజరయ్యారు. అధికారులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరగేలా పకడ్బందీ చర్యలు చేపట్టినట్టు తెలిపారు. పరీక్షలు ఈ నెల 23వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

## శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్న

# డాక్టర్ డివిజి శంకరరావు దంపతులు



**శ్రీకాకుళం, జూలై 15, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన కమీషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్నారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

# గరిమెళ్ళ రచనలు పాఠ్యాంశాలుగా చేర్చాలి..



పోలాకి : జూలై 15 మేజర్ న్యూస్ :ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ప్రజాకవి స్వర్గీయ గరిమెళ్ళ సత్యనారాయణ రచనలు నేటి తరానికి తెలిసే విధంగా పాఠ్యాంశాలుగా చేర్చాలని గరిమెళ్ళ మెమోరియల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బాడాన రాజు కోరారు. గరిమెళ్ళ సత్యనారాయణ 132వ జయంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన ప్రియాగ్రహారంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాడాన రాజు మాట్లాడుతూ జాతి మరిచిపోయిన జాతిరత్నం గరిమెళ్ళ సత్యనారాయణ అని, ఆయన జయంతి వర్ధంతులు ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఆరవ తరగతి తెలుగు పాఠ్య పుస్తకంలో గరిమెళ్ళ రచించిన మాకొద్దీ తెల్ల దొరతనం గేయం పాఠ్యాంశంగా చేర్చడం గర్వకారణం అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్. ధనుంజయ రావు మాట్లాడుతూ గరిమెళ్ళ పేరిట గల చారిత్రిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పంచాయతీ మాజీ సర్పంచ్ లావేటి కృష్ణ మాట్లాడుతూ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రగతి సాహితీ సమాఖ్య అధ్యక్షులు ఇలపండగణపతి రావు పాడిన మాకొద్దీ తెల్ల దొరతనం అను గేయం అందరిని ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో గరిమెళ్ళ మెమోరియల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బాడాన రాజు, మాజీ సర్పంచ్ లావేటి కృష్ణారావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. విశ్వేశ్వరరావు, ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ధనుంజయరావు, ప్రగతి సాహితీ సమాఖ్య అధ్యక్షులు ఇలపండ గణపతి రావు, ఉపాధ్యాయులు శాంతి స్వరూప్, మల్లి బాబు, అసిరి నాయుడు, గౌరీ శంకర్, దుర్గారావు, రామారావు, మోహన్ రావు, నరసింహ నరసింహమూర్తి, సుజాత తదితరులు పాల్గొన్నారు

## మాడుగుల మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా
# బంధం అప్పలరాజు



దేవరాపల్లి, జులై 15, మేజర్‌న్యూస్: స్థానిక టీడీపీ పార్టీ యువ నాయకులు దేవరాపల్లి గ్రామానికి చెందిన బంధం అప్పలరాజు మాడుగుల నియోజకవర్గం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియామకం అయ్యారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి , మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకట రమణ ,మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు లకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంధం అప్పలరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## తొలి అడుగు ఇంటింటా ప్రచారం



కశింకోట, జులై 15, మేజర్‌న్యూస్: మండలంలోని బయ్యవరం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియోజవర్గం ఇంచార్జ్ పీల గోవింద సత్యనారాయణ ఆదేశాలతో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం మంగళవారం నిర్వహించారు.తెలుగుదేశం నాయకులు. ఈ సందర్భంగా టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాబర్ గడపగడపకు తమ నాయకులతో తిరుగుతూ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు సభూతో నభవిష్యత్ అనే విధంగా ప్రభుత్వం నిర్వహిస్తుంది అన్నారు. పెన్షన్ 4000 రూపాయలు అలాగే ఉచిత గ్యాస్ పంపిణీ తల్లికి వందనం, అన్నా క్యాంటీన్,రోడ్లు గ్రామంలో మౌలిక సదుపాయాలు కోసం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు సీరం వెంకటలక్ష్మి,గ్రామ పార్టీ అధ్యక్షులు సిద్ది రెడ్డి ప్రసాద్, మండల నాయకులు మేడిశెట్టి నాగరామ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రమేష్ బాబును కలిసిన
## దాసరి సూర్యప్రకాశ్ రావు



సబ్బవరం, జులై 15, మేజర్‌న్యూస్: మంగళవారం పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన సబ్బవరం మండలం దామోదర సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ దాసరి సూర్యప్రకాశ్ రావు.

## పారిశుధ్య పనులు స్వయంగా
# పర్యవేక్షించిన అధికారులు



రావికమతం, జులై 15, మేజర్‌న్యూస్: మండలంలో చీమలపాడు, జెడ్. కొత్తపట్నం గ్రామాలలో పారిశుధ్య పనులు ఎండిఓ వెంకన్నబాబు డిప్యూటీ ఎండిఓ సీతారామ స్వాములు మంగళవారం గ్రామాలకు వెళ్లి స్వయంగా పర్యవేక్షించారు. ఈ పంచాయతీలలో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించలేదని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఐవిఆర్ఎస్ సర్వేలో ప్రజలు ఫిర్యాదు చేశారు . ఈ మేరకు ఇరువురు అధికారులు ఈ పంచాయతీలను సందర్శించి ఇంటింటికి వెళ్లి పారిశుద్ధ్య కార్మికుల పనితీరుపై ఆరా తీశారు. ఇంటింటికి వచ్చి చెత్తను తీసుకుంటున్నది లేనిది ప్రశ్నించారు. గ్రామస్తుల నుంచి సంతృప్తికరమైన సమాధానం రావడంతో గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే జెడ్. కొత్తపట్నం పంచాయతీ సంపద తయారీ కేంద్రంలో ఉన్న వర్మీ కంపోస్ట్ ఎరువును రైతులకు విక్రయించారు.

## మేడివాడలో శుక్రవారం
# విద్యుత్ సరఫరా నిలిపివేత



రావికమతం జులై 15 మేజర్ న్యూస్ : మండలంలో మేడివాడ పి. పొన్నవోలు పంచాయతీల లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామని ఈపీడీసీఎల్ నర్సీపట్నం అప్పారావు మంగళవారం తెలిపారు. మేడివాడ గ్రామంలో లో వోల్టేజీ నివారణకు అదనపు విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ అమర్చుటకు శుక్రవారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని చెప్పారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మండల తెలుగు యువత
# అధ్యక్షుడిగా గొల్లపల్లి నాగు



పాయకరావుపేట, జులై 15, మేజర్‌న్యూస్: రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు మేరకు పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు,మండల అధ్యక్షుడు చించలపు పద్మ,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాలు బాబు,మాజీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,గొర్రెల రాజబాబు ఆధ్వర్యంలో మండల తెలుగు యువత అధ్యక్షుడిగా గొల్లపల్లి నాగు ను నియమిస్తున్నట్లు ప్రకటించారు.క్లస్టర్ ఇన్చార్జిలుగా వంకా రమణ,దేవవరపు ఆనంద్ ను నియమించారు.ఈ కార్యక్రమంలో కంకిపాటి వెంకటేశ్వరరావు,బొంది కాశీ విశ్వనాథ్, పెదిరెడ్డి శ్రీను,చింతకాయల రాంబాబు,జూరెడ్డి ప్రసాద్, మల్లపురెడ్డి రమాకుమారి,ఆది రాజన్ తదితరులు పాల్గొని వీరికి శుభాకాంక్షలు తెలిపారు.

## గొర్లవాని పాలెంలో సుపరిపాలన తొలి అడుగు



సబ్బవరం, జులై 15, మేజర్‌న్యూస్: సబ్బవరం మండలం, గొర్లవాని పాలెం గ్రామంలో, మంగళవారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు, కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,గండి బాబ్జి ,, నియోజకవర్గ పరిశీలకులు కోరాడ రాజబాబు , మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గండి ముత్యాలు నాయుడు , మరియు మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది,

# హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులను రద్దు చేయాలి

**- సిపిఐ నాయకులు దొరబాబు డిమాండ్**



దేవరాపల్లి, జులై 15, మేజర్‌న్యూస్: రెండు మండలాల గిరిజనుల జీవితాలను నాశనం చేసే ఆదాని హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులను వెంటనే రద్దు చేయాలని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం సిపిఐ బృందంతో కలిసి మారిక, సమ్మెద, చింతలపూడి, బలిపురం, తామరబ్బ, పల్లపుకొండాబు, కొండ కొండాబు గ్రామాలలో పర్యటన చేసి విలేకరులతో మాట్లాడారు. రైవాడ రిజర్వాయర్ క్యాచ్ మెంట్ ఏరియాలో అదాని హైడ్రోపవర్ ప్లాంటుకు అనుమతులు ఇచ్చి రైవాడ ప్రాజెక్టు కింద ఉన్న వేలాది ఎకరాల వ్యవసాయ భూములను బీడు భూములుగా మార్చే పరిస్థితి నెలకొందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్రంలో న్యూ అండ్ రెన్యూ వబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి) ద్వారా లిఫ్ట్ పంపుడు స్టోరేజి పవర్ ప్రాజెక్టులకు 2019 నుండి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలో రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీలను, ఇతర పేదలను వారి నివాస స్థలాలు నుంచి వెళ్లగొట్టేందుకు తీవ్ర ప్రయత్నం చేయడం దారుణ మన్నారు. దీన్ని ఒక ప్రక్కనుండి గిరిజనులు ప్రతిఘటిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లి దేముడు బాబు , సిపిఐ మండల పార్టీ కార్యదర్శి వేమల కన్నబాబు స్థానిక సర్పంచ్ దోమ్మంగి బోడెమ్మ , జగన్నాథం నాయుడు ,వీరన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# గంజాయితో పట్టుబడిన బీహార్ ఒడిశా ముఠా

## - 40 కిలోల గంజాయి స్వాధీనం..ఐదుగురు అరెస్ట్

## - కాశీబుగ్గ డిఎస్పి వెంకట అప్పారావు స్పష్టీకరణ



**పలాస, జూలై 15, మేజర్‌న్యూస్:** బీహార్,ఒడిస్సా రాష్ట్రాలకు చెందిన గంజాయి స్మగ్లింగ్ ముఠాలోని ఐదుగురు సభ్యులను కాశీబుగ్గ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి వారి నుంచి 40 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు కాశీబుగ్గ డిఎస్.పి వెంకట అప్పారావు తెలిపారు.మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రం వైశాలి జిల్లాలో ఆశా దేవి,అనితా దేవి,ఊహాదేవిలు ఒకే కుటుంబానికి చెందినవారు.వీరు పాట్నాలో ఒక అపార్ట్ మెంట్ లో వంట పని మనుషులుగా ఉన్నారు. వీరికి పింకీ అనే మహిళ ద్వారా శుభ్రాత్, అంబాజీ గౌడు లు పరిచయం కావడంతో సులభంగా డబ్బులు సంపాదించాలని పథకం వేసి గంజాయిని ఒడిస్సాలో కొనుగోలు చేసి బీహార్ కేరళ రాష్ట్రాలకు తరలించేందుకు పథకం వేసుకున్నారు.ఈ క్రమంలో పలాస రైల్వే స్టేషన్ లో పోలీసులకు పట్టు బడడంతో వారిని అరెస్టు చేసి పలాస కోర్టుకు తరలించారు.విలేకరుల సమావేశంలో కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

## కొత్తూరు కోపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా

# మాతల గాంధీ

### రెండో జాబితాలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



**కొత్తూరు, జూలై 15, మేజర్ న్యూస్:** కొత్తూరు సహకార సొసైటీ అధ్యక్షులు గా సీనియర్ తెలుగు దేశం నేత మాతల గాంధీ ని నియ మిస్తూ రాష్ట్ర సహకార శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.డైరక్టర్లు చోడవరపు రాములు, అరుబోలు దశరధ రావును నియమించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ లో కొనసాగుతూ అభివృద్ధికి కృషి చేశారు. మొదటి నుండి కలమట కుటుంబానికి ముఖ్య అనుచరుడు గా వస్తున్నారు. అప్పట్లో సీనియర్ మాజీ ఎమ్మెల్యే కలమట మోహన రావు దేశం పార్టీ నుండి ప్రజారాజ్యం లోనికి వెళ్లి పోయిన తెలుగుదేశం పార్టీ లో ఉన్న కలమట వెంకటరమణ తో ఉండి పోయారు. వెంకటరమణ దేశం నుండి వైసీపీలో చేరి పాతపట్నం నుండి ఎమ్మెల్యే గా విజయం సాధించినా గాంధీ మాత్రం తెలుగు దేశం లో కొనసాగారు. మళ్ళీ కలమట రమణ వైసీపీ నుండి తెలుగుదేశం లోనికి చేరిన తర్వాత రమణ తో గాంధీ కలసి పనిచేశారు. గత ఏడాది జరిగి ఎన్నికలలో కలమట కు టిక్కెట్ ఇవ్వకుండా మామిడి గోవింద రావుకు పార్టీ అధిష్ఠానం టిక్కెట్ ఖరారు చేసినప్పుడు గోవిందరావు కు మద్దత్తు గా నిలిచారు. తెలుగు దేశం అవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతున్న గాంధీ ని కొత్తూరు కోపరేటివ్ సొసైటీ చైర్మన్ గా గాంధీ పేరుని ఎమ్మెల్యే గోవిందరావు ప్రతిపాదిస్తూ ప్రభుత్వ ఆమోదం కోసం పంపించారు. కొత్తూరు సొసైటీ తో పాటు శ్రీకాకుళం జిల్లా లో సారవకోట, పలాస సొసైటీ ల పాలకవర్గాలు ఖరారు చేసింది. సొసైటీ చైర్మన్ గా నియమించిన గాంధీ, డైరక్టర్లు గెడ్డవలస కమలాకరరావు అభినందనలు తెలిపారు.

## హుధుద్ బాధిత కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచింది

### - శాసనసభ్యులు గొండు శంకర్

### - బాధిత కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ



**శ్రీకాకుళం, జూలై 15, మేజర్‌న్యూస్:** హుధుద్ తుఫాన్ బాధిత కుటుంబాలకు అండగా కూటమిప్రభుత్వం నిలిచిందని, విపత్తుల సమయంలో జరిగిన నష్టాన్ని టీడీపీ పూడ్చిందని శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. శ్ రూరల్ మండలం, కుందువానిపేట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగముగా హుధుద్ తుఫాన్ బాధిత కుటుంబాలను కలిసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కోసం వివరించారు. అనంతరం హుధుద్ తుఫాన్ బాధిత కుటుంబాలకు మంజూరైన 96 ఇళ్ల పట్టాలను శంకర్ అందించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, ప్రజాపార్టీ, పేద ప్రజల పార్టీ అని, కష్టమెక్కడుంటే కూటమి ప్రభుత్వం అక్కడ ఉంటుందని, విపత్తుల సమయంలో నష్టపోయిన ప్రతీ కుటుంవానికి, కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. టీడీపీ వ్యవస్థాపకులు, అన్న ఎన్టీఆర్ చిత్తశుద్ధితో ఆలోచించి కూడు, గుడ్డ, నీడ అవసరమనే ముఖ్య తపనతో రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని తెచ్చారని, టీడీపీ ప్రభుత్వం ప్రతి పేదవానికి ఇళ్ల స్థలం కేటాయించాయని, ముఖ్యమంత్రి నారా. చంద్ర బాబు నాయిడు గతంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని, ప్రజలవెంటే ఆయన ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఆర్డీవో, మండలాధికారులు, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

## రహదారుల అభివృద్ధికి సమిష్టిగా పని చేయాలి




**రంగస్థలం, జూలై 15, మేజర్‌న్యూస్:** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రోడ్డులు మరియు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ మంగళవారం ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ( ఎన్ ఈ ఆర్ ) ని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇకపై నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ సూచించారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతి, నూతనంగా చేపట్టవలసిన రహదారి ప్రాజెక్టులపై ఈ సందర్భంగా చర్చ జరిపారు.

## విద్యార్థులకు సైకిల్స్ అందజేత...



**నరసన్నపేట, జూలై 15, మేజర్‌న్యూస్:** పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నరసన్నపేట నందు విద్యాభ్యాసం చేస్తున్న తల్లి/ తండ్రి లేని ప్రతిభ కలిగిన విద్యార్థులకు వసుధైక కుటుంబం యూనివర్సల్ ఫ్యామిలీ, క్రేజీ బి సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు విద్యార్థులకు ఉచితంగా సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడి వెంకటరావు ఆధ్వర్యంలో మంగళవారం 8 మంది, విద్యార్థులకు 8 సైకిల్లు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు యు. శాంతారావు , పేడాడ దాలినాయుడు, పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ, రాజేంద్ర నాయుడు, లక్ష్మణరావు ఉన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వసుధైక కుటుంబం యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ ప్రతినిధులు కే. ఈశ్వరరావు పి. హరి ప్రసన్న కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట్రావు, ఉపాధ్యాయులు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆత్మీయ స్వాగతం పలికిన ఎంపీ కలిశెట్టి



**రణస్థలం, జూలై 15, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెండు రోజులు ఢిల్లీ పర్యటనలో భాగంగా ఇందిర గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం నూతనంగా గోవా రాష్ట్ర గవర్నర్ గా గౌరవ శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజుని నియమించినందుకు గాను రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ సెర్ప్ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ తో కలిసి విజయనగరం జిల్లా ప్రజల తరపున,ఉత్తరాంధ్ర ప్రజల తరపున సీఎంకి ధన్యవాదాలు తెలియజేశారు.

# వైభవోపేతంగా శ్రీ గంగమ్మ తల్లి శాకంబరి ఉత్సవం



**అరకులోయ, జూలై 15, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం అరకు లోయకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న యండపల్లి వలస శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో మంగళవారం శాకంబరి మహోత్సవం వైభవోపేతంగా జరిగింది.శ్రీ గంగమ్మ తల్లి మహోత్సవం కమిటీ,ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు శ్రీ గంగమ్మ తల్లి విగ్రహానికి శాకంబరిగా అలంకరించారు.శ్రీ గంగమ్మతల్లిని కూరగాయలతో అలంకరించడం పట్ల ఆతల్లి కొత్తదనంగా కనిపించడమే కాకుండా పచ్చదనంతో ఆలయం నిండిపోయి కలకలలాడుతూ కనిపించింది. ఉదయం తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తి శ్రద్ధలతో శ్రీ గంగమ్మ తల్లిని కొలిచారు.మహిళలు పసుపు కుంకుమలతో అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం

### - మత్తు పదార్థాల విక్రయాలపై ప్రత్యేక డ్రైవ్ : ఎస్ ఐ వెంకటేశ్వరరావు



**చింతపల్లి, జూలై 15, మేజర్‌న్యూస్:** మత్తు పదార్థాల క్రయ విక్రయాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్ ఐ వి వెంకటేశ్వరరావు అన్నారు. ఆపరేషన్ షేప్ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా ఆ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు తన సిబ్బందితో కలిసి మంగళ వారం స్థానిక పాఠశాలలు, ఆశ్రమ వసతి గృహ పాఠశాలల సమీప కిరాణా దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదే క్రమంలో మత్తు పదార్థా లు విక్రయిస్తున్నారన్న సమాచారంతో ఇతర కిరాణా దుకాణాలలోనూ ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల యజమానులకు కీలక సూచన లు చేశారు. విద్యార్థులకు మత్తు పదార్థాలు విక్రయించ డం చట్టరీత్యా నేరమని, అటువంటి మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. విద్యాలయాల జోన్ లలో విద్యార్థుల భద్రత, ఆరోగ్యాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. "విద్యార్థుల భవిష్యత్తు, వారి శ్రేయస్సుకు ప్రాధాన్యత కల్పిస్తూ, మత్తు పదార్థాల విక్రయం విద్యార్థుల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, దుకాణ యజమానులు ఈ విషయం లో జాగ్రత్తలు పాటించాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరిం చారు..ఈ సందర్శనలో భాగం గా, పాన్ షాపు యజమాను లకు చట్టపరమైన నిబంధనల గురించి వివరిస్తూ, నిబంధన లు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని అవగా హన కల్పించారు. సమాజం ఈ చొరవను స్వాగతించి విద్యార్థుల శ్రేయస్సు కోసం పోలీసుల చురుకైన వైఖరిని ప్రశంసించింది.ఈ కార్యక్రమం ద్వారా చింతపల్లిలో విద్యా సంస్థల సమీపంలో ఉన్న దుకాణాల్లో చట్టబద్ధమైన వాతావరణాన్ని నెలకొల్పడం, విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని అందించడం లక్ష్యంగా పోలీసుశాఖ పని చేస్తోందని ఈ చర్యలు ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఐటిఐలో రెండవ విడత ప్రవేశాలకు 20 వరకు గడువు పొడిగింపు

### చింతపల్లి ఐటిఐ ప్రిన్సిపాల్ రమణ



**చింతపల్లి, జూలై 15, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఐటిఐ లో రెండో విడత ప్రవేశాలకు ఈనెల 20వ తేదీ వరకు గడువు పొడి గించినట్లు, చింతపల్లి ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ. రమణ ఒక ప్రకటనలో లో తెలిపారు. ఈ మేరకు ఐటిఐ లో ప్రవేశాలకు సంబంధించి, అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొను టకు ఆఖరు తేదీగా ఈనెల 17 వ తేదీ గా ముందుగా నిర్ణయించారన్నారు. అయితే ఆన్లైన్లో అభ్యర్థులు దర ఖాస్తులు చేసుకొనుటకు గాను, మరో మూడు రోజులు గడువును పొడిగిస్తూ ఈ నెల 20 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఆయన అన్నారు. ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించాలని ఆయన కోరారు కాగా దరఖా స్తు చేసుకున్న అభ్యర్థులు అందరూ తప్పనిసరిగా దగ్గర లోని ఏదైనా ప్రభుత్వ ఐటిఐ లలో ఈనెల 22 వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటలోగా సర్టిఫికెట్లు వెరిఫికేషన్ వెరిఫికేషన్ చేయించుకోవాలని అన్నారు. వెరిఫికేషన్ చేయించని అభ్యర్థుల పేర్లు మెరిట్ లిస్టులో ఉండదని , అదే క్రమంలో కౌన్సిలింగ్ నకు అనర్హులుగా పరిగణింప బడ తారని అన్నారు. వెరిఫికేషన్ చేయించుకున్న అభ్యర్థులు అందరూ ఈనెల 23 వ తేదీ ఉదయం 10 గంటలకు చింతపల్లి ప్రభుత్వ ఐటిఐ నందు అందరూ కౌన్సిలింగ్ కొరకు అన్ని ఒరిజినల్ ధ్రువ పత్రాలతో హాజరు కావల సిందిగా ఆయన తెలియ జేశారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్ లలో 9885549944,.7780240104 సంప్రదించి,, పూర్తి వివరాలు తెలుసుకో వచ్చునని ఆ ప్రకటనలో మంగళ వారం ఆయన అన్నారు..

# స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా గిరిజనుల ఆందోళన



**అరకులోయ, జూలై 15, మేజర్‌న్యూస్:** స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ గిరిజనులు మంగళవారం ఆందోళన చేపట్టారు. మండలంలోని సుంకరమెట్ట పంచాయతీకి చెందిన పలు గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో గిరిజన లబ్ధిదారులు ప్లే కార్డులను చేత పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కిండంగి. రామారావు,మండలశాఖ సిపిఎం నాయకుడు, సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మిలి.చిన్నబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ప్రతి ఇంటికి వినియోగించాలని ఒత్తిడి చేస్తూ ఆదేశాలు జారీ చేయడం తగదన్నారు.స్మార్ట్ మీటర్ల వల్ల గిరిజన లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం జరుగుతున్న దృష్ట్యా సిపిఎం స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తోందని వారు తెలిపారు. విద్యుత్ అన్నివేళలా అందుబాటులో ఉండేందుకుగాను ప్రస్తుత విద్యుత్ మీటర్లను కొనసాగించాల్సిన అవసరం ఉందని వారు చెప్పారు. గిరిజన విద్యుత్ లబ్ధిదారుల డిమాండ్ ను పరిగణలోకి తీసుకోకుండా స్మార్ట్ మీటర్లను వినియోగించాలని ఒత్తిడి చేస్తే ఉద్యమిస్తామని గెమ్మెలి.చిన్నబాబు,కిండంగి. రామారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యనిర్వాహక సభ్యులు, గిరిజనులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల కొనసాగిస్తూ సమాచారం

### - ఆన్ లైన్‌లో ప్రవేశాలకు వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభం

### - ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి బాలరాజు



**చింతపల్లి, జూలై 15, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా చింతపల్లి లో నిర్వహించ బడుతున్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు అంగీకరిస్తూ ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు నుంచి తమకు సమాచారం పంపి నట్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపు లేటి బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 14 ఏళ్లుగా చింతపల్లిలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వద్ద నిర్వహించబడుతున్న సేంద్రియ (ఆర్గానిక్) వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను యధావిధిగా కొనసాగించడానికి అధికారులు అంగీకరించినట్లు ఆయన తెలిపారు. ఇటీవల ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉన్నతా ధికారులు చింతపల్లి లో నిర్వ హించబడుతున్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను వివిధ కారణాలు చూపిస్తూ మూసి వేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి బాలరాజు చింతపల్లిలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామితో మాట్లాడారు. మూసివేతకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కళాశాల లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం అక్కడ జరిగిన పరిస్థితులపై వివిధ రూపాల లో ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ కు, అలాగే వ్యవసాయశాఖ,, గిరిజన సంక్షేమ శాఖ మంత్రులకు విషయాన్ని తెలియజేశారు. అంతే కాకుండా చింతపల్లి కళాశాల మూసివేత ఉత్తర్వులను ఉపసంహరించుకొని యధావిధిగా పాలిటెక్నిక్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి వెబ్ ఆప్షన్ ద్వారా ప్రవేశాలకు అనుమతి ఇవ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు. దీంతో స్పందించిన ప్రభుత్వము, ఆచార్య ఎన్జీ రంగా విశ్వ విద్యాలయం ఉన్నతాధి కారులు యధావిధిగా చింతపల్లి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను కొనసా గిస్తూ, వెబ్ ఆప్షన్ ల ద్వారా ప్రవేశాలకు చింతపల్లి సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను చేర్చినట్లు తనకు సమాచారం ఇచ్చినట్లు మాజీ మంత్రి బాలరాజు తెలిపారు. ఈ నేపద్యంలో ప్రభుత్వానికి, ఆచార్య ఎన్జీరం గా విశ్వవిద్యాలయం ఉన్న తాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు గంజాయి, పొగాకు పదార్థాలపై అవగాహన




**దుంబ్రిగుడ, జూలై 15, మేజర్‌న్యూస్:** మండలంలోని కిల్లో గుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్ఐ పాపి నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం గంజాయి, పొగాకు, మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఎస్ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలకుబానిసై బంగారు భవిష్యత్తును అనేకమంది నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. చదువుతున్న విద్యార్థులు గంజాయి వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. గంజాయి వినియోగించడం వల్ల రోజు శరీరం క్షీణించకపోయి మృతి చెందే అవకాశం ఉంటుందని చెప్పారు. మత్తు పదార్థాలకు బానిసైతే చదువుతోపాటు కుటుంబానికి కూడా దూరంగా ఉండి భవిష్యత్తు నాశనమవుతుందని చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి ఉన్నత చదువులు చదవాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో మహిళ అరెస్టు

## - ఆరు తులాల బంగారం స్వాధీనం



**పలాస, జూలై 15, మేజర్‌న్యూస్:** బంగారం చోరీ కేసులో అనకాపల్లికి చెందిన దుర్గా అనే మహిళను మంగళవారం అరెస్టు చేసినట్లు కాశీబుగ్గ డిఎస్పి వెంకట అప్పారావు తెలిపారు.మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చోరీకి పాల్పడిన ముద్దాయి నుంచి నాలుగున్నర తులాల స్టెప్ చైన్,తులంన్నర నెక్లెస్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ముద్దాయి దుర్గ గతంలో కూడా శ్రీకాకుళం,గాజువాక, అనకాపల్లి రైల్వే స్టేషన్ లలో,చోడవరం, నెల్లిమర్ల లో చోరీలకు పాల్పడగా పలు కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చిందని, అయినప్పటికీ ఆమె నేర ప్రవృత్తి మారలేదని డిఎస్.పి వివరించారు.ఈమె ఆటోల్లో, బస్సుల్లో ప్రయాణిస్తూ ప్రయాణికులతో మాటలు కలిపి వారి లగేజీ బ్యాగు జిప్పులు తొలగించి చోరీలు చేయడంలో దిట్టగా పేర్కొన్నారు.కాగా శ్రీకాకుళంలో ఆర్టీసీ బస్సు ఎక్కిన ఈమె పలాస వస్తు టెక్కలిలో బస్సు ఎక్కిన మరో ప్రయాణికురాలును మాటల్లో దింపి ఆరు తులాలు బంగారం దొంగలించి కాశీబుగ్గ బస్టాండ్ లో దిగిపోయిందని వివరించారు.సమావేశంలో సిఐ పి సూర్యనారాయణ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక గజపతిరాజు

### - శుభాకాంక్షలు తెలియజేసిన ఎ చ్చెర్లఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్, కూటమి నాయకులు



**రణస్థలం, జూలై 15, మేజర్‌న్యూస్:** గోవా గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతిరాజుకి ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ( ఎన్ ఈ ఆర్ ) హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు . విజయనగరం లోని ఆయన బంగ్లా లో కూటమి నాయకులతో కలిసి సత్కరించారు. ఇటువంటి పదవి అశోక్ గజపతి రాజు వంటి రాజనీతిజ్ఞుడు కి దక్కిన గౌరవం గా పేర్కొన్నారు. ప్రజాసేవలో అపార అనుభవం కలిగిన అశోక్ గజపతిరాజు నియామకంతో గోవా రాష్ట్ర పరిపాలన మరింత పటిష్టంగా సాగుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ముప్పిడి సురేష్, లంక శ్యామలరావు, లుకలాపు అప్పలనాయుడు,పిన్నింటి మధుబాబు,పిసిని జగన్నాధం, లంక ప్రభాకరరావు, భూపతి అర్జున్, రౌతు శ్రీనివాసరావు, లంక అప్పలనాయుడు, వడ్డాది శ్రీనివాసరావు,గొర్లె శ్రీనివాసరావు, చిత్రి విజయ్ కుమార్,పిసిని హరికృష్ణ తదితరులు ఉన్నారు.

## భరతనాట్యంతో అలరించిన స్నేహాంజలి

**ఆమదాలవలస, జూలై 15, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో భద్రాచలం రామాలయంలో ఈనెల 13న నిర్వహించిన "భద్రాద్రి సాంస్కృతిక వారధి పాహిరామ ప్రభో" కార్యక్రమంలో భరతనాట్యంతో సనపల స్నేహాంజలి అలరించారు. ఆమదాలవలస నియోజకవర్గం పొందూరు మండలం లత్తుయ్యపేట గ్రామానికి చెందిన స్నేహాంజలి భద్రాచలం రామాలయంలో భరతనాట్య ప్రదర్శనతో భక్తులకు ఆకర్షణగా నిలిచారు. దీంతో ఆమెకు ఆలయ ధర్మకర్తలు, యాజమాన్యం మెమెంటో, ప్రశంసపత్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోర్డు మెంబర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.



## వరల్డ్ యూత్ స్కిల్ డే సెలబ్రేషన్స్..



**నరసన్నపేట, జూలై 15, మేజర్‌న్యూస్:** వరల్డ్ యూత్ స్కిల్ డే సందర్భంగా పి ఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాన్ని అభివృద్ధి పరచుకొని, ప్రతిభతో ముందుకు సాగాలని, స్కిల్ ప్రావీణ్యత కలవారు అన్ని రంగాల్లో రాణించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దక్షిణ కాశీ శ్రీముఖలింగంలో శాంతిని పరిరక్షించండి...



**జలుమూరు, జూలై 15, మేజర్‌న్యూస్:** శ్రీ శైవ సాంప్రదాయానికి నిలవైన దక్షిణ కాశీ శ్రీముఖలింగంలో కొంతమంది రాజకీయ నాయకులు, గుత్తేదారులు చేస్తున్న హింసకు తావు ఇవ్వటం సరికాదని, తక్షణమే శాంతి కమిటీ ఏర్పాటు చేసి పుణ్యక్షేత్రంలో ప్రశాంత వాతావరణము నెలకొల్పాలని గ్రీవెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందించి విజ్ఞప్తి చేశారు. సంవత్సరాలుగా కొంతమంది రాజకీయ పార్టీల కార్యకర్తలు, నాయకులు పలు నాణ్యతలేని పనులు చేసి ఇంజనీర్లకు ముడుపులిచ్చి దౌర్జన్యంతో మూడు కోట్ల వరకు పోగు చేశారని, మళ్లీ 2024 నుండి మూడు పార్టీల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ వీళ్ళు దందా మొదలైందని మరో 10 కోట్ల రూపాయలు ఎన్ఆర్ఈజీఎస్ పనులు చేసి సుమారు 5 కోట్ల వరకు దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, దీనికి అడ్డుపడినందుకు చీఫ్ ఇంజనీర్స్ తో మాట్లాడినందుకు వాళ్ల కార్యకర్తలు మరో 10 మందిని కలిపి రెచ్చగొట్టి హత్య ప్రయత్నం చేయడం జరిగింది.అయినప్పటికీ స్థానిక పోలీసులు నిమ్మకనీరుతున్నట్లు చూస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ పి కు గ్రీవెన్స్ లో కలిసి క్షేత్రంలో శాంతి కమిటీ ఏర్పాటు చేయవలసిందిగా హత్య ప్రయత్నం చేసిన వారిపై కఠిన సెక్షన్ నమోదుచేసి చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేసినట్లు యునైటెడ్ నేషన్స్ ఎగైనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్, బీఎస్పీ పార్లమెంట్ అభ్యర్థి 2024 నాయుడు గారి రాజశేఖర్ తెలియజేశారు.

## క్రామ్రేడ్ విజేకే మూర్తి ఆశయ సాధనకు కృషి చేయండి



**కొత్తూరు, జూలై 15, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు క్రమేడ్ విజేకే మూర్తి ఆశయ సాధనకు కృషి చేయాలని సిపియం జిల్లా ప్రధాన కార్యదర్శి డి గోవిందరావు, కార్యవర్గ సభ్యులు బి కృష్ణమూర్తి పిలుపు నిచ్చారు.కొత్తూరు మండలం బూతాల గూడ లో సోమవారం నిర్వహించిన మూర్తి 73 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ విధంగా అన్నారు.మూర్తి చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ప్రభుత్వాల నిర్బంధాలు లెక్క చేయకుండా గిరిజన, కార్మిక ఉద్యమాలకు ప్రజల సేవకు తన జీవితం అంకితం చేశారని వారు కొనియాడారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేసి సాధించుకొన్న హక్కులు ప్రభుత్వాలు హరిస్తున్నాయని వారన్నారు. శ్రీకాకుళం జిల్లా లో ఐటీడీఏ లేక పోవడం వలన గిరిజనేతరులు తప్పుడు పత్రాలు సృష్టించి గిరిజనులభూములను ఆక్రమించు కొంటున్నారని వారు ఆరోపించాటు. గిరిజనులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్రమైన దోపిడీకి గురవుతున్న ప్రభుత్వం పట్టించుకొనే స్థితిలో లేదని వారన్నారు.గిరిజన సంఘం నేత మోహనరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిర్ల ప్రసాదరావు,గా నిమ్మక అప్పన్న , ప్రవంతి ,సుధాకర్ సూరకుమారి,సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామంలో 50 మంది వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు.

## సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

**- నేటితో గడువు పూర్తి- రెండవ, మూడవ విడత ప్రవేశాలకు కౌన్సిలింగ్ ఉంటుందనీ తెలిపిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పలస్వామి..**



**చింతపల్లి, జూలై 15, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా చింతపల్లి లో నిర్వహించ బడుతున్న సేంద్రియ వ్యవ సాయ పాలిటెక్నిక్ కళాశాలలో జాయిన్ అయ్యే విద్యార్థులు ఈనెల16 వ తేదీ లోగా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని, స్థానిక సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి అన్నారు. ఈ మేరకు ఈ ఏడాది 2025- 2026 విద్యా సంవత్సరానికి గాను చింతపల్లి సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో జాయిన్ అయ్యే విద్యార్థులు, ఈ విషయాన్ని గమనించి, దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రవేశాలకు సంబంధించి రెండవ, మూడవ విడత వెబ్ కౌన్సిలింగ్ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు..

## రహదారి నిర్మాణాలను సద్వినియోగం చేసుకోవాలి

**- రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ శాంతి కుమారి**



**చింతపల్లి, జూలై 15, మేజర్‌న్యూస్:** సిమెంటు రహదారి నిర్మాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని లమ్మసింగి పంచాయతీ సర్పంచ్ కొర్ర శాంతి కుమారి అన్నారు. పంచాయతీ పరిధిలోని అడ్డాలవీధి గ్రామంలో మంగళవారం సిమెంటు రహదారి నిర్మాణానికి, మాజీ సర్పంచ్ రఘునాథ్, ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణి లతో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరి గ్రామాలలో రహదారుల సమస్య ప్రధాన సమస్యగా ఉందన్నారు. ఈ మేరకు రహదారి సమస్య పరిష్క రించేందుకు గాను సిమెంటు రహదారుల నిర్మాణాలను చేపట్టడం జరిగిందని ఈ నేపథ్యంలో ఈ నిర్మాణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరి బాబు, లోవరాజు, చంటి, ప్రసాద్, నాగరాజు, సోమలింగం, అడ్డాల వీధి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ రుషికొండ బీచ్ సుందరీకరణపై పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ స్పెషల్ ఫోకస్

**- మంత్రి కందుల దుర్గేష్ నిశిత పరిశీలనతో పరిశుభ్రంగా దర్శనమిస్తున్న విశాఖ ఆర్ కే బీచ్**

**- ఎప్పటికప్పుడు బీచ్ సుందరీకరణపై ప్రధాన దృష్టి.. అధికారులతో చర్చలు**

**- ప్రతిష్టాత్మక బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందిన బీచ్ పై దుష్ప్రచారం తగదని హెచ్చరిక**

**- కలకాలం బ్లూఫ్లాగ్ గుర్తింపు కొనసాగేలా కూటమి ప్రభుత్వం చర్యలు**

**- కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఆర్కే బీచ్ లో క్రమంగా పెరుగుతున్న పర్యాటకుల సంఖ్య**






**విశాఖపట్నం, జూలై 15, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రతిష్టాత్మక బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందిన విశాఖపట్నంలోని రుషికొండ బీచ్ పై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక దృష్టిసారించారు. కలకాలం బ్లూఫ్లాగ్ గుర్తింపు కొనసాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఇవే గాక రాష్ట్రంలో మరిన్ని బీచ్ లకు బ్లూఫ్లాగ్ గుర్తింపు వచ్చేందుకు ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలతో పాటు ప్రతిరోజూ బీచ్ క్లీన్ గా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పర్యాటకులు అధికంగా వచ్చే ఆర్ కే బీచ్ లో ఎప్పటికప్పుడు పరిశుభ్రత, భద్రత, పర్యావరణ నిర్వహణ, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, గ్రే వాటర్ నిర్వహణ, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై స్థానిక అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. బీచ్ లో సుందరీకరణకు పెద్దపీట వేయాలని ఇప్పటికే పర్యాటక శాఖ తరపున రూ.24 లక్షలు కేటాయించిన విషయం విదితమే. మంత్రి కందుల దుర్గేష్ ఎప్పటికప్పుడు అధికారులతో చర్చిస్తూ నిత్యం బీచ్ పరిసర ప్రాంతాల్లో వ్యర్థాల సేకరణ, మురుగు సముద్రంలోకి వెళ్లకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ విషయంలో పర్యాటకులకు సైతం తాము తాగి పడేసిన బాటిళ్లు, తిని పడేసిన ప్లేట్లు డస్ట్ బిన్ లో వేసేలా అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో రుషికొండ బ్లూఫ్లాగ్ బీచ్ క్షేత్రస్థాయి సందర్శన కోసం విశాఖ పర్యాటక శాఖ రీజినల్ డైరెక్టర్, జీవీఎంసీ చీఫ్ ఇంజినీర్, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, విశాఖలోని నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఓషియనోగ్రఫీ సీనియర్ సైంటిస్ట్, రూరల్ వాటర్ సప్లై ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, జీవీఎంసీ జోనల్ కమిషనర్ 2, జీవీఎంసీ జోనల్ కమిషనర్ 3, ప్లాటైపస్ ఎస్కేప్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్, లెవిన్ అడ్వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ లతో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేశారు. బీచ్ తీర ప్రాంతంలో తరుచూ సముద్రపు వ్యర్థాలు, మురుగు సముద్రంలో కలవకుండా నాలా అవుట్ ఫాల్స్ ను గుర్తించి తొలగింపుకు తగు చర్యలు తీసుకునేందుకు కమిటీ పనిచేస్తోంది. చెత్త ఒడ్డుకు చేరకుండా నిరోధించేందుకు యంత్రాలు ఏర్పాటు చేసి తద్వారా బీచ్ పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా దీర్ఘకాలిక పరిష్కారానికి కమిటీ శ్రమిస్తుంది. అదే విధంగా బీచ్‌లో పర్యాటక సందడి పెరగడానికి మంత్రి దుర్గేష్ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. అంతేగాక విశాఖపట్నం వచ్చే పర్యాటకులకు, నగరవాసులకు డబుల్ డెక్కర్ బస్సుల్లో నగర విహారం చేసేలా అనుభూతి భరితమైన, పర్యావరణహితమైన ప్రయాణాన్ని అందించారు. పర్యాటకులు కేవలం బీచ్‌ల సందర్శనకే పరిమితం కాకుండా ఇతర ప్రాంతాలను సందర్శించేలా టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో పర్యాటకుల సంఖ్య రోజురోజుకు పెరగడం విశేషం. ఈ విషయంలో పర్యాటక శాఖతో పాటు వివిధ శాఖల అధికారుల కృషి ప్రశంశనీయం. మరోవైపు ఎప్పటికప్పుడు జిల్లాల పర్యాటక శాఖ అధికారులతో టూరిజం శాఖ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం శాఖ ఎండీ ఆమ్రపాలి కాటలు సమీక్షలు నిర్వహించి విలువైన మార్గదర్శకత్వం అందిస్తూ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారు.

భారతదేశంలో కేవలం ఎనిమిది బీచ్‌లకు మాత్రమే బ్లూఫ్లాగ్ గుర్తింపు ఉంటే అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖ రుషికొండ బీచ్ ఒకటి. ప్రఖ్యాత డెన్మార్క్ కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్ ఈఈ) సంస్థ ఈ గుర్తింపు అందించింది. ప్రతిష్టాత్మక బీచ్ పై కొందరు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తూ రాష్ట్ర ఖ్యాతిని పాడు చేస్తున్నారు. ఇప్పటికే ఒకసారి బ్లూఫ్లాగ్ గుర్తింపు తాత్కాలిక రద్దవడంతో మంత్రి దుర్గేష్ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి బీచ్ లో మళ్లీ పర్యావరణ సంరక్షణ మెరుగుపడేలా చర్యలు తీసుకొని గుర్తింపు తిరిగి దక్కేలా చొరవ చూపారు. అనంతరం బీచ్ ను స్వయంగా సందర్శించి స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, స్థానిక అధికారులతో చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో కొందరు పాత ఫోటోలు జత చేసి బీచ్ లో పరిశుభ్రత లోపించిందన్న సందేశాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. ఇది ఎంత మాత్రం సరికాదని భావించాలి. రాష్ట్ర బీచ్ పర్యాటకాన్ని బాగు చేసేందుకు నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇచ్చి పర్యాటకాంధ్రప్రదేశ్ కు బాటలు వేసేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## పాఠశాలకు కృష్ణారావు మాస్టారు ఇన్వెర్టర్లు వితరణ



**పలాస, జూలై 15, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేయబోతున్న హనుమంతు కృష్ణారావు మాస్టారు పాఠశాలకు సుమారు నలభైఐదు వేలు విలువగల రెండు ఇన్వెర్టర్లు వితరణ గావించారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.హేమారావు ఆధ్వర్యంలో జరగగా ఉపాధ్యాయ సిబ్బంది రమణ ,ఎర్రన్న ,సోమేశ్వర రావు,కొయ్యల శ్రీనివాసరావు,నిర్మల,కాళిదాసు,కమలకుమారి,అప్పల రామయ్య, ఇంద్రసేన రావు,చంద్రశేఖర్,ఉత్తరకుమారి,ఉమారావు, యామిని,శ్రీదేవి,నారాయణ,విశ్వనాథం,నాంచారమ్మ,చిన్నారావు,సంజీవరాణి తదితరులు పాల్గొన్నారు.

## బి ఎల్ ఓ లకు శిక్షణ పత్రాలు అందజేత



**పలాస, జూలై 15, మేజర్‌న్యూస్:** పలాస రెవిన్యూ డివిజన్ పరిధిలో పని చేస్తున్న 284 మంది బి ఎల్ ఓ లకు గత వారం రోజులు పాటు నిర్వహించిన శిక్షణ మంగళవారం తో పూర్తి కావడంతో శిక్షణలో ఉత్తీర్ణులైన బిఎల్వోలకు ఎన్నికల అధికారి, పలాస ఆర్డీవో జి.వెంకటేష్ తన కార్యాలయంలో శిక్షణ పత్రాలను అందజేశారు.గత వారం రోజులుగా జరుగుతున్న ఈ శిక్షణలో రోజుకు 50 మంది చొప్పున్న పాల్గొనగా వారికి సాంకేతిక మెరుగుపరుచుకోవడం నైపుణ్యతతో కూడిన విధులు నిర్వహించడం వంటి వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణలో పాల్గొన్న బిఎల్వోలకు పత్రాలను అందజేశారు.కార్యక్రమంలో పలాస తహాశీల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి,ఎన్నికల డి.టి గురుప్రసాద్,పలాస డి.టి గిరి,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ రవి



**ఆమదాలవలస, జూలై 15, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మున్సిపల్ కమిషనర్ గా తమ్మినేని రవి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గత నెల 30వ తేదీన కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ పదవీ విరమణ చేయడంతో ఆ బాధ్యతలను ఏఈ జాన్సన్ ఇన్చార్జి కమిషనర్ గా ఉన్నారు. ప్రస్తుతం కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తమ్మినేని రవి గతంలో ఆమదాలవలసలో ఉన్న శ్రీవెంకటేశ్వర దేవస్థానానికి ఇంచార్జ్ ఈవోగా ఉన్నారు. ప్రభుత్వం ఇటీవల బదిలీ చేయడంతో కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవిది స్వగ్రామం ఆమదాలవలస మండలములోని చీమలవలస గ్రామం. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన కమిషనర్ రవి మాట్లాడుతూ పురపాలక సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. బాధ్యతలు చేపట్టిన కమిషనర్ రవికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న సీఎం



**మెళియాపుట్టి, జూలై 15, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం పార్లమెంట్ పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టి మండలంలో కొలిగాం గ్రామ పంచాయతీ పరిధిలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ,పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ పాల్గొని ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరించి కరపత్రాలు అందజేశారు. ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని అన్నారు. వైసిపి నాయకులు తప్పుడు మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు అన్నారు. కార్యక్రమంలో నాయకులు గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, పైల లచ్చుమయ్య,కామాక్షి ప్రసాద్ పండా, విష్ణు పండా, ఆనందరావు, కృష్ణ, సుందరరావు, భాస్కరరావు, తేజరావు లతో తదితరులున్నారు..

## విధులు సక్రమంగా నిర్వహించాలి



**మెళియాపుట్టి, జూలై 15, మేజర్‌న్యూస్:** పశు వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని టెక్కలి డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ .నరసింహం అన్నారు. మంగళవారం మెళియాపుట్టి పశువైద్యశాలలో వార్షిక తనిఖీ నిర్వహించారు. వైద్య సేవలు, మందుల రికార్డులు తనిఖీ చేశారు. రైతులు తమ పొలాలలో పశువుల మేత గురించి గడ్డి పండించాలన్నారు. పశువులకు వైద్య సిబ్బంది సక్రమంగా వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వం రాయితీతో పశువుల మేత అందించడం జరుగుతుందన్నారు. పశు వైద్య సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు.ఆయనతోపాటు వైద్యులు అనిల్ కుమార్ , గణపతి రావు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుతోనే సుపరిపాలన'



**మెళియాపుట్టి, జూలై 15, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సీఎం.చంద్రబాబు తోనే సుపరిపాలన సాధ్యమని మాజీ మండల టిడిపి అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మెళియాపుట్టి మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఆయన టిడిపి నాయకులతో కలిసి ఇటింటికి వెళ్లి ఏడాది కూటమి పాలన చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇచ్చిన హామీల మేరకు పింఛన్ పెంపుదల చేసి నెలకు 4000 రూపాయలు చొప్పున లబ్ధిదారులకు పింఛన్లు చెల్లిస్తున్నారు, తల్లికివందనం, ఉచితగ్యాస్, ఆగష్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ,రైతులకు అన్నదాత సుఖీభవ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన వెంటనే రాష్ట్ర షేర్ జమ చేయటం త్వరలోనే వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో దుక్క శంకర రెడ్డి,చక్రి, గాలి రామకృష్ణారెడ్డి , దున్న శ్రీనివాస్ ,దుక్క ధనుంజయ, లోకేష్, రామకృష్ణ, బసవ ధనం, తదితరులు పాల్గొన్నారు.

## భీమిలిని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతాం

**పిఎం.పాలెం, జూలై 15, మేజర్‌న్యూస్:** రూ.4,700 కోట్లు ఖర్చు చేసి 2014 - 19 లో అభివృద్ధి అంటే ఏంటో భీమిలి నియోజకవర్గ ప్రజానీకానికి చూపించామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ 6 వ వార్డులో రూ.1.77 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడారు. వార్డులో ఏడాది కాలంలో రూ.5 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులను చేపట్టామని చెప్పారు. 2019 లో అధికారంలోకి వచ్చిన వైసీపీ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, 2014- 19 మధ్యలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను కూటమి ప్రభుత్వమే పూర్తి చేస్తుందన్నారు. రూ.200 పెన్షన్ ను రూ. వెయ్యి.. రూ.వెయ్యి పెన్షన్ ను రూ.2 వేలకు పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచారని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇవ్వడం లేదన్నారు. ప్రతి బిడ్డ చదువుకోవాలనే ఉద్దేశంతో ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం పథకం అందిస్తున్నామని పేర్కొన్నారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ.. ఉచిత గ్యాస్ సిలిండర్లు.. వంటి హామీలను అమలు చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు.. రైతులకు అన్నదాత సుఖీభవ.. పథకాలను వచ్చే నెల నుంచి అందిస్తున్నామని వెల్లడించారు. నిరుద్యోగ భృతి వంటి హామీలను తొందర్లోనే అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆర్.హెచ్. కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన సంక్షేమం.. అభివృద్ధి గురించి వివరించారు. అర్హులైన వారికి పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, 6 వార్డు నాయకులు గరే గుర్నాథ్, లొడగల జానకిరామ్, మాన్యాల సోంబాబు, నాగోతి శివాజీ, మొల్లి లక్ష్మణరావు, బోయి వెంకటరమణ, పోలిశెట్టి నాగేశ్వరరావు, పోతిన ప్రసాద్, నాగోతి సూర్యప్రకాష్, నారాయణరావు, కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## రేపు పద్మనాభంలో సీజీఆర్ఎఫ్ మీటింగ్

### విద్యుత్ సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ

**విశాఖపట్నం, జూలై 15, మేజర్‌న్యూస్:** ఏపీఈపీడీసీఎల్ విశాఖపట్నం సర్కిల్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం సదస్సును విశాఖపట్నం జోన్-3 డివిజన్, పద్మనాభం సెక్షన్లో గురువారం నిర్వహించనున్నట్లు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) ఛైర్ పర్సన్, విశ్రాంతి జడ్జి బి సత్యనారాయణ పేర్కొన్నారు. పద్మనాభం సెక్షన్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే మీటింగ్ లో వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, పేరుమార్పిడి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్ ఫార్మర్ల మార్పిడి, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను ఛైర్ పర్సన్, సీజీఆర్ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చన్నారు. అదేవిధంగా విశాఖపట్నం సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న సీజీఆర్ఎఫ్ కార్యాలయానికి కూడా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1912 ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ సదస్సులో ఛైర్ పర్సన్ బి.సత్యనారాయణతో పాటు సీజీఆర్ఎఫ్ కమిటీ సభ్యులు ఎస్ రాజబాబు, ఎస్ సుబ్బారావు, ఎన్ మురళీకృష్ణ పాల్గొంటారు.

## వీధిలైట్లను సద్వినియోగ పరచండి

### సర్పంచ్‌లు, కార్యదర్శులకు ఎమ్మెల్యే సూచన



**చింతపల్లి, జూలై 15, మేజర్‌న్యూస్:** ఎంపీ నిధులతో మంజూరైన వీధిలైట్లను ప్రతి పంచాయతీలో ఆ పంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు సద్వినియోగ పరచాలని పాడేరు శాసనసభ్యుడు మత్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. సోమవారం చింతపల్లి వచ్చిన ఆయన మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వీధిలైట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ప్రతి పంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి లకు వీధిలైట్లను ఆయన అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధిలైట్లను పంచాయతీలలో సద్వినియోగ పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనూష దేవి జడ్పిటిసి బాలయ్య, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు పుష్పలత, జీకే వీధి ఎంపీపీ కుమారి, వైస్ ఎంపీపీ శారద, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, అంజలి శనివారం పంచాయతీ కార్యదర్శి శివ, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం

### – మండల టీడీపీ అధ్యక్షుడు "కత్తి'రి"



**సారవకోట, జూలై 15, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు సుపరిపాలని అందుతోందని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ అన్నారు. సారవకోట మండలం'లో కిన్నెరవాడ, అలుదు, బుడితి, భద్రి, సవరడ్డపనస, అంగూరు, చీడిపూడి తదితర గ్రామాల్లో 'సుపనిపాలనలో ఏడాది కార్యక్రమాన్ని' స్థానిక నాయకులతో స్వయంగా ఇంటింటికి వెళ్లి రిజిస్ట్రేషన్ కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కత్తి'రి మాట్లాడుతూ. ప్రజాసంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా ఏడాదిగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. రాష్ట్రంలో పేదల సంక్షేమమే. ధ్యేయంగా ఎన్నో పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గూరించి వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కూటమి పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రాష్ట్రంలో గడిచిన ఐదు సంవత్సరాల్లో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం సరిచేస్తూ ప్రజలు సంక్షేమం కోసం పనిచేస్తోందని అన్నారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు పట్ట ఉమామహేశ్వరావు, పొన్నాన శంకరరావు, సారవకోట రామారావు, మట్ట గోవింద, చల్ల ఆనంద,గొల్లంగి మోహనరావు, తర్ర లచ్చుమ్, కొల్లం అప్పారావు,ఇప్పిలి అశోక్, పొన్నాన యుగంధర్ జనసేన నాయకులు తంగి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలపై విద్యార్థులు దృష్టి సారించాలి: ఎస్సై



**చీపురుపల్లి జూలై 15 మేజర్ న్యూస్:** విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యాలపై దృష్టి సారించాలని ఎస్ఐ దామోదర్ రావు సూచించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో చీపురుపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మండలంలోని అలజంగి, మెట్టపల్లి గ్రామాలల్లో " సంకల్ప రథం" ద్వారా మాదక ద్రవ్యాల అనర్థాలను వివరిస్తూ, లఘు చిత్రాలను, వీడియోలను ప్రదర్శించి, మత్తు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై కోరారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు భవిష్యత్తు ఏ విధంగా నాశనం అవుతుంది, సరదాగా ప్రారంభించిన అలవాట్లు విద్యార్థుల భవిష్యత్తుపై ఏవిధంగా చెడు ప్రభావాన్ని చూపిస్తుందన్న విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. మాదక ద్రవ్యాల అలవాటుకు స్నేహితుల ప్రోద్భలం, ఒత్తిడి, ఉత్సుకత వంటి కారణాలతో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారన్నారు. మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విచక్షణ కోల్పోయి చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారు వాటిని కొనుగోలు చేసేందుకు దొంగతనాలు పాల్పడి, దురదృష్టవశాత్తు చట్టం ముందు దోషులుగా మారుతున్నారన్నారు. విద్యార్థులు విద్య పైనే దృష్టి పెట్టాలని చక్కని లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తమ సమయాన్ని వినియోగించుకోవాలన్నారు. సోషల్ మీడియా, సెల్ ఫోన్ లకు అలవాటు పడి విలువైన సమయాన్ని పాడు చేసుకోవద్దని, ఇంటర్నెట్ ను మంచి విషయాలు తెలుసుకునేందుకు మాత్రమే వినియోగించుకోవాలని యువతకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. అలాగే యువత , మహిళలు, పెద్దలు , చిన్న పిల్లలు పట్ల గౌరవ భావన కలిగేటట్లు ఉండాలని కోరారు. అలాగే సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వాటి బారిన పడి నష్టపోవద్దని ఎస్సై దామోదర్ రావు కోరారు.

## ప్రశాంత పట్టణంలో దాడుల అలజడి...

### – కఠిన చర్యలు చేపట్టాలని పోలీసులకు విజ్ఞప్తి.



**నరసన్నపేట, జూలై 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో గత కొద్ది రోజులుగా ఆకతాయిల ఆగడాలు పెరిగిపోతు న్నాయి. విచక్షణా రహితంగా దాడులకు తెగబడు తున్నారు. దానికి నిదర్శనం సోమవారం రాత్రి జరిగిన సంఘటన సిగరెట్ కోసం ఒక షాప్ యజమానిని తీవ్ర గాయాలు పరిచి చంపే అంత పని చేశారని షాపు నిర్వాహకుడు కోరాడ రాకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశాంతమైన పట్టణంలో ఇటువంటి సంఘటన పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్తు పానీయాలు సేవించి రోడ్లపై సంచరిస్తూ అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు. యువత పట్టణ రహదారులపై విచక్షణారహితంగా ప్రవర్తించిన సంఘటనలు ప్రతిరోజు కొనసాగుతున్నాయని, ఫాస్ట్ రైడింగ్, త్రిబుల్ రైడింగ్ తో పాటు తగువులకు దిగడం పరిపాటిగా మారిందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జరుగుతున్న సంఘటన పట్ల పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని గంజాయి, మద్యపానం బహిరంగ ప్రదేశాలలో సేవిస్తున్న వారిపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు. పట్టణంలో పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నారని వాటిపైన దాడులు నిర్వహించి శాంతి భద్రతలను పరిరక్షించాలని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

### బూత్ స్థాయి అధికారులకు

## శిక్షణ తరగతులు



**బొబ్బిలి, జూలై 15: మేజర్ న్యూస్:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బొబ్బిలి నియోజకవర్గం పరిధిలో నాలుగు మండలాల బూత్ స్థాయి అధికారులు శిక్షణా తరగతులను తే. 09.07.2025 దీ నుండి ప్రారంభించడం జరిగినది. ఇంతవరకు బొబ్బిలి మండలం లో ఉన్న బూతు స్థాయి అధికారులు అందరకి 4 వ శిక్షణ తరగతులు పూర్తి చేయడమైనది. ఇందులో భాగంగా పోలింగ్ కేంద్రం నెంబరు 152 నుంచి 201 వరకు ఉన్న బొబ్బిలి %ఽ% బాండింగి మండలాల బూత్ స్థాయి అధికారులు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా అందరు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి అర్హులైన వాటర్ల దగ్గర నుండి ఫారం 6 క్లైములను సేకరించవలెను. అదేవిధంగా చనిపోయిన మరియు శాశ్వత బదిలీలు ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిపోయిన వాటర్లను వాటర్ జాబితా నుండి తొలగించుటకు ఫారం 7 ద్వారా చర్యలు చేపట్టిన చేపట్టవలెను. మరియు జాబితాలో ఉన్న వివరాల్లో తప్పులు ఉన్న ఎడల సవరణలు చేయుటకు ఫారం 8 ద్వారా సవరణ చేయవలెనని తెలియజేయడమైనది. అదేవిధంగా బూత్ స్థాయి అధికారులు బిఎల్ఓ లు ఉద్యోగం పట్ల చాలా బాధ్యతయుతంగా వ్యవహరించాలని అదేవిధంగా వాటర్ల పట్ల గౌరవప్రదంగా వ్యవహరించాలని కోరడమైనది. భవిష్యత్తులో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సమయస్ఫూర్తితో ఉద్యోగం చేయాలని హితువు చేయడమైనది. ఎన్నికల అధికారి గౌరి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## అలజంగి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం: ఏడీ మజ్జి



**బొబ్బిలి, జూలై 15, మేజర్ న్యూస్:** మండల లోని అలజంగి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది నిర్వహించడం జరిగిందని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు. దీనిలో ప్రధానంగా రైతులకు వరి నారుమడి యజమాన్యం మరియు ఎరువులు యజమాన్యం అదేవిధంగా మొక్కజొన్న చెరుకులో ఎరువులు యజమాన్యం గురించి రైతులుకు అవగాహన కల్పించడం జరిగినది. ప్రస్తుతం రైతులు రాబోయే పంట కాలములో వాడే నత్రజని వాడకంపై ప్రధానంగా అవగాహన కల్పించారు. నానో యూరియా మరియు నానో డిఏపి వంటి ద్రవరూప నత్రజని మరియు డిఏపి ఎరువులపై అవగాహన కల్పిస్తూ, రైతులు మొదటి దఫా వేసేటప్పుడు డిఏపి మరియు యూరియా వాడుతూ రెండో దఫాలో యూరియా బస్తా రూపంలో కాకుండా ద్రవరూపంలో గల నానో యురియాని ఎకరానికి అరలీటరు చొప్పున వాడుకున్నచో ఖర్చుతోపాటుగా ప్రధానంగా రసాయన రహిత వ్యవసాయంలో ఉపయోగపడుతుందని తెలియజేశారు.భవిష్యత్తులో కూడా ఇప్పుడు ఉన్న బస్తాల రూపంలో ఉన్న యూరియా కన్నా ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా మరియు నానో డిఏపిలే ప్రధాన భూమిక పోషిస్తాయి. కాబట్టి రైతులు ఇప్పటినుండే వీటికి అలవాటు పడుతూ ప్రతి పంటలో కూడా విరివిగా వాడాలని రైతులుకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అలజంగి గ్రామ వ్యవసాయ సహాయకులు పెంట లతో మరియు వేణుగోపాల్ పాల్గొనడం జరిగినది.

## మెప్మా ఆర్పిలకు ట్యాబ్‌లు అందజేత




పలాస, జూలై 15, మేజర్‌న్యూస్: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా ఆధ్వర్యంలో పని చేస్తున్న ఆర్.పిలకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా మంగళవారం ట్యాబ్ లు పంపిణీ చేశారు.అలాగే పబ్లిక్ హెల్త్ వర్కర్లకు పుష్కార్డ్స్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెప్మా ఆర్.పిలు ట్యాబ్ లు వినియోగించుకొని సాంకేతిక నైపుణ్యత పెంచుకొని సంఘ సభ్యులకు మెరుగైన సేవలు అందించాలన్నారు.అదే విధంగా పబ్లిక్ హెల్త్ వర్కర్స్ మున్సిపాలిటీ అందిస్తున్న పరికరాలను సక్రమంగా వినియోగించుకొని పలాసను సుందర పలాసగా తీర్చిదిద్దాలని కోరారు.కార్యక్రమంలో ఎపిటిడిసి ఛైర్మన్ వజ్జ బాబూరావు,ఎఎంసి ఛైర్మన్ మల్లా శ్రీనివాసరావు, తెదేపా నాయకులు పీరికట్ల విఠల్ రావు,లొడగల కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ,బడ్డ నాగరాజు,గాలి క్రిష్ణారావు,అంబటి క్రిష్ణమూర్తి,సప్ప నవీన్, మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు,సిటి మిషన్ మేనేజర్ మోహన్ పాల్గొన్నారు.

## నరసన్నపేటలో నీరు కలిసిన పెట్రోల్ అమ్మకం..

- లబోదిబోమంటున్న వినియోగదారులు.
- పలుమార్లు బంకులపై ఆరోపణలు.
- పట్టించుకోని అధికారులు..



నరసన్నపేట, జూలై 15, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలోని పాత బస్టాండ్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ కల్తీ జరుగుతుందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం 500 రూపాయలు పెట్రోల్ నింపిన ఒక వాహనదారుడు కి నీటితో కలసిన పెట్రోలను వేయడంతో గలాటా మొదలైంది. నరసన్నపేట పట్టణంలోని పెట్రోల్ బంకులలో నాణ్యతాపరమైన లోపాలు ఉన్నాయని, కొలతల్లో తేడాలు ఉన్నాయని, సరైన మౌలిక వసతులు లేవని ఫిర్యాదులు చేసిన అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. నామమాత్రపు తనిఖీలు నిర్వహించి బంకు యజమానులకు సహకరిస్తున్నారనేది వినియోగదారుల ఆవేదన. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యమైన పెట్రోల్ అమ్మకాలకు అవకాశం కల్పించాలని, నిబంధనలు ఉల్లంఘించిన పెట్రోల్ బంకు యజమానులపై చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం..



నరసన్నపేట, జూలై 15, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం దూకలపాడు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి ఇటీవల జరిగిన బదిలీలలో వేరే పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు అనిత, దివాకర్, స్వప్న, చిన్ని కృష్ణ, లను మంగళవారం దూకులపాడు పాఠశాల ఆవరణలో ఘన సన్మానం నిర్వహించారు. విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయులు అందించిన సేవలను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, ఎంఈఓ శాంతారావు, సర్పంచ్ ఎ.అసిరి నాయుడు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 413 పశువులకు ఉచిత ముద్ద చర్మవ్యాధి (లంపీ స్కిన్ వ్యాధి) నివారణ టీకాలు



కోటబొమ్మాళి, జూలై 15, మేజర్‌న్యూస్: మండలంలోని కురుదు, చౌదరి కొత్తూరు, కురుదు కాలనీ, సింహాద్రిపురం, నిమ్మాడ గ్రామాలలో సుమారు 413 పశువులకు ఉచిత ముద్ద చర్మవ్యాధి (లంపీ స్కిన్ వ్యాధి) నివారణ టీకాలు డా.ప్రజ్ఞ చైతన్య ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి వేయడం జరిగిందని కురుదు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జూల్కె 10వ తేదీ నుంచి జూలై 31 తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. దీనిలో భాగంగా కోటబొమ్మాళి మండలములో 12000 డోసులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఆయన మాట్లాడుతూ వ్యాధి భారిన పడిన పశువులలో 104లు నుండి 106 డిగ్రీల వరకు జ్వరంతో బాధపడతాయి, కళ్ళ నుంచి నీరు రావడం , ముక్కు, నోటి ద్వారా చొంగలు వస్తాయి. శరీరం అంతటా కణతలు, బొడిపెలు, రక్తం కారే పుండ్లు ఏర్పడి ప్రకటైముకులు , కాళ్ళు, వెన్నుముక ,పొదుగు, కనురెప్పలు తదితర భాగాలకు వ్యాపిస్తాయి. వీటి ప్రభావం 7 నుండి 12 రోజుల వరకు ఉంటుందన్నారు.మంచి పశువులను వ్యాధి బారిన పడిన పశువుల నుంచి వేరు చేసి, పశువైద్యులను సంప్రదించి చికిత్స అందచేయాలి. వ్యాధి తీవ్రతలు బట్టి మందులను వాడాలి. జ్వరం అధికంగా ఉంటే తగిన యాంటీబయాటిక్ , యాంటీ ఇన్ఫమేటరీ ఇంజక్షన్లు ఇవ్వాలి .గుంతలతో కూడిన గాయాలు ఏర్పడితే యాంటీబయాటిక్ తో కూడిన ఆయింట్మెంట్లు వాడాలని ఆయన సూచించారు.

## ఎరువుల షాపుల్లో విజిలెన్స్ తనిఖీలు..



నరసన్నపేట, జూలై 15, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను విజిలెన్స్ ఎండ్ ఫోర్స్ మెంట్ సిఐ ఆదారి సంతోష్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువులు నాణ్యతను పరిశీలించి, నాసిరకం ఎరువులు పురుగు మందులు అమ్మకూడదని, ఎరువులను కొనుగోలు చేసే రైతులకు తప్పనిసరిగా రసీదులు అందించాలని, కాలం తీరిన పురుగుమందులను అమ్మకాలు చేయవద్దని హెచ్చరించారు. తూనికలు కొలతలు విషయంలో తప్పనిసరి నిబంధనలను పాటించాలని సూచించారు. మంగళవారం సాయంత్రం నిర్వహించిన ఈ తనిఖీలలో నరసన్నపేట వ్యవసాయ అధికారిని సూర్య కుమారి పాల్గొన్నారు.

## సంక్షేమము అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం




మెలియాపుట్టి, జూలై 15, మేజర్‌న్యూస్: సంక్షేమము, అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు.మంగళవారం మెలియాపుట్టి మండలం పద్ద గ్రామంలో సుపరిపాలనలో – తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు,ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ పి.శ్రీనివాస్ రెడ్డి ,నియోజకవర్గ పరిశీలకులు బుద్ధ త్రినాథ్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు కూటమి ప్రభుత్వం ఏడాదికాలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి వివరించారు. ఎమ్మెల్యే ఎంజిఆర్ మాట్లాడుతూ.... గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల హక్కులను జగన్ కాలరాసారన్నారు.జగన్ నియంతృత్వంతో రాష్ట్రం అభివృద్ధిలో అధోగతి పాలయ్యిందన్నారు.అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చక్కదిద్దుతూనే పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు. తల్లికి వందనంతో తల్లులు సంతోషంగా ఉన్నారు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లతో మహిళలు వంటింటి కష్టాలు తొలగిపోయాయి. అలాగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపుతో వృద్ధులు, వితంతులు దివ్యాంగులకు ఆర్థిక భరోసా దొరికిందని ఆనందంగా ఉన్నారు. ఎన్నికల సమయంలో తాము ఇంటింటికి తిరుగుతున్నపుడు ప్రజల నుండి లభించిన ఆదరణ నేడు సంవత్సరం తర్వాత గ్రామాలలో పర్యటించినప్పుడు అపూర్వ ఆదరణ తమకు లభించింది అన్నారు. ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన హామీలు నేడు వాటిని నెరవేర్చి తిరిగి గ్రామాల్లో పర్యటిస్తున్న తమకు ప్రజలు బ్రమరాదం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు. సలాన మోహనరావు, మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి, బైరిసింగి దినకర్, కృష్ణారావు మాస్టారు, శ్రీధర్, బసవ పరమేశ్వర రెడ్డి, భాస్కరరావు, కే. పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.